
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5
ప్రకాశం
జిల్లా వార్తలు
ఆదివారం 27, జూలై 2025



పశ్చిమాన పసుపు సందడి

- పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రులు, ముఖ్య ప్రజాప్రతినిధులు
- దోర్నాలలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ
- భారీగా హాజరైన టీడీపీ శ్రేణులు
- జగన్ వైఖరిపై నేతల ధ్వజం
- మార్కాపురం జిల్లా, వెలిగొండపై భరోసా
- కేకేమిట్ల మండలంలో తొలి అడుగులో పాల్గొన్న మంత్రి వాసంశెట్టి
- పీ4పై మార్కాపురంలో అధికారులతో ఆనం, స్వామి సమీక్ష

జిల్లాలోని పశ్చిమప్రాంతంలో శనివారం అధికార పార్టీ ప్రజాప్రతినిధులు సందడి చేశారు. కేడర్‌లో జోష్ నింపేలా ఏకంగా నలుగురు రాష్ట్రమంత్రులు, పలువురు జిల్లాలోని కీలక ప్రజాప్రతినిధులు పర్యటించారు. ఒకవైపు పార్టీపరమైన, మరోవైపు అధికారిక కార్యక్రమాలకు వారు హాజరయ్యారు. ఆ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అయిన వెలిగొండ పూర్తి, మార్కాపురం జిల్లా ఏర్పాటుపై ప్రజలకు భరోసా ఇచ్చారు. అదేసమయంలో అధికారంలో ఉన్నప్పుడు అరాచకానికి కేరాఫ్‌గా నిలిచిన జగన్ ఇప్పుడు సుద్దులు చెబుతున్నాడని నిప్పులు చెరిగారు.

ఒంగోలు జూలై 26 (ఆంధ్రజ్యోతి) : ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న యర్రగొండ పాలెం నియోజకవర్గం దోర్నాలలో టీడీపీ వ్యవస్థాపకుడు, దివంగత ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ శనివారం జరిగింది. ఆ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గుడూరి ఎరిక్షన్‌బాబు నేతృత్వంలో స్థానిక నాయకులు కార్యక్రమాన్ని నిర్వహించగా పెద్దఎత్తున పార్టీ శ్రేణులు, ప్రజలు తరలివచ్చారు. వేలాది ప్రజల మధ్య ఎన్టీఆర్ విగ్రహావిష్కరణతోపాటు భారీ బహిరంగ సభను నిర్వహించారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డితోపాటు మంత్రులు డాక్టర్ స్వామి, గొట్టిపాటి రవికుమార్, వాసంశెట్టి సుభాష్ పాల్గొన్నారు. ఆ ప్రాంత ప్రజల మనోభావాలకు అనుగుణంగా వెలిగొండ, మార్కాపురం జిల్లా ఏర్పాటుపై ప్రజలకు భరోసా ఇచ్చేలా మాట్లాడారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, అశోక్‌రెడ్డి, ఉగ్రనరసింహారెడ్డి, దామచర్ల జనార్దన్, బీఎన్.విజయకుమార్, దర్శి ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, ఇతర ముఖ్యనేతలు హాజరయ్యారు. రాష్ట్రప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించడంతోపాటు వైసీపీ అధినేత జగన్ తీరుపై విమర్శలు గుప్పిస్తూ సభకు హాజరైన ప్రజల్లో ఉత్సాహం నింపారు.



దోర్నాలలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణకు హాజరైన అశేష జనం (ఇన్‌సెట్‌లో) విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు



మార్కాపురంలో సమీక్ష

దోర్నాలలో కార్యక్రమం అనంతరం మార్కాపురంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో పీ4పై జిల్లాస్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నేతృత్వం వహించారు. మంత్రి డాక్టర్ డీఎస్‌బీవీ స్వామి, ఇతర ఎమ్మెల్యేలు, కలెక్టర్ తమీమ్ అన్సారియాతోపాటు కీలక శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. పేదరిక నిర్మూలనే ధ్యేయంగా రాష్ట్రప్రభుత్వం చేపట్టిన పీ4 లక్ష్యానికి అనుగుణంగా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో మంత్రులు సమీక్షించారు. జిల్లాలో గుర్తించిన 74,911మంది బంగారు కుటుంబాల అభ్యున్నతి కోసం మార్గదర్శకుల ఎంపిక, ఇతర చర్యలపై కలెక్టర్ సారథ్యంలో అధికారులు వివరించారు.

తొలి అడుగులో మంత్రి సుభాష్

రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మార్కాపురం నియోజకవర్గంలో పాల్గొన్నారు. శనివారం ఉదయం కార్గిల్ దివస్ సందర్భంగా మార్కాపురం పట్టణంలో అమరవీరుల స్థూపం వద్ద ఎమ్మెల్యే నారాయణరెడ్డితో కలిసి మంత్రి సుభాష్ నివాళులర్పించారు. సాయంత్రం కొనకనమిట్ల మండలంలోని పలు గ్రామాల్లో తొలి అడుగు కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డితో కలిసి పాల్గొన్నారు. అలా ఒకేరోజు పశ్చిమ ప్రాంతంలో ఏకంగా నలుగురు మంత్రులు, పలువురు జిల్లాకు చెందిన కీలక ప్రజాప్రతినిధులు వివిధ కార్యక్రమాలకు హాజరయ్యారు. దోర్నాలలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ, సభకు అక్కడి ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు నేతృత్వంలో వేలాదిగా ప్రజలు తరలివచ్చి విజయవంతం చేశారు.

ఎస్సీ హాస్టల్‌లో ప్రమాదం

- మంటల్లో పడి విద్యార్థికి గాయాలు
- పరామర్శించిన మంత్రి స్వామి



ఒంగోలు జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థిని పరామర్శిస్తున్న మంత్రి స్వామి

సింగరాయకొండ, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : సింగరాయకొండలోని ఎస్సీ బాలుర హాస్టల్‌లో ఒక విద్యార్థి అగ్నిప్రమాదానికి గురయ్యాడు. వివరాల్లోకి వెళ్తే.. టంగుటూరు మండలం రావివారిపాలేనికి చెందిన స్వర్ణ ఆంజనేయులు సింగరాయకొండ ప్రభుత్వ హైస్కూల్‌లో 8వ తరగతి చదువుతూ స్థానిక ఎస్సీ హాస్టల్‌లో ఉంటున్నాడు. శుక్రవారం రాత్రి హాస్టల్ ప్రాంగణంలో విద్యార్థులు చెత్తను పోగుచేసి నిప్పంటించి చలికాచుకుంటుండగా ప్రమాదవశాత్తూ ఆంజనేయులు ఆ మంటల్లో పడ్డాడు. వెంటనే సహచర విద్యార్థులు పక్కకు లాగారు. హుటాహుటిన స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి ఆదేశాలతో సాంఘిక సంక్షేమ శాఖ డీడీ లక్ష్మానాయక్ ఆసుపత్రికి చేరుకున్నారు. మెరుగైన వైద్యం కోసం 108లో ఒంగోలు జీజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న విద్యార్థి ఆంజనేయులును శనివారం మంత్రి స్వామి పరామర్శించారు. మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు.

నిలువు దోపిడీకి చెక్!

- పొగాకు వేలం కేంద్రాల్లో నిలిచిన అక్రమ వసూళ్లు
- కొండపిలో కొనుగోళ్లను పరిశీలించిన బోర్డు కార్యదర్శి, ఆర్ఎం
- రైతులు, వ్యాపారులతో వేర్వేరుగా సమావేశం
- తమ పొట్టకొడుతున్నారని కర్షకుల ఆవేదన
- కట్టడికి అధికారుల హామీ

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కొండపి, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : పొగాకు వేలం కేంద్రాల్లో వ్యాపారులు, గుమస్తాల చేతివాటానికి చెక్‌పడింది. వారి వసూళ్ల పర్వం నిలిచిపోయింది. కొండపి వేలం కేంద్రంలో పొగాకు కొనుగోలుకు రైతుల నుంచి భారీ మొత్తంలో దండుకుంటున్న వైనంపై 'నిలువు దోపిడీ' శీర్షికన ఆంధ్రజ్యోతిలో శనివారం ప్రచురితమైన కథనం జిల్లావ్యాప్తంగా సంచలనం సృష్టించింది. పొగాకు రైతులు, రైతు నాయకుల్లో ఇదే అంశం చర్చనీయాంశమైంది. ఈనేపథ్యంలో దిద్దుబాటు చర్యలకు బోర్డు అధికారులు ఉపక్రమించారు. అన్ని వేలం కేంద్రాల్లోనూ ఈ వ్యవహారం సాగుతున్నట్లు గుర్తించి తాత్కాలికంగా ఫుల్‌స్టాప్ పెట్టారు. గుంటూరు పొగాకు బోర్డు కార్యదర్శి దివి వేణుగోపాల్, ఒంగోలు ఆర్ఎం రామారావు శనివారం ఉదయం కొండపి వేలం కేంద్రాన్ని సందర్శించారు. రైతులతో మాట్లాడారు. వేలం కేంద్రంలో వ్యాపారులు, గుమస్తాలు డబ్బులు వసూలు చేస్తున్న విషయాన్ని పలువురు వారి దృష్టికి తీసుకెళ్లారు.



రైతులతో సమావేశంలో మాట్లాడుతున్న బోర్డు కార్యదర్శి వేణుగోపాల్, పక్కన ఆర్ఎం రామారావు

ఎవ్వరికీ డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదు : బోర్డు కార్యదర్శి

రైతులు ఎవ్వరికీ డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని పొగాకు బోర్డు కార్యదర్శి దివి వేణుగోపాల్ సూచించారు. ఈ సందర్భంగా రైతులు పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. రైతులతో సమావేశం అనంతరం పొగాకు కంపెనీల ప్రతినిధులు, గుమస్తాలతో అధికారులు భేటీ అయ్యారు. సమావేశంలో బోర్డు విజిలెన్స్ అధికారి రవికాంత్ పాల్గొన్నారు. వేలం నిర్వహణకు ముందు ఒంగోలు ఆర్ఎం రామారావు రైతులతో ప్రత్యేకంగా మాట్లాడారు. అన్ని రకాల బేళ్లను వేలానికి తీసుకువస్తేనే న్యాయం జరుగుతుందని సూచించారు. అందరూ లోగ్రేడ్‌లు తీసుకు వస్తే వాటిలో ఎంపిక చేసిన బేళ్లను మాత్రమే వ్యాపారులు కొనుగోలు చేస్తారన్నారు. మేలు, లోగ్రేడ్ రకాలను వేలానికి ఉంచితే వ్యాపారుల మధ్య పోటీ పెరుగుతుందని చెప్పారు.


వృద్ధులు, దివ్యాంగులకు రేషన్ పంపిణీ ప్రారంభం

- జిల్లావ్యాప్తంగా 78,806 మంది లబ్ధిదారులు
- మొదటిరోజు 12,035 మందికి అందజేత

ఒంగోలు కలెక్టరేట్, జూలై 26 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ముందస్తుగా పౌరసరఫరాల శాఖ ద్వారా దివ్యాంగులు, 65ఏళ్ల పైబడిన వృద్ధులకు రేషన్ పంపిణీ ప్రక్రియ ప్రారంభమైంది. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్డుదారులకు సకాలంలో రేషన్ అందించేందుకు అనేక మార్పులు చేసింది. మొబైల్ వాహనాలను రద్దుచేసి షాపుల ద్వారా రేషన్ పంపిణీని పునఃప్రారంభించింది. దివ్యాంగులు, వృద్ధులకు ఐదారు రోజులు ముందుగానే వారి ఇళ్ల వద్దకు వెళ్లి సరుకులు అందిస్తోంది. అందులో భాగంగా ఆగస్టుకు సంబంధించిన రేషన్ పంపిణీ జిల్లాలో శనివారం నుంచి ప్రారంభమైంది, ఈ నెలాఖరు వరకు 78,806 మంది వృద్ధులు, దివ్యాంగులకు అందజేయనున్నారు. మొత్తం 1,392 రేషన్ షాపులు ఉండగా వాటి పరిధిలో వృద్ధులు, దివ్యాంగులు ఎంతమంది ఉన్నారో గుర్తించి ఆయా డీలర్లకు జాబితాలను అందజేశారు. ఆ ప్రకారం సరుకులను అందించే విధంగా చర్యలు తీసుకున్నారు. డీలర్లు కార్డుదారుని ఇంటి వద్దకు వెళ్లి వేలిముద్రలు తీసుకున్న అనంతరం బియ్యం, ఇతర నిత్యావసర సరుకులను అందజేయనున్నారు. శనివారం నుంచి ప్రారంభమైన పంపిణీ కార్యక్రమాన్ని పొదిలిలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి పద్మశ్రీ పరిశీలించారు. మొదటి రోజు జిల్లాలో 12,035 (15.27శాతం) మందికి సరుకులు అందించారు.



పొదిలిలో వృద్ధురాలికి బియ్యాన్ని అందజేస్తున్న డీఎస్‌వో పద్మశ్రీ



గుండంలోకి గలగల

నల్లమల అటవీ ప్రాంతంలో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రాచర్ల మండలం జేపీచెరువు సమీపంలోని రంగనాయక స్వామి ఆలయం వద్ద ఉన్న నెమలి గుండంలోకి వాన నీరు భారీగా చేరుతోంది. కొండల మధ్య నుంచి కిందికి ఉధృతంగా ప్రవహిస్తున్న నీటిని చూసి భక్తులు పరవశించిపోతున్నారు. గుండం వద్ద ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా ఆలయ కార్యనిర్వహణాధికారి నాగయ్య సిబ్బందితో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

- ఆంధ్రజ్యోతి, ఒంగోలు

ఆస్తులకు ఆటో మ్యుటేషన్!

- ఆగస్టు 1 నుంచి కార్పొరేషన్లలో అమలు
- ఇకపై అవకతవకలు, అలస్యానికి చెక్
- రిజిస్ట్రేషన్లు పూర్తయిన వెంటనే పేరు మార్పు
- ఒంగోలులో పటిష్టంగా అమలుకు చర్యలు

ఒంగోలు కార్పొరేషన్, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : ఆస్తుల మార్పునకు, అవినీతి వ్యవహారాలకు చెక్ పెట్టేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ముందుగా రాష్ట్రంలోని 17 కార్పొరేషన్లలో ఆస్తులకు 'ఆటో మ్యుటేషన్' విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. దీంతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతంతోపాటు, సమయం ఆదా అవుతుంది. ఈ విధానం ఇప్పటికే విజయవాడ నగరంలో విజయవంతం కావడంతో తొలుత అన్ని కార్పొరేషన్లలో ఆగస్టు 1 నుంచి అమల్లోకి తెస్తున్నారు. ఒంగోలు కార్పొరేషన్‌లో ఇప్పటికే అవగాహన కార్యక్రమాలు విస్తృతం చేశారు.

ఇప్పటి వరకు ఇలా..

ఆస్తులు కొనుగోలు చేసిన తర్వాత వారి పేర్లపై హక్కులను బదలాయించడం కోసం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ ముగుస్తుంది. ఆతర్వాత కార్పొరేషన్ కార్యాలయానికి వెళ్లాలి. ఇంటి, కొళాయి పన్ను రశీదుల్లో పేరు మార్పు కోసం మార్కెట్‌లో ఆ ఆస్తి విలువలో ఒక శాతం మ్యుటేషన్ ఫీజుగా చలానా చెల్లించి సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంది. సచివాలయంలో డాక్యుమెంట్లు పొందుపరచిన తర్వాత ఆర్ఐ, ఆర్‌వో లాగిన్‌లలో ప్రక్రియ పూర్తయి చివరికి కమిషనర్ లాగిన్‌కు చేరుతుంది. అందుకోసం రోజుల తరబడి తిరగడంతోపాటు రెవెన్యూ సెక్షన్ అధికారులను ప్రసన్నం చేసుకోవాలి, అవసరమైతే వారడిగినంతా చెల్లించుకోవాలి. ఇప్పటి వరకు ఉన్న నిబంధనల ప్రకారం 14 రోజుల్లో ఈ మొత్తం ప్రక్రియ పూర్తికావాల్సి ఉంది. అయితే రెవెన్యూ సిబ్బంది ఆశీస్సుల కోసం రోజులు, నెలల తరబడి కూడా తిరగాల్సిన పరిస్థితులు ఉన్నాయి. ఆటో మ్యుటేషన్‌తో ఆ కష్టాలు తీరనున్నాయి. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆస్తి బదలాయింపుతోనే అన్ని ప్రక్రియలు ఆటోమేటిక్‌గా పూర్తవుతాయి.



ఆటోమ్యుటేషన్‌పై కార్పొరేషన్ సిబ్బందికి ఏర్పాటు చేసిన శిక్షణలో మాట్లాడుతున్న కమిషనర్ వెంకటేశ్వరరావు

నూతన విధానంలో ఇలా..

ఆటో మ్యుటేషన్ అందుబాటులోకి వస్తే ఆస్తి కొనుగోలు చేసిన వ్యక్తి మ్యుటేషన్ కోసం కార్పొరేషన్ కార్యాలయానికి రావాల్సిన అవసరం లేదు. రిజిస్ట్రేషన్ సమయంలోనే ఆస్తి విలువలో ఒక శాతం చలనా చెల్లిస్తే చాలు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోనే ఆ ప్రక్రియ పూర్తవుతుంది. రిజిస్ట్రేషన్ ఆన్‌లైన్‌లో జరగ్గానే ఆటోమేటిక్‌గా ఆ డాక్యుమెంట్‌లు నేరుగా కమిషనర్ లాగిన్‌కు చేరుతాయి. ఆయన పరిశీలించి ఓకే చేసిన వెంటనే ఆస్తిని కొనుగోలు చేసిన యజమాని పేరుపైనే ఆన్‌లైన్‌లో మారిపోతుంది. ఇందుకు సంబంధించి ఆయా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సాఫ్ట్‌వేర్ ఇన్‌స్టాలేషన్ జరగాల్సి ఉంది. అందుకోసం ప్రభుత్వ శాఖ నుంచి సబ్ రిజిస్ట్రార్‌లు, కార్పొరేషన్ అధికారులకు మౌఖిక ఆదేశాలు అందాయి. ఈ మేరకు శనివారం ఒంగోలు కళాక్షేత్రంలో నగర కమిషనరు కె.వెంకటేశ్వరరావు ఆస్తులకు ఆటో మ్యుటేషన్‌పై కార్పొరేషన్ ఆధ్వర్యంలో సిబ్బంది అవసరమైన శిక్షణ ఇచ్చారు.



పాపను దత్తత ఇస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఐసీడీఎస్ అధికారులు

శిశు గృహంలోని చిన్నారి దత్తత స్వీకరణ

ఒంగోలు నగరం, జూలై 26(ఆంధ్ర జ్యో తి): స్త్రీశిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడు స్తున్న ఒంగోలులోని రామ్‌నగర్‌లో గల శిశు గృహలో ఏడాది వయ స్సు ఉన్న చిన్నారిని శ నివారం దత్తత ఇచ్చా రు. ముంబాయిలో ఉం టున్న దంపతులకు ఈ పాపను కలెక్టర్ త మీమ్ అన్సారియా చేతుల మీదుగా దత్తత ఇ చ్చారు. తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఈ దం పతులు ఉద్యోగ రీత్యా ముంబాయిలో స్థిరప డ్డారు. వీరికి పిల్లలు లేకపోవటంతో 2023 సం వత్సరంలో కారా పోర్టల్‌లో దరఖాస్తు చేసుకు న్నారు. ప్రాధాన్యత క్రమంలో వీరికి శిశుగృహ నుంచి ఏడాది పాపను దత్తత ఇచ్చారు. కా ర్యక్రమంలో స్త్రీశిశు సంక్షేమశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ సువర్ణ, జిల్లా బాలల సంరక్షణ అధికారి ది నేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మద్దిపాడు ఏఎంసీ చైర్‌పర్సన్ రాజేశ్వరి బాధ్యతల స్వీకరణ

- ప్రమాణ స్వీకారమహోత్సవానికి భారీ ఏర్పాట్లు
- హాజరుకానున్న మంత్రులు, ఎమ్మెల్యేలు



చైర్‌పర్సన్ ఎం.రాజేశ్వరి

చీమకుర్తి, జూలై 26 (ఆంధ్రజ్యోతి): మద్దిపాడు ఏఎంసీ నూతన పాలకవర్గ ప్రమాణస్వీకార మహోత్సవానికి భారీగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. చైర్‌పర్సన్‌గా చీమకుర్తికి చెందిన మన్నం రాజేశ్వరి, వైస్‌చైర్మన్‌గా ఖాజావలీలతో పాటు మరో 13మంది డైరెక్టర్లు ఆదివారం సంతనూతలపాడు వ్యవసాయమార్కెట్ ప్రాంగణంలో ఉదయం పదిగంటలకు ప్రమాణం చేసి బాధ్యతలు స్వీకరించనున్నారు. ముఖ్యఅతిథులుగా మంత్రులు డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, గొట్టిపాటి రాఘవరావు, ఎమ్మెల్యేలు బీఎన్.విజయ్‌కుమార్, దామచర్ల జనార్దన్, ఉగ్రనరసింహారెడ్డి, కందుల నారాయణరెడ్డి, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యతో పాటు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా వేదిక, ఏర్పాట్లను శనివారం టీడీపీ నాయకులు మన్నం ప్రసాదు, గొల్లపూడి సుబ్బారావు, ఉన్నం సుబ్బారావు, యడ్లపల్లి సురేష్ తదితరులు పర్యవేక్షించారు.

నోబిడ్‌ల నివారణకు సహకరించాలి

ఒంగోలు(రూరల్), జూలై26(ఆంధ్రజ్యోతి): నోబిడ్‌ల నివారణకు రైతులు సహకరించాలని, వ్యాపారులు కొను గోలు చేసే బేళ్ల మాత్రమే వేలానికి తీసుకురావాలని వేలం నిర్వహణాధికారి జె.తులసి కోరారు. శనివారం ఒం గోలు పొగాకు వేలంకేంద్రం-2లో ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వ్యాపారులు కొనుగోలు చేస్తున్న పొగాకును మాత్రమే వేలానికి తీసుకురావాలన్నారు. బ్రైట్ రకం ఎఫ్1, ఎఫ్2, ఎఫ్3 రకం, గట్టిరకం మాడు బేళ్లు(బ్రౌన్ రకం) ఎఫ్4, ఎఫ్5 రకం, లైట్ గ్రీన్స్(లేతాకుపచ్చలు) మాత్రమే వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారని, ఈ విషయాన్ని రైతులు గమనించాలని కోరారు.

ఎంపీడీవో రవికుమార్ బాధ్యతల స్వీకరణ

నాగులుప్పలపాడు, జూలై 26 (ఆంధ్రజ్యోతి): స్థానిక మండల పరిషత్‌కార్యాలయంలో ఎంపీడీవోగా తేళ్ల రవికుమార్ శనివారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. చీమకుర్తి ఎంపీడీవో రాఘవేంద్ర ఇప్పటి వరకు ఇన్‌చా ర్జ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మెప్మా రాష్ట్ర కార్యాల యంలో పనిచేస్తున్న తేళ్ల రవికుమార్‌ను ఉన్నతాధికా రులు ఇక్కడ ఎంపీడీవోగా నియమించారు. ఈ సందర్భం గా ఆయనను కార్యాలయ సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

7న చలో విజయవాడ

ఒంగోలు కలెక్టరేట్, జూలై 26 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్క రించాలని డిమాండ్ చేస్తూ వచ్చేనెల 7వ తేదీన చేపట్టిన చలో విజయవాడను విజయవంతం చే యాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూ నియన్ రాష్ట్ర అధ్యక్షుడు డి.సూరిబాబు కోరారు. ఒంగోలులోని సీఐటీయూ కార్యాలయంలో శనివా రం చలో విజయవాడ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్‌చేస్తామ ని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక పట్టించుకో వడం లేదన్నారు. 2022 పీఆర్సీ అరియర్స్ చెల్లించాలని, అన్నిరకాల కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం రూ.46వేలుగా నిర్ణయించాలని కోరారు. విజయవాడకు అధికసంఖ్యలో కార్మికులు తరలిరా వాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ గౌ రవాధ్యక్షుడు జీవీ.కొండారెడ్డి, ఎం.వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



చెన్నకేశవస్వామి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

వైభవంగా చెన్నకేశవస్వామి కల్యాణం

నాగులుప్పలపాడు, జూలై 26 (ఆంధ్రజ్యోతి): కొత్తకోట గ్రామంలో వేంచేసిన శ్రీచెన్నకేశవస్వామి వారి కల్యాణం శనివారం వైభవంగా నిర్వహించారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త నలమోతు చింపిరయ్య శైలజకుమారి దంపతులు స్వామి వార్లకు కల్యాణ వస్త్రాలను అందజేశారు. అర్చకులు అళహరి రమణాచార్యులు వేదమంత్రాలతో భక్త జనం సాక్షిగా కల్యాణక్రతువును నిర్వహించారు.

ఘడియపూడిలో అంకమ్మ కొలుపులు

మద్దిపాడు, జూలై 26(ఆంధ్రజ్యోతి): ఘడియపూడి గ్రామంలోని అంకమ్మతల్లి ఆలయంలో కొలుపులు రజక సంఘం ఆధ్వర్యంలో శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయం అమ్మవారికి మహిళా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అమ్మవారి విగ్రహాన్ని సముద్ర స్నానానికి తరలించారు. ఆదివారం కూడా కొలుపుల్లో భాగంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.



సభలో మాట్లాడుతున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్, పక్కన మంత్రులు డోలా, ఆనంలతోపాటు ఎమ్మెల్యేలు

పేదల హృదయాల్లో చెరగని రూపం ఎన్టీఆర్

- మంత్రులు ఆనం, గొట్టిపాటి, స్వామి, వాసంశెట్టి, ప్రజాప్రతినిధుల ఉద్ఘాటన

పెద్ద దోర్నాల, జూలై 26 (ఆంధ్రజ్యోతి): ఎన్నేళ్లు గడిచినా పేదల హృదయాల్లో చెరగని రూపం నందమూరి తారకరామారావు అని దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా వీరాంజనేయ స్వామి, కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. స్థానిక నటరాజ్ కూడలిలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ కాంస్య విగ్రహాన్ని మంత్రులు వైపాలెం ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్ బాబుతో కలిసి శనివారం ఆవిష్కరించారు. అతిథులను నాయకులు స్వాగతంపలికి పూల వర్షం కురిపించారు. విద్యుత్ సబ్ స్టేషను నుంచి ఎన్టీఆర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రదర్శన వాహనంపై ఉన్న రాష్ట్ర మంత్రులు, ప్రజా ప్రతినిధులు ప్రజలకు అభివాదం చేస్తూ కదిలారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున హాజరై కేరింతలు వేస్తూ నృత్యం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభనుద్దేశించి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడారు. అన్న ఎన్టీఆర్ సినిమా జీవితంలో విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, ప్రజాసేవలో ఆయన ఆదర్శనీయుడన్నారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ సమాజంలో పేదరికంతో బాధపడుతున్న వర్గాలకు సేవ చేయాలనే తపనతో ఎన్టీఆర్ రాజకీయాలలో ప్రవేశించారన్నారు. ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ పేదల అభివృద్ధి కోసం టీడీపీని స్థాపించి నిరంతరం సేవలందించిన మహానాయకుడు ఎన్టీఆర్ అన్నారు. మంత్రి డా. డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, మంత్రి వాసంశెట్టి సుభాష్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు నూకసాని బాలాజీ, ఏపీ మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఏపీ రైతు విభాగం అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, బీఎన్ విజయకుమార్, ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ఏలూరు సాంబశివరావు, ఇంటూరి నాగేశ్వరరావు, ఎం.మాలకొండయ్య, కందుల నారాయణరెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, టీడీపీ దర్శి ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, ఎర్రగొండపాలెం పరిశీలకులు నాదెండ్ల బ్రహ్మంచౌదరి మాట్లాడారు.

ఫిట్‌నెస్ లేని వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

ఎర్రగొండపాలెం రూరల్, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : ఫిట్‌నెస్, ట్యాక్స్ లేని వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామని మార్కాపురం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఏ మాధవరావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పలు ప్రాంతాలలో వాహనాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో మూడు వాహనాలకు సంబంధించి ఫిట్‌నెస్, ట్యాక్స్ కట్టని కారణంగా జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు. అశోక్ లైలాండ్‌కు రూ.1,10,430, వాటర్ ప్లాంట్ ద్వారా నడుపుతున్న రెండు ఆటోలకు ఒక్కోదానికి రూ.5500 చొప్పున రూ. 11,000 జరిమానా విధించామని తెలిపారు. ప్రతి వాహనదారులు తప్పనిసరిగా నిబంధనలను పాటించాలని సూచించారు.

హాస్టల్ విద్యార్థికి ప్రమాదంపై విచారణ చేయాలి

ఒంగోలు కలెక్టరేట్, జూలై 26 (ఆంధ్రజ్యోతి): సింగరాయకొండ హాస్టల్ విద్యార్థికి జరిగిన ప్రమాద ఘటనపై సమగ్ర విచారణ చేసి అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక రిమ్స్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థిని వారు పరామర్శించారు. ఘటన జరిగిన అంశాన్ని అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో అనేక వసతిగృహాలకు వార్డెన్లు లేక ఇన్‌చార్జిలు ఉన్నారని, ఒక వార్డెన్‌కు రెండు హాస్టళ్ల బాధ్యతలు ఇవ్వడం వల్ల పర్యవేక్షణ లోపించిందని ఆరోపించారు. అందువల్ల ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టులను భర్తీ చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కె.విజయ్, నగర కార్యదర్శి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

- సింగరాయకొండ సంక్షేమ వసతిగృహంలో ప్రమాదానికి గురైన 8వ తరగతి విద్యార్థి ఆంజనేయులను విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు రాయపాటి జగదీష్ పరామర్శించారు. స్థానిక రిమ్స్‌లో విద్యార్థి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వసతిగృహాల్లో రాత్రి సమయాల్లో పర్యవేక్షణ కరువైందన్నారు. అందువల్ల ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఆర్.ప్రేమ్‌కుమార్, కె.రాజీవ్, సూర్య పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ

- మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి

ఒంగోలు, కార్పొరేషన్, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థుల సంక్షేమం, వసతుల కల్పన, ఆరోగ్యం, చదువుపట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. శనివారం మంత్రి స్వామి ఒంగోలులోని జీజీహెచ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా శింగరాయకొండ బాలుర వసతి గృహంలో ప్రమాదవశాత్తూ గాయపడి చికిత్స పొందుతున్న 8వ తరగతి విద్యార్థి ఎస్.అంజనేయులును, ఈనెల 21న గిద్దలూరు కళాశాల బాలుర వసతి గృహంలో పాము కాటుకు గురై చికిత్స పొందుతున్న ఇంటర్ విద్యార్థి శివకుమార్‌ను పరామర్శించారు. వీరి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న మంత్రి స్వామి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. వైద్యులు మాట్లాడుతూ ప్రమాదమేమీ లేదని విద్యార్థులు కోలుకుంటున్నారని వైద్యులు మంత్రికి వివరించారు. అనంతరం మంత్రి స్వామి మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు పలు కారణాలతో వైద్యం పొందుతున్న నేపథ్యంలో వారిని సందర్శించి ధైర్యం చెప్పడంతోపాటు, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు ఆదేశించినట్లు తెలిపారు. శింగరాయకొండ, గిద్దలూరు వసతి గృహాల్లో చోటుచేసుకున్న ఘటనలపై సాంఘిక సంక్షేమ శాఖ అధికారులను అప్రమత్తం చేయడంతోపాటు, వసతి గృహాల్లో మౌలిక వసతులు, విద్యార్థుల ఆరోగ్యం కోసం తీసుకోవాల్సిన చర్యలపై ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో లక్ష్మీప్రసన్న, సోషల్ వెల్ఫేర్ డీడీ లక్ష్మానాయక్, జీజీహెచ్ వైద్యులు పాల్గొన్నారు.

కోలలపూడిలో వీధికుక్కలు పట్టివేత

- కుక్క కాటుకు గాయపడిన వృద్ధుడి మృతి

మార్టూరు, జూలై 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కోలలపూడి గ్రామంలో వీధికుక్కలను గ్రామ పంచాయతీ వారు పట్టుకొని సుదూరప్రాంతాలకు తీసుకువెళ్లి వదిలివేస్తున్నారు. వారం రోజుల క్రితం గ్రామంలోని 11 మంది వీధికుక్కల దాడితో గాయాలపాలయ్యారు.వారిలో గాలి ఏసులు (65) అనే వృద్ధుడు చికిత్సపొందుతూ గుంటూరులోని ప్రభుత్వ ఆస్పత్రిలో శనివారం మృతిచెందాడు. మిగిలిన వారు కోలుకుంటున్నారు. దాంతో గ్రామంలో వీధికుక్కల బెడదను నివారించడానికి గ్రామ పంచాయతీ వారు శుక్రవారం నుంచి చర్యలు చేపట్టారు. గ్రామంలోని వీధిక్కులను పట్టుకొని సుదూరప్రాంతంలో వాటిని విడిచిపెడుతున్నారు. ఇప్పటికి 70 కుక్కలను పట్టుకొన్నారు. రెండు రోజులలో గ్రామంలో వీధి కుక్కల బెడద లేకుండా చూస్తామని సర్పంచ్ ఎం.సతీష్ కుమార్ శనివారం చెప్పారు.



వీధికుక్కలను పట్టుకుంటున్న పంచాయతీ సిబ్బంది

సెకీ ఒప్పందాన్ని రద్దు చేయాలి

ఒంగోలు కలెక్టరేట్, జూలై 26 (ఆంధ్రజ్యోతి): అదానీ కంపెనీతో జరిగిన స్మార్ట్‌మీటర్ల బిగింపు, సెకీ ఒప్పందాన్ని రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కొత్తకోట వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సెకీ ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం స్థానిక గోపాలనగరంలో ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్మార్ట్‌మీటర్లకు వ్యతిరేకంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వాలు ప్రజలపై ఆర్థికభారాన్ని మోపుతున్నారని విమర్శించారు. స్మార్ట్‌మీటర్ల బగింపును అదానీ సంస్థకు అప్పగించడంతో పాటు ట్రూఅఫ్, అదనపు సర్దుబాటు చార్జీలపేరుతో ప్రజలపై ఆర్థికభారం మోపడం తగదన్నారు. ఈ విధానాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఈనెల 23నుంచి 29వ తేదీ వరకు ఇంటింటి ప్రచారం, సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈనెల 30నుంచి ఆగస్టు 4 వరకు సభలు, సమావేశాలు, ప్రదర్శనలు, 5న విద్యుత్ కార్యాలయాల వద్ద ధర్నాలు చేపడుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు రాజశేఖర్, చీకటి శ్రీనివాసరావు, సాయి, సుబ్బారావు, తంబి శ్రీనివాసులు, మోజేష్, వెంకట్రావు, జి.రమేష్, వీరస్వామి, సీహెచ్.రాంబాబు, బీవీ.రావు, భవన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న ఐక్యవేదిక నాయకులు

అంబేడ్కర్ స్ఫూర్తితో మార్గదర్శకులను గుర్తించండి

నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్షలో ఎమ్మెల్యే కొండయ్య, కలెక్టర్ మురళి

చీరాల, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్ఫూర్తితో మార్గదర్శకులను రూపొందించాలని,పేదరికం లేని సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని కలెక్టర్ వెంకట మురళీ, ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ సమావేశం హాలులో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ విద్యార్థి దశలో ఉన్న బాబా సాహెబ్ అంబేడ్కర్‌కు అప్పట్లో ఓ మహనీయుని చేయూతతోనే ఉన్నత శిఖరాలను అందుకుని మహోన్నత స్థానాన్ని దక్కించుకున్నట్లు చెప్పారు. ఆ విధంగానే రూపొందిన పీ4 విధానంలో నిరుపేద కుటుంబాలకు భరోసా కల్పించాల్సిన బాధ్యత, సామాజిక దృక్పథం కలిగిన ప్రతి పౌరునిలో ఉన్నట్లు వివరించారు. అలాగే మార్గదర్శకులను గుర్తించడంలో సిబ్బంది కృషి చేయాలని సూచించారు .నియోజకవర్గంలో ఇప్పటి వరకు 8,405 బంగారు కుటుంబాలను ఎంపిక చేయగా, 4,400 మార్గదర్శకులు అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. మిగిలిన వారిని సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. చేనేతలకు రుణ సాయం కల్పించడంలో బ్యాంకులు ముందుగా రావాలని సూచించారు. అలాగే సాంకేతిక సరమైన సమస్యలపై చర్చలు జరిపారు. వెలుగు, పొదుపు సంఘాలకు రూ. 7 కోట్లు, మెప్మా విభాగానికి చెందిన పొదుపు సంఘాలకు సంబంధించి రూ.6 కోట్లు బ్యాంకు లింకేజీ రుణాల చెక్కులు పంపిణీ చేశారు. త్వరలోనే దేవాంగపురి పరిధిలోని 26 ఎకరాల విస్తీర్ణంలో హ్యాండ్‌లూమ్ పార్క్ ఏర్పాటుకు ప్రభుత్వం ఆమోదం తెలిపినట్లు ప్రకటించారు. ఇటీవల చీరాల సిల్క్ చీరకు జాతీయ గుర్తింపు రావడంపై హర్షం వ్యక్తం చేసిన చేనేత నాయకులు, కార్మికులు ఎమ్మెల్యే కొండయ్య, కలెక్టర్‌ను గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసరావు, సీపీవో షాలేమ్‌రాజ్, జౌళి శాఖ ఏడీ రఘునంద, తహసీల్దార్ గోపీకృష్ణ, చైర్మన్ సాంబశివరావు, కమిషనర్ అబ్దుల్ రషీద్, డీఈ రఘురామ్ పాల్గొన్నారు.



కలెక్టర్ వెంకట మురళీ, ఎమ్మెల్యే కొండయ్యను సత్కరిస్తున్న చేనేత నాయకులు

ప్రశాంతంగా కౌన్సిల్ అత్యవసర సమావేశం

54 అంశాల్లో 2 మినహా అన్నీ ఆమోదం

చీరాల, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : దాదాపుగా రెండు మాసాల తరువాత నిర్వహించిన అత్యవసర కౌన్సిల్ సమావేశం ఎట్టకేలకు ప్రశాంతంగా ముగిసింది. ఇటీవల చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన మించాల సాంబశివరావు మొదటిసారిగా చైర్మన్ హోదాలో సభను విన మ్రంగా కొనసాగించారు. వైసీపీ హయాంలో చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన జంజనం శ్రీనివాసరావుపై ఎమ్మెల్యే కొండయ్య వర్గీయులు అవిశ్వాసం ప్రకటించడంతో తాజాగా చైర్మన్‌గా మించాల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈక్రమంలో ప్రారంభమైన సభ అజెండాలో 54 అంశాలతో ప్రారంభమై 24, 52 అంశాలు మినహాయించి స్వల్ప చర్చలతో ప్రశాంతంగా ముగిసింది. అయితే జీరో అవర్స్‌లో పట్టణంలోని అంతర్గత రహదారులపై కొంత చర్చ సాగింది. పట్టణ ప్రణాళిక శాఖ ఉత్తర్వుల మేరకు పట్టణంలోని 60 అడుగుల రహదారులను 100 అడుగులు గాను, 40 అడుగుల రహదారులను 60 అడుగులు చేసేందుకు అందిన ఆదేశాలపై 16వ వార్డు కౌన్సిలర్ గుంటూరు ప్రభాకరరావు ఆక్షేపణ చేశారు. 2003వ సంవత్సరంలో వచ్చిన ఉత్తర్వులే ఇంత వరకు అమలు కాలేదని, తాజాగా జరిగిన ప్రతిపాదనలతో సమస్యలు ఏర్పడతాయని అన్నారు.ద ఈంతో ఈ అంశం వాయిదా పడి ప్రశాంత వాతావరణంలో సభ ముగిసింది. చైర్మన్ సాంబశివరావు, వైస్ చైర్మన్ పొత్తూరి సుబ్బయ్యలను కౌన్సిల్ సభ్యులు ఘనంగా సత్కరించారు.



కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తున్న చైర్మన్ సాంబశివరావు

సంతోష్‌శర్మకు గౌరవ డాక్టరేట్



సంతోష్ శబరీనాథ్‌శర్మ

ఒంగోలు కల్చరల్, జూలై 26(ఆంధ్రజ్యోతి): ఒంగోలు నగరానికి చెందిన ప్రముఖ జ్యోతిష్య, వాస్తుపండితులు, వేద పురోహితులు వేమూరి సంతోష్ శబరీనాథ్ శర్మకు ఉత్తరప్రదేశ్‌కు చెందిన సహారా ఛారిటబుల్ ట్రస్ట్, పారడైజ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ నుంచి జ్యోతిష్యంలో గౌరవ డాక్టరేట్ లభించింది. ఈ మేరకు వారి దగ్గర నుంచి శుక్రవారం గౌరవ డాక్టరేట్ పట్టా వచ్చినట్లు సంతోష్ శబరీనాథ్‌శర్మ తెలిపారు. ఆయన గత 17సంవత్సరాలుగా జ్యోతిష్యం, వాస్తు, పురోహిత రంగాలలో అనేక వీడియోలను సోషల్ మీడియా ద్వారా అవగాహన కల్పిస్తున్నారు. ఈక్రమంలో జ్యోతిష్య శాస్త్రంలో ఆయన చేస్తున్న కృషికి గుర్తింపుగా గౌరవ డాక్టరేట్ ప్రదానం చేస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా పురోహితులు చివుకుల ప్రసాద శర్మ, రామరాజు మల్లిఖార్జున శర్మ, జొన్నలగడ్డ వేదసాయి శర్మ, రాజేష్ శర్మ తదితరులు ఆయనకు అభినందనలు తెలిపారు.

మోటార్ సైక్లిస్టుకు గాయాలు

మద్దిపాడు, జూలై 26(ఆంధ్రజ్యోతి): మోటార్‌సైకిల్ అదుపుతప్పి యువకునికి గాయాలైన సంఘటన శనివారం గుండ్లాపల్లి ఫ్లైఓవర్ బ్రిడ్జి మీద జరిగింది. ముప్పవరం గ్రామానికి చెందిన పి.శ్రీనివాసరావు మోటార్‌సైకిల్‌పై ఒంగోలు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో కుక్క అడ్డం రావడంతో దాన్ని తప్పించబోయి డివైడర్‌కి ఢీకొట్టాడు. దీంతో ఆయన తలకు గాయాలుకాగా చికిత్స నిమిత్తం ఒంగోలుకు తరలించారు.

టైలరింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

మద్దిపాడు, జూలై 26(ఆంధ్రజ్యోతి): టైలరింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని బీసీ సంక్షేమశాఖ ఈడీ టి.వెంకటేశ్వర్లు కోరారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి పరీక్ష నిర్వహించి వారికి సర్టిఫికెట్, కుట్టుమిషన్లు అందిస్తామని చెప్పారు. శనివారం మద్దిపాడు సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శిక్షణ కాలంలో 75శాతం హాజరు కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఆగస్టు 14వ తేదీన శిక్షణ పొందిన వారికి పరీక్ష నిర్వహించి 15న కుట్టుమిషన్లు, సర్టిఫికెట్ ఇస్తామన్నారు. కార్యక్రమంలో శిక్షకులు పాల్గొన్నారు.

క్విస్‌లో ఘనంగా విజయ్ దివస్

ఒంగోలు విద్య, జూలై 26 (ఆంధ్రజ్యోతి): ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం కార్గిల్ విజయ్ దివస్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు భారతమాతకు జై అంటూ నినదిస్తూ కళాశాలలో ర్యాలీ నిర్వహించారు. అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సెమినార్‌లో 34వ ఎన్‌సీసీ బెటాలియన్ సుబేదార్ మేజర్ పుష్పరాజ్ కార్గిల్‌యుద్ధం, భారత సైనికుల వీరోచిత పోరాటాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా పుష్పరాజ్‌ను సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల అధినేత నిడమానూరి సూర్య కళ్యాణ్‌చక్రవర్తి, వైస్‌చైర్మన్ డాక్టర్ గాయత్రి, ప్రిన్సిపాల్ వైవీ.హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం

● వైసీపీ నాయకుల అబద్ధపు మాటలు నమ్మొద్దు ● వెలిగొండ విషయంలో మోసగించిన జగన్ ● కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్



చినమనగుండం గ్రామంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే కందుల



దోర్నాలకు వెళ్లేందుకు సిద్ధమైన తెలుగు తమ్ముళ్లు

కొనకనమిట్ల, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా లేనప్పటికీ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో శనివారం మండలంలోని చిన మనగుండం గ్రామంలో మాజీ సర్పంచ్ కొల్లా కోటేశ్వ రావు, చప్పిడి రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మంత్రి సుభాష్ పాల్గొని ఇంటింటికీ తిరిగి టీడీపీ కరపత్రాలను పంపిణీ చేశారు. వైసీపీ నాయకులు ప్రభుత్వంపై చేస్తున్న ఏఒక్క మాటను ప్రజలు నమ్మవద్దన్నారు. వెలిగొండ విషయంలో జగన్‌రెడ్డి చేసిన మోసాన్ని ప్రజలు మర్చిపోరన్నారు. ఎంపీ మాగుంట మాట్లాడుతూ ఇది ప్రజా ప్రభుత్వమని, ఏదైతే నమ్మకం పెట్టుకున్నారో అది వమ్ముకాకుండా పాలన అందిస్తుందన్నారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ కల్తీ, నాసిరకం మద్యం వ్యాపారం చేసి ప్రజల ప్రాణాలతో ఆటలాడిన వైసీపీ నాయకులు లిక్కర్ స్కాంలో జైలుకెళ్తున్నారన్నారు. ముందుగా గ్రామంలో బ్రహ్మంగారి గుడిలో పూజారి రెంటచింతల శేఖర్‌శర్మ మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలతో ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం డప్పు వాయిద్యాల నడుమ గ్రామస్థులు నాయకులకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు మోరబోయిన బాబూరావు, టీడీపీ మాజీ మండల అధ్యక్షుడు వరికూటి రామిరెడ్డి, కనకం నరసింహారావు, గొట్లగట్టు సర్పంచ్ సుఖ్‌దేవ్, మాజీ సర్పంచ్ కొల్లా కోటేశ్వరరావు, పొదిలి ఏఎంసీ మాజీ చైర్మన్ చప్పిడి రామలింగయ్య కుమారులు రాజేష్, రాహుల్, చెన్నకేశవులు, ఫనిదపు సుబ్బారావు, పమిడి మాధవరావు, నారాయణ, లక్ష్మీనారాయణ, పోట్ల కాశయ్య, గుత్తా శ్రీనివాసులు పాల్గొన్నారు.

రాచర్ల : సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం గ్రామాల్లో ముమ్మరంగా సాగుతోంది. జేపీచెరువు, అనుములపల్లి, చోళ్లవీడు గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు.

దోర్నాలకు తరలిన తెలుగు తమ్ముళ్లు

పెద్దారవీడు : దోర్నాలలో శనివారం ఎన్టీఆర్ కాంస్య విగ్రహ ఆవిష్కరణకు మండలం నుంచి తెలుగు తమ్ముళ్లు భారీగా తరలివెళ్లారు. మండల పార్టీ కన్వీనర్ మెట్టు శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. ముఖ్యంగా మహిళలు తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపట్ల ఆకర్షితులై పార్టీ పట్ల అభిమానంతో టీడీపీ యువ నాయకులు ఆనెకాళ్ల శ్రీనివాసులరెడ్డి నేతృత్వంలో నిర్వాసిత గ్రామాలైన సుంకేసుల, గుండంచర్ల, కలనూతల తదితర గ్రామాలవారు వెళ్లారు.



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

పేదరికం లేని సమాజమే పీ-4 లక్ష్యం

● జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

మార్కాపురం, జూలై 26 (ఆంధ్రజ్యోతి): పేదరికం లేని సమాజాన్ని రూపొందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పీ-4 కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని రాష్ట్ర దేవదాయ శాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. స్థానిక సౌజన్య ఫంక్షన్‌హాలులో శనివారం జిల్లా అధికారులతో పీ-4 కార్యక్రమంపై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. స్వర్ణాంధ్ర-2047 కోసం ప్రభుత్వం రూపొందించిన విజన్ యాక్షన్ ప్లాన్‌లో పది సూత్రాలు ఉన్నాయన్నారు. వీటిలో పేదరిక నిర్మూలన ఒకటన్నారు. పీ-4 ద్వారా పేదరికంలేని సమాజం ఆవిష్కృతం కావాలన్నది చంద్రబాబు ఆశయమన్నారు. ఇందులో బాగంగా అభివృద్ధిపరంగా పైస్థాయిలో ఉన్న 10 శాతం ప్రజలు కిందిస్థాయిలో పేదరికంతో బాధపడుతున్న 20 శాతం కుటుంబాలకు పలు రకాలుగా చేయూతనిచ్చి పేదరికాన్ని ఆయా కుటుంబాలు అధిగమించేలా చూడటమే దీని ఉద్దేశమన్నారు. ప్రకాశం జిల్లాలో చేయూత అవసరమైన కుటుంబాలు 74,911 ఉన్నట్లు గుర్తించామన్నారు. వీటిని బంగారు కుటుంబాలుగా పేర్కొంటున్నామన్నారు. ఆయా కుటుంబాలకు వెన్నుదన్నుగా నిలిచేవారిని మార్గదర్శకులంటారన్నారు. సచివాలయ సిబ్బంది ద్వారా ఇప్పటికే బంగారు కుటుంబాలకు అవసరమైన తోడ్పాటును గుర్తించడం జరిగిందన్నారు. ప్రత్యేకంగా రూపొందించిన వెబ్‌సైట్‌లో ఈ వివరాలను పొందుపర్చామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు అదనంగా ఇతర సహాయం ఏదైనా బంగారు కుటుంబాలకు కావాల్సివస్తే మార్గదర్శకులు సాయమందించాలని కోరారు. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబం సాధికారత సాధించేలా అవసరమైన మార్గదర్శకులను ఉద్యోగులు గుర్తించాలన్నారు. ముఖ్యమంత్రి ఆశయస్ఫూర్తితో ఉద్యోగులు పనిచేయాలని సూచించారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ మెరుగైన సమాజం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు వినూత్న ఆలోచనలతో ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు. నిబంధనల మేరకు సీఎస్‌ఆర్ ఫండ్స్ నుంచి కూడా మార్గదర్శకులు వచ్చేలా చూడాలన్నారు. కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జిల్లాలో 74,911 బంగారు కుటుంబాలను గుర్తించామన్నారు. ఇప్పటివరకు 5,434 మంది మార్గదర్శకులు ముందుకు వచ్చి 31,367 కుటుంబాలను దత్తత తీసుకున్నట్లు వివరించారు. ఆగస్టు 15 నాటికి మిగిలిన కుటుంబాలకు కూడా మార్గదర్శకులను గుర్తించేలా దృష్టి పెట్టామన్నారు. సమావేశంలో టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్, మార్కాపురం, ఒంగోలు, సంతనూతలపాడు, కనిగిరి, గిద్దలూరు ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, దామచర్ల జనార్దన్, బీఎన్ విజయ్‌కుమార్, డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, దర్శి, ఎర్రగొండపాలెం టీడీపీ ఇన్‌చార్జిలు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, గూడూరి ఎరిక్షన్‌బాబు, జిల్లా, డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

కార్గిల్ విజయం భారత సైనిక శౌర్యానికి నిదర్శనం

మార్కాపురం, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : కార్గిల్ విజయం భారత సైనిక శౌర్యానికి నిదర్శనమని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. తర్లుపాడు రోడ్డులోని అమర వీరుల స్థూపం వద్ద కార్గిల్ విజయ్ దివస్‌ను పురస్కరించుకుని శనివారం నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సుభాష్ నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ భారత సరిహద్దుల వద్ద వాస్తవాధీన రేఖను దాటి మన దేశంలోకి అక్రమంగా ప్రవేశించిన పాకిస్థాన్ సైన్యాన్ని సుమారు 80 రోజుల వీరోచిత పోరాటంతో మన సైనికులు తరిమికొట్టారన్నారు. 1999 జూలై 26న ఆపరేషన్ విజయ్‌ను విజయవంతంగా పూర్తి చేసిన సైన్యానికి వందనాలన్నారు. దేశ భక్తిని పెంపొందించే విధంగా విద్యాసంస్థల్లో దేశరక్షకుల ఘనతను తెలియజేయాలన్నారు. అమరవీరులకు జ్ఞాపకాల రూపంలో స్మారకాలు, పార్కులు, స్కాలర్‌షిప్‌ను ఏర్పాటుచేసి వారి సేవలను చిరస్థాయిగా గుర్తించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, ఏఎంసీ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి, పార్టీ వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున్, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి ఇమ్మడి కాశీనాథ్, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ పీవీ కృష్ణారావు, మాజీ సైనికోద్యోగులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏపీఎస్ ఆర్టీసీ ఆధ్వర్యంలో డ్రైవింగ్‌లో శిక్షణ

ఒంగోలు, కార్పొరేషన్, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : ఏపీఎస్‌ఆర్టీసీ ప్రకాశం రీజియన్ ఆధ్వర్యంలో ఒంగోలు డిపోలో డ్రైవింగ్‌లో శిక్షణ అందించనున్నట్లు ఆర్.ఎం.సత్యనారాయణ తెలిపారు. అభ్యర్థులకు బ్యాచ్‌ల వారీగా 16 రోజులు థియరీ తరగతులు, 16 రోజులు బస్సు నడిపే విధానంపై ప్రాక్టికల్‌తో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ కాలం 40 రోజులు ఉంటుందని, శిక్షణ సిలబస్ సెంట్రల్ మోటార్ వెహికల్స్ నిబంధనల ప్రకారం ఉంటుందని తెలిపారు. శిక్షణ పూర్తయిన తర్వాత సర్టిఫికెట్ మంజూరు చేస్తారని, తద్వారా అభ్యర్థి ఆర్టీఏ ద్వారా టెస్ట్‌లో పాల్గొని లైసెన్స్ పొందవచ్చని వివరించారు. డ్రైవింగ్ శిక్షణ పొందాలనుకొనే అభ్యర్థులు వారి దగ్గరలోని డిపో మేనేజరు కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఏపీఎస్‌ఆర్టీసీ అందించే డ్రైవింగ్ శిక్షణ పొందిన వారికి భవిష్యత్‌లో డ్రైవర్ ఉద్యోగాలలో ప్రాధాన్యత ఉంటుందని ఆర్ఎం తెలిపారు. ఇతర వివరాలకు సెల్ నెంబరు 99592 25695, 73821 44789 ద్వారా సంప్రదించాలన్నారు.

ఇంటర్ విద్యలో సంస్కరణలపై అవగాహన

ఒంగోలు విద్య, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : ఇంటర్మీడియెట్ విద్యలో ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి ప్రవేశపెట్టిన సంస్కరణలు, మొదటి సంవత్సరం సిలబస్ మార్పు, అడ్మిషన్ల ఆన్‌లైన్ ప్రక్రియ తదితర అంశాలపై జిల్లాలోని జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్‌కు శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి ఆంజనేయులు, ఆర్‌ఐవో సైమన్ విక్టర్‌లు ప్రిన్సిపాల్స్‌కు దిశానిర్దేశం చేశారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో మొదటి సంవత్సరం విద్యార్థులకు ఎలక్టివ్, అడిషనల్ సబ్జెక్టుల పేరుతో కొత్త కాంబినేషన్లకు అవకాశం ఇచ్చారు. గణితం ఏ,బీ పేపర్లను రెండింటిని కలిపి ఒకే పేపర్‌గా, బాటనీ, జువాలజీ సబ్జెక్టులను కలిపి బయాలజీగా ప్రవేశపెట్టారు. ఈ మార్పులకు అనుగుణంగా ప్రశ్నపత్రాల్లో కూడా మార్పులు చేశారు. ఇంటర్ విద్యలో వచ్చిన మార్పులు, సంస్కరణలపై విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. అడ్మిషన్ల ఆన్‌లైన్ ప్రక్రియలో ఎంపిక, అదనపు సబ్జెక్టులను నమోదు చేయడంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని 189 ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

ఆటో మ్యుటేషన్‌తో ఆస్తి పన్నుల్లో పేరు మార్పు సులభతరం

● నగర కమిషనరు వెంకటేశ్వరరావు



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

ఒంగోలు, కార్పొరేషన్, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : నగర పరిధిలోని ఆస్తుల రిజిస్ట్రేషన్ ప్రక్రియకు, పన్ను పేరు మార్పునకు ఆటోమ్యుటేషన్ విధానంతో సులభతరమైన, వేగవంతమైన సేవలు అందుబాటులోకి రానున్నట్లు కమిషనరు వెంకటేశ్వరరావు తెలిపారు. ఆటోమ్యుటేషన్ విధానంపై శనివారం ఒంగోలులోని కళాక్షేత్రంలో రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది, కార్పొరేషన్, సచివాలయ సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనరు మాట్లాడుతూ ఆస్తుల రిజిస్ట్రేషన్ సమయంలో ఎదురవుతున్న ఇబ్బందులు, ఆస్తి యజమానిపై పేరు మార్పులకు జరుగుతున్న ఇబ్బందులు, జాప్యం తొలగించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఈ క్రమంలో ఇప్పటికే విజయవాడలో ప్రతిష్టాత్మకంగా ఆటో మ్యుటేషన్ విధానం అమలు చేస్తుండగా, వచ్చిన ఫలితాలతో మొదటగా రాష్ట్రంలోని అన్ని కార్పొరేషన్‌లలో ఈ విధానం ఆగస్టు 1వ తేదీ నుంచి అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. దీంతో ఇకపై ఆస్తులు కొనుగోలు, అమ్మకాలు జరిగినపుడు పన్ను పేరు మార్పుకు కార్పొరేషన్‌కు రావాల్సిన అవసరం లేకుండా రిజిస్ట్రేషన్ సమయంలోనే ఆటోమేటిక్‌గా మారుతుందని తెలిపారు.

ఫార్మసీ కంపెనీ వాచ్‌మన్ ఇంట్లో చోరీ

● రూ.లక్ష నగదు, స్కూటీ అపహరణ

ఒంగోలు క్రైం, జూలై26 (ఆంధ్రజ్యోతి): ఫార్మసీ కంపెనీలో వాచ్‌మన్‌గా పనిచేస్తున్న అల అంజయ్య ఇంట్లో చోరీ జరిగింది. రూ.లక్ష నగదు, స్కూటీని దొంగలు అపహరిచుకెళ్లారు. వివరాలలోకి వెళితే.. ఒంగోలు నగరం కర్నూల్‌రోడ్డులో గల పేర్నమిట్ట సమీపంలో ఉన్న ఆలపాటి ఫార్మసీ కంపెనీ వెనుక ఉన్న ఓ గదిలో అంజయ్య నివాసం ఉంటున్నాడు. శుక్రవారం రాత్రి ఆ గదికి తాళం వేసి ఫార్మసీ కంపెనీ ముందు పడుకున్నారు. అర్ధరాత్రి దుండగులు వాచ్‌మన్ నివాసం ఉండే గది తలుపులు పెకలించి బీరువా పగలు కొట్టి రూ.లక్ష నగదుతో పాటు ఇంటి ముందు ఉన్న స్కూటీని తీసుకొని పరారీ అయ్యారు. ఈ మేరకు తాలుకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎయిడెడ్ పోస్టు భర్తీలో హైడ్రామా

● ఒక పోస్టుకు 452 మంది అభ్యర్థులు ● సీబీటీని వ్యతిరేకిస్తున్న యాజమాన్యం

ఒంగోలు విద్య, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : బాపట్ల జిల్లా బల్లికురవ మండలం వల్లాపల్లి సీపీ ఎయిడెడ్ అప్పర్ ప్రైమరీ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఒక సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టు భర్తీలో హైడ్రామ కొనసాగుతోంది. పోస్టు భర్తీకి కంప్యూటర్ ఆధారిత పరీక్ష నిర్వహణను పాఠశాల యాజమాన్యం వ్యతిరేకిస్తూ హైకోర్టును అశ్రయించింది. కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) నిర్వహణకు హైకోర్టు ఆమోదం తెలిపింది. అయితే ఫలితాలు వెల్లడించవద్దని ఆదేశించింది. ఒక్క పోస్టుకు రికార్డు స్థాయిలో 454 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. సీబీటీ నిర్వహణకు ఆమోదం తెలపడం తమ మొదటి విజయమని విద్యాశాఖ అధికారులు చెప్తుండగా హైకోర్టులో తుది గెలుపు తమదేనని పాఠశాల యాజమాన్యం ధీమాగా ఉంది. గత ఏడాది అక్టోబరు 23న ఈ పోస్టును భర్తీ చేసేందుకు డీఈవో అనుమతి ఇచ్చారు. ఈ పోస్టుకు 350 మంది అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయగా 104 మంది ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేశారు. అభ్యర్థులకు సీబీటీ నిర్వహించాలని డైరెక్టర్ ఆదేశించడంతో దీనిని పాఠశాల యాజమాన్యం వ్యతిరేకించింది. పోస్టు భర్తీకి తమకు అనుమతి ఇచ్చినప్పుడు దరఖాస్తుల కోసం పత్రికా ప్రకటన ఇచ్చినప్పుడు సీబీటీ అనుమతి అమలులో లేనందున పాత పద్ధతిలోనే రాతపరీక్షను ఆఫ్‌లైన్‌లో నిర్వహించాలని యాజమాన్యం కోరింది. అయితే అందుకు డైరెక్టర్ ఒప్పుకోకపోవడంతో యాజమాన్యం హైకోర్టును అశ్రయించింది. ఈ పరిణామ క్రమంలో విద్యాశాఖ సీబీటీ పరీక్ష నిర్వహణకు విద్యాశాఖ అధికారులు నర్సరావుపేట ఇంజనీరింగ్ కళాశాలను పరీక్షా కేంద్రానికి ఎంపిక చేశారు. పాఠశాల యాజమాన్యం ఆఫ్‌లైన్ రాత పరీక్ష నిర్వహించేందుకు అద్దంకిలో ఒక ప్రైవేటు పాఠశాలను పరీక్షా కేంద్రంగా ఎంపిక చేసి పరీక్ష నిర్వహణకు అభ్యర్థులకు ఆఫ్‌లైన్‌లో హాల్ టిక్కెట్లను పంపింది. దీంతో ఆగ్రహించిన పాఠశాల విద్యా గుంటూరు ఆర్జేడీ లింగేశ్వరరెడ్డి శుక్రవారం సాయంత్రం పర్చూరు ఉప విద్యాధికారి, పాఠశాల యాజమాన్యంతో మాట్లాడారు. అయినా పట్టించుకోకపోవడంతో నిబంధనలకు విరుద్ధంగా పరీక్ష నిర్వహిస్తారా అని యాజమాన్యాన్ని ప్రశ్నించారు. పరీక్ష జరగకుండా చూడాలని పర్చూరు ఉప విద్యాధికారిని అదేశించారు.

నేడు పరీక్ష

పరీక్ష నర్సరావుపేట ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు జరుగుతుంది. అభ్యర్థుల హాలల్‌టికెట్‌తోపాటు ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డుతో హాజరుకావాలని డీఈవో కిరణ్‌కుమార్ కోరారు. అభ్యర్థులందరికీ గుంటూరు ఆర్జేడీ కార్యాలయం నుంచి ఒంగోలు డీఈవో కార్యాలయం నుంచి ఫోన్లు చేసి పరీక్షకు హాజరు కావల్సిందిగా కోరారు. ఈ పోస్టుకు దరఖాస్తు చేసిన వారిలో పలువురు అనర్హులు ఉన్నారు. కేవలం పదవ తరగతి చదివినవారు, ఇంటర్మీడియెట్, బీఈడీ, డీఈడీ విద్యార్హతలు లేనివారు కూడా ఉన్నాయి. అయినప్పటికీ అందరిని పరీక్షకు హాజరయ్యేందుకు ఆన్‌లైన్‌లో హల్‌టిక్కెట్లు పంపారు. కంప్యూటర్ ఆధారిత పరీక్ష నిర్వహణకు హైకోర్టు ఆమోదం తెలపడం తమ మొదటి విజయమని విద్యాశాఖ అధికారులు చెప్తున్నారు. ఈ కేసులో తుది తీర్పు వెలువడే వరకు ఫలితాలు వెల్లడించవద్దని హైకోర్టు అదేశించినందున తమకే అనుకూలమని పాఠశాల యాజమాన్యం చెబుతోంది. ఈ నేపథ్యంలో తుది తీర్పు ఏలా ఉంటుందోనని ఇరువర్గాల్లో ఉత్కంఠ నెలకొంది.

ఆగస్టు 20 నుంచి ప్రజా కళా ఉత్సవాలు

● పాల్గొననున్న 1000 మంది కళాకారులు, సినీ ప్రముఖులు



మాట్లాడుతున్న నల్లూరి వెంకటేశ్వర్లు

ఒంగోలు కల్చరల్, జూలై 26(ఆంధ్రజ్యోతి) : ఆగస్టు నెలలో ఒంగోలులో జరుగనున్న కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా(సీపీఐ) రాష్ట్ర మహాసభల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి ఆధ్వర్యంలో ప్రజా కళా ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ప్రజా నాట్యమండలి రాష్ట్ర గౌరవాధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వర్లు, అధ్యక్ష, కార్యదర్శులు చంద్ర నాయక్, చిన్నం పెంచలయ్య తెలిపారు. శనివారం స్థానిక మల్లయ్యలింగం భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సీపీఐ ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వెయ్యి మంది కళాకారులు వంద గొంతుకల నినాదంతో ప్రజా కళా ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం, తిరుపతి, కర్నూలు వంటి పలు జిల్లాల నుంచి కళాకారులు ఈ ఉత్సవాలలో పాల్గొంటారన్నారు. ఇందులో భాగంగా చెక్కభజనలు, తప్పెడు గుండ్లు, గిరిజన నృత్యాలు, థింసా నాట్యం, కోలాటం, విచిత్ర వేషధారణలు, సందేశాత్మక, అభ్యుదయ ప్రదర్శనలు ఉంటాయన్నారు. సినీ నాటకరంగ ప్రముఖులు, సాహితీవేత్తలు, కళాకారులు గోరేటి వెంకన్న, వందేమాతరం శ్రీనివాస్, జైరాజ్, మాదాల రవి, తమ్మారెడ్డి భరద్వాజ, బాబ్జి, అజయ్ ఘోష్ వంటి ప్రముఖులు కూడా హాజరవుతారని అన్నారు. కనుక కళాభిమానులు, పార్టీ అభిమానులు ఈ ఉత్సవాలలో విరివిరిగా పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

బదిలీ టీచర్లకు జీతాలు చెల్లించాలి : యూటీఎఫ్



నిరసన తెలుపుతున్న యూటీఎఫ్ నాయకులు

ఒంగోలు విద్య, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ఉద్యోగోన్నతులు పొందిన, బదిలీ అయిన టీచర్లకు వెంటనే జీతాలు చెల్లించాలని యూటీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. టీచర్ల జీతాలు, ఇతర సమస్యలపై శనివారం సాయంత్రం ఒంగోలులోని విద్యాశాఖ కార్యాలయం ఎదుట యూటీఎఫ్ ఆధ్వర్యంలో టీచర్లు ధర్నా నిర్వహించారు. బదిలీలు, ప్రమోషన్లు ముగిసి రెండు నెలలు గడుస్తున్నా ఇంత వరకు జీతాలు చెల్లించకపోవడంతో టీచర్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులకు బోధనేతనర పనుల నుంచి విముక్తి కలిగించాలని డిమాండ్ చేశారు. బోధనేతర పనులతో అసలు బోధనకు సమయం లేకుండా పోతోందని, దీంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అందువల్ల యాప్‌ల భారం తగ్గించాలని, నివేదికలు మోస్ట్ అర్జెంట్ అంటూ వెంటబడుతుండటంతో టీచర్లు తీవ్ర మానసిక వత్తిడికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు కె.శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌హై, గౌరవాధ్యక్షుడు ఎస్.రవి, సహాధ్యక్షుడు జి.ఉమామహేశ్వరి, ప్రతినిధుల చిన్నస్వామి, సీహెచ్.ప్రభాకర్‌రెడ్డి, డి.వెంకటయ్య, మండల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

28 నుంచి హెచ్‌ఎంలకు లీడర్‌షిప్ ట్రైనింగ్

ఒంగోలు విద్య, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : ప్రాథమిక పాఠశాలల హెచ్‌ఎంలు, ఉన్నత పాఠశాలల గజిటెడ్ హెచ్‌ఎంలు 343 మందికి ఈనెల 23 నుంచి 31 వరకు లీడర్‌షిప్ ట్రైనింగ్ ఇస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి కిరణ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పొదిలిలోని జోసఫ్ శ్రీ హర్ష అండ్‌మేరీ ఇంద్రజ ఎడ్యుకేషనల్ సొసైటీ కళాశాలలో ఈ శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. శిక్షణకు ఎంపిక చేసిన వారి జాబితా జిల్లాలోని ఎంఈవోలు, ఉప విద్యాధికారులకు పంపినట్లు తెలిపారు. ఆ జాబితాలోని హెచ్‌ఎంలందరూ తప్పనిసరిగా శిక్షణకు హాజరుకావాలని ఆయన కోరారు.

వాచ్‌మన్ ఇంట్లో చోరీ

ఒంగోలు క్రైం, జూలై26 (ఆంధ్రజ్యోతి): ఫార్మసీ కంపెనీలో వాచ్‌మన్‌గా పనిచేస్తున్న అల అంజయ్య ఇంట్లో చోరీ జరిగింది. రూ.లక్ష నగదు, స్కూటీని దొంగలు అపహరిచుకెళ్లారు. వివరాలలోకి వెళితే.. ఒంగోలు నగరం కర్నూల్‌రోడ్డులో గల పేర్నమిట్ట సమీపంలో ఉన్న ఆలపాటి ఫార్మసీ కంపెనీ వెనుక ఉన్న ఓ గదిలో అంజయ్య నివాసం ఉంటున్నాడు. శుక్రవారం రాత్రి ఆ గదికి తాళం వేసి ఫార్మసీ కంపెనీ ముందు పడుకున్నారు. అర్ధరాత్రి దుండగులు వాచ్‌మెన్ నివాసం ఉండే గది తలుపులు పెకలించి బీరువా పగలు కొట్టి రూ.లక్ష నగదుతో పాటు ఇంటి ముందు ఉన్న స్కూటీని తీసుకొని పరారీ అయ్యారు. ఈ మేరకు తాలుకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు మద్దిపాడు ఏఎంసీ చైర్‌పర్సన్

రాజేశ్వరి బాధ్యతల స్వీకరణ

- ప్రమాణ స్వీకారమహోత్సవానికి భారీ ఏర్పాట్లు
- హాజరుకానున్న మంత్రులు, ఎమ్మెల్యేలు

చీమకుర్తి, జూలై26(ఆంధ్రజ్యోతి): మద్దిపాడు ఏఎంసీ నూతన పాలకవర్గ ప్రమాణస్వీకార మహోత్సవానికి భారీగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. చైర్‌పర్సన్‌గా చీమకుర్తికి చెందిన మన్నం రాజేశ్వరి, వైస్‌చైర్మన్‌గా ఖాజావలీలతో పాటు మరో 13మంది డైరెక్టర్లు ఆదివారం సంతనూతలపాడు వ్యవసాయమార్కెట్ ప్రాంగణంలో ఉదయం పదిగంటలకు ప్రమాణం చేసి బాధ్యతలు స్వీకరించనున్నారు. ముఖ్యఅతిథులుగా మంత్రులు డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, గొట్టిపాటి రాఘవరావు, ఎమ్మెల్యేలు బీఎన్.విజయ్‌కుమార్, దామచర్ల జనార్దన్, ఉగ్రనరసింహారెడ్డి, కందుల నారాయణరెడ్డి, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యతో పాటు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా వేదిక, ఏర్పాట్లను శనివారం టీడీపీ నాయకులు మన్నం ప్రసాదు, గొల్లపూడి సుబ్బారావు, ఉన్నం సుబ్బారావు, యడ్లపల్లి సురేష్ తదితరులు పర్యవేక్షించారు.



ప్రమాణస్వీకార మహోత్సవ ఏర్పాట్లను పరిశీలిస్తున్న మన్నం ప్రసాద్, చైర్‌పర్సన్ మన్నం రాజేశ్వరి దంపతులు(ఇన్‌సెట్‌లో)

ఎయిడెడ్ పోస్టు భర్తీలో హైడ్రామా

- ఒక పోస్టుకు 452 మంది అభ్యర్థులు
- సీబీటీని వ్యతిరేకిస్తున్న యాజమాన్యం

ఒంగోలు విద్య, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : బాపట్ల జిల్లా బల్లికురవ మండలం వల్లాపల్లి సీపీ ఎయిడెడ్ అప్పర్ ప్రైమరీ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఒక సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టు భర్తీలో హైడ్రామ కొనసాగుతోంది. పోస్టు భర్తీకి కంప్యూటర్ ఆధారిత పరీక్ష నిర్వహణను పాఠశాల యాజమాన్యం వ్యతిరేకిస్తూ హైకోర్టును ఆశ్రయించింది. కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) నిర్వహణకు హైకోర్టు ఆమోదం తెలిపింది. అయితే ఫలితాలు వెల్లడించవద్దని ఆదేశించింది. ఒక్క పోస్టుకు రికార్డు స్థాయిలో 454 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. సీబీటీ నిర్వహణకు ఆమోదం తెలపడం తమ మొదటి విజయమని విద్యాశాఖ అధికారులు చెప్పుండగా హైకోర్టులో తుది గెలుపు తమదేనని పాఠశాల యాజమాన్యం ధీమాగా ఉంది. గత ఏడాది అక్టోబరు 23న ఈ పోస్టును భర్తీ చేసేందుకు డీఈవో అనుమతి ఇచ్చారు. ఈ పోస్టుకు 350 మంది అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయగా 104మంది ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేశారు. అభ్యర్థులకు సీబీటీ నిర్వహించాలని డైరెక్టర్ ఆదేశించడంతో దీనిని పాఠశాల యాజమాన్యం వ్యతిరేకించింది. పోస్టు భర్తీకి తమకు అనుమతి ఇచ్చినప్పుడు దరఖాస్తుల కోసం పత్రికా ప్రకటన ఇచ్చినప్పుడు సీబీటీ అనుమతి అమలులో లేనందున పాత పద్ధతిలోనే రాతపరీక్షను ఆఫ్‌లైన్‌లో నిర్వహించాలని యాజమాన్యం కోరింది. అయితే అందుకు డైరెక్టర్ ఒప్పుకోకపోవడంతో యాజమాన్యం హైకోర్టును ఆశ్రయించింది. ఈ పరిణామ క్రమంలో విద్యాశాఖ సీబీటీ పరీక్ష నిర్వహణకు విద్యాశాఖ అధికారులు నర్సరావుపేట ఇంజనీరింగ్ కళాశాలను పరీక్షా కేంద్రానికి ఎంపిక చేశారు. పాఠశాల యాజమాన్యం ఆఫ్‌లైన్ రాత పరీక్ష నిర్వహించేందుకు అద్దంకిలో ఒక ప్రైవేటు పాఠశాలను పరీక్షా కేంద్రంగా ఎంపిక చేసి పరీక్ష నిర్వహణకు అభ్యర్థులకు ఆఫ్‌లైన్‌లో హాల్ టిక్కెట్లను పంపింది. దీంతో ఆగ్రహించిన పాఠశాల విద్యా గుంటూరు ఆర్జేడీ లింగేశ్వరరెడ్డి శుక్రవారం సాయంత్రం పర్చూరు ఉప విద్యాధికారి, పాఠశాల యాజమాన్యంతో మాట్లాడారు. అయినా పట్టించుకోకపోవడంతో నిబంధనలకు విరుద్ధంగా పరీక్ష నిర్వహిస్తారా అని యాజమాన్యాన్ని ప్రశ్నించారు. పరీక్ష జరగకుండా చూడాలని పర్చూరు ఉప విద్యాధికారిని ఆదేశించారు.

నేడు పరీక్ష

పరీక్ష నర్సరావుపేట ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు జరుగుతుంది. అభ్యర్థుల హాల్‌టికెట్‌తోపాటు ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డుతో హాజరుకావాలని డీఈవో కిరణ్‌కుమార్ కోరారు. అభ్యర్థులందరికీ గుంటూరు ఆర్జేడీ కార్యాలయం నుంచి ఒంగోలు డీఈవో కార్యాలయం నుంచి ఫోన్లు చేసి పరీక్షకు హాజరు కావల్సిందిగా కోరారు. ఈ పోస్టుకు దరఖాస్తు చేసిన వారిలో పలువురు అనర్హులు ఉన్నారు. కేవలం పదవ తరగతి చదివినవారు, ఇంటర్మీడియెట్, బీఈడీ, డీఈడీ విద్యార్హతలు లేనివారు కూడా ఉన్నాయి. అయినప్పటికీ అందరిని పరీక్షకు హాజరయ్యేందుకు ఆన్‌లైన్‌లో హాల్‌టిక్కెట్లు పంపారు. కంప్యూటర్ ఆధారిత పరీక్ష నిర్వహణకు హైకోర్టు ఆమోదం తెలపడం తమ మొదటి విజయమని విద్యాశాఖ అధికారులు చెప్తున్నారు. ఈ కేసులో తుది తీర్పు వెలువడే వరకు ఫలితాలు వెల్లడించవద్దని హైకోర్టు అదేశించినందున తమకే అనుకూలమని పాఠశాల యాజమాన్యం చెబుతోంది. ఈ నేపథ్యంలో తుది తీర్పు ఏలా ఉంటుందోనని ఇరువర్గాల్లో ఉత్కంఠ నెలకొంది.

ఆగస్టు 20 నుంచి ప్రజా కళా ఉత్సవాలు

పాల్గొననున్న 1000 మంది కళాకారులు, సినీ ప్రముఖులు

ఒంగోలు కల్చరల్, జూలై 26(ఆంధ్రజ్యోతి) : ఆగస్టు నెలలో ఒంగోలులో జరుగనున్న కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా(సీపీఐ) రాష్ట్ర మహాసభల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి ఆధ్వర్యంలో ప్రజా కళాఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ప్రజా నాట్య మండలి రాష్ట్ర గౌరవాధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వర్లు, అధ్యక్ష, కార్యదర్శులు చంద్రనాయక్, చిన్నం పెంచలయ్య తెలిపారు. శనివారం స్థానిక మల్లయ్యలింగం భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సీపీఐ ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వెయ్యి మంది కళాకారులు వంద గొంతుకల నినాదంతో ప్రజా కళా ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం, తిరుపతి, కర్నూలు వంటి పలు జిల్లాల నుంచి కళాకారులు ఈ ఉత్సవాలలో పాల్గొంటారన్నారు. ఇందులో భాగంగా చెక్కభజనలు, తప్పెడు గుండ్లు, గిరిజన నృత్యాలు, థింసా నాట్యం, కోలాటం, విచిత్ర వేషధారణలు, సందేశాత్మక, అభ్యుదయ ప్రదర్శనలు ఉంటాయన్నారు. సినీ నాటక రంగ ప్రముఖులు, సాహితీవేత్తలు, కళాకారులు గోరేటి వెంకన్న, వందేమాతరం శ్రీనివాస్, జైరాజ్, మాదాల రవి, తమ్మారెడ్డి భరద్వాజ, బాబ్జి, అజయ్ ఘోష్ వంటి ప్రముఖులు కూడా హాజరవుతారన్నారు. కళాభిమానులు, అభిమానులు పాల్గొనాలని కోరారు.

అప్పులబాధతో వ్యక్తి ఆత్మహత్య

ఒంగోలు క్రైం, జూలై26(ఆంధ్రజ్యోతి): అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. టంగుటూరు మండలం కొణిజేడుకు చెందిన గుత్తికొండ సుబ్బారెడ్డి (48) కలుపు మందు తాగి ఆసుపత్రిలో చికిత్స పొందుతు శనివారం మృతి చెందాడు. వివరాలలోకి వెళితే.. సుబ్బారెడ్డి ఒంగోలు నగరం మంగమూరురోడ్డు లోని జర్నలిస్టుకాలనీలో నివాసం ఉంటున్నాడు. ఆయన కొణిజేడుకు చెందిన పరుశురామిరెడ్డికి సుమారు రూ.15లక్షలు అప్పుపడ్డాడు. దీనిపై పరుశురామిరెడ్డి కోర్టుకు వెళ్లారు. అయితే తనకు ఎలాంటి సంబంధం లేదని, సంతకాలు ఫోర్జరీ చేసి పరుశురామిరెడ్డి తనను వేధించడం వల్ల ఆత్మహత్యాయత్నం చేసినట్లు న్యాయాధికారి ముందు సుబ్బారెడ్డి మరణ వాగ్మూలం ఇచ్చాడు. ఈమేరకు ఒంగోలులోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్న సుబ్బారెడ్డి శనివారం మృతి చెందాడు. మృతదేహాన్ని రిమ్స్‌కు తరలించారు. టంగుటూరు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

పేదల సాధికారతే పీ4 లక్ష్యం : పీడీ

మద్దిపాడు, జూలై 26(ఆంధ్రజ్యోతి): పేదల సాధికారతే పీ4 లక్ష్యమని డీఆర్‌డీఏ పీడీ నారాయణ తెలిపారు. శనివారం ఏడుగుండ్లపాడులోని చినిగే జయమ్మ, పతకమూరి మాధవి, కల్లగుంట సుబ్బమ్మ కుటుంబాలను ఆయన దత్తత తీసుకున్నారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ ప్రభుత్వం పేదల అభ్యున్నతి కోసం పీ4 కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, వారి ఆర్థిక పరిస్థితి, జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. పతకమూరి మాధవికి పీఎంఈజీపీ కింద సబ్సిడీతో కూడిన రుణం అందించి టైలరింగ్, ఎంబ్రాయిడింగ్ మిషన్లు అందజేస్తామన్నారు. పెన్షన్ వచ్చేలా చర్యలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎం కాకుమాను సుబ్బారావు, సర్పంచ్ దాసరి శిల్పసౌందర్య, టీడీపీ నాయకులు దాసరి రమేష్ బాబు, సీసీ బొమ్మల మోహన్‌రావు పాల్గొన్నారు.

టైలరింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

మద్దిపాడు, జూలై 26(ఆంధ్రజ్యోతి): టైలరింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని బీసీ సంక్షేమశాఖ ఈడీ టి.వెంకటేశ్వర్లు కోరారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి పరీక్ష నిర్వహించి వారికి సర్టిఫికెట్, కుట్టుమిషన్లు అందిస్తామని చెప్పారు. శనివారం మద్దిపాడు సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శిక్షణ కాలంలో 75శాతం హాజరు కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఆగస్టు 14వ తేదీన శిక్షణ పొందిన వారికి పరీక్ష నిర్వహించి 15న కుట్టు మిషన్లు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో శిక్షకులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు

ఒంగోలు కలెక్టరేట్, జూలై 26 (ఆంధ్రజ్యోతి): ఒంగోలు సమీపంలోని సాయిబాబా సెంట్రల్ స్కూలులో శనివారం ఏడవ తరగతి విద్యార్థులు డిజిటల్ సేఫ్టీ అనే అంశంపై ప్రదర్శన ఇచ్చారు. నేటి డిజిటల్ యుగంలో పిల్లలు ఫోన్‌లకు ఎలా అలవాటు పడుతున్నారు, సోషల్ మీడియా వాడకంలో ఎలాంటి ప్రమాదాలు ఉన్నాయి, వాటి నుంచి పిల్లలను రక్షించుకునే అంశాలపై విద్యార్థులు నాటిక, నృత్యాలు, చర్చల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ చిన్న వయస్సులోనే డిజిటల్ ప్రమాదాలపై స్పష్టమైన అవగాహనను కల్పిస్తూ విద్యార్థుల ప్రదర్శన ప్రశంసనీయమని పేర్కొన్నారు.

ఆటో మ్యుటేషన్‌తో ఆస్తిపన్నుల్లో పేరు మార్పు సులువు

- నగర కమిషనర్ వెంకటేశ్వరరావు

ఒంగోలు, కార్పొరేషన్, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : నగర పరిధిలోని ఆస్తుల రిజిస్ట్రేషన్ ప్రక్రియకు, పన్ను పేరు మార్పునకు ఆటోమ్యుటేషన్ విధానంతో సులభతరమైన, వేగవంతమైన సేవలు అందుబాటులోకి రానున్నట్లు కమిషనర్ వెంకటేశ్వరరావు తెలిపారు. ఆటోమ్యుటేషన్ విధానంపై శనివారం ఒంగోలులోని కళాక్షేత్రంలో రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది, కార్పొరేషన్, సచివాలయ సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్తుల రిజిస్ట్రేషన్ సమయంలో, ఆస్తి యజమానిపై పేరు మార్పులకు జరుగుతున్న ఇబ్బందులు, జాప్యం తొలగించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఈ క్రమంలో ఇప్పటికే విజయవాడలో ప్రతిష్టాత్మకంగా ఆటో మ్యుటేషన్ విధానం అమలు చేస్తుండగా, వచ్చిన ఫలితాలతో మొదటగా రాష్ట్రంలోని అన్ని కార్పొరేషన్‌లలో ఈ విధానం ఆగస్టు 1వ తేదీ నుంచి అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. దీంతో ఇకపై ఆస్తులు కొనుగోలు, అమ్మకాలు జరిగినపుడు పన్ను పేరు మార్పుకు కార్పొరేషన్‌కు రావాల్సిన అవసరం లేకుండా రిజిస్ట్రేషన్ సమయంలోనే ఆటోమేటిక్‌గా మారుతుందన్నారు.

ఇంటర్ విద్యలో సంస్కరణలపై అవగాహన

ఒంగోలు విద్య, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : ఇంటర్మీడియెట్ విద్యలో ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి ప్రవేశపెట్టిన సంస్కరణలు, మొదటి సంవత్సరం సిలబస్ మార్పు, అడ్మిషన్ల ఆన్‌లైన్ ప్రక్రియ తదితర అంశాలపై జిల్లాలోని జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్‌కు శనివారం ఒంగోలులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి ఆంజనేయులు, ఆర్‌ఐవో సైమన్ విక్టర్‌లు ప్రిన్సిపాల్స్‌కు దిశానిర్దేశం చేశారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో మొదటి సంవత్సరం విద్యార్థులకు ఎలక్టివ్, అడిషనల్ సబ్జెక్టుల పేరుతో కొత్త కాంబినేషన్లకు అవకాశం ఇచ్చారు. గణితం ఏ,బీ పేపర్లను రెండింటిని కలిపి ఒకే పేపర్‌గా, బాటనీ, జువాలజీ సబ్జెక్టులను కలిపి బయాలాజీగా ప్రవేశపెట్టారు.

ఈ మార్పులకు అనుగుణంగా ప్రశ్నపత్రాల్లో కూడా మార్పులు చేశారు. ఇంటర్ విద్యలో వచ్చిన మార్పులు, సంస్కరణలపై విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. అడ్మిషన్ల ఆన్‌లైన్ ప్రక్రియలో ఎంపిక, అదనపు సబ్జెక్టులను నమోదు చేయడంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని 189 ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ

- జీజీహెచ్‌లో బాధిత విద్యార్థులను పరామర్శించిన మంత్రి డోలా

ఒంగోలు కార్పొరేషన్, జూలై 26 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థుల సంక్షేమం, వసతుల కల్పన, ఆరోగ్యం, చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి తెలిపారు. శనివారం మంత్రి స్వామి ఒంగోలులోని జీజీహెచ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా శింగరాయకొండ బాలుర వసతి గృహంలో ప్రమాదవశాత్తు గాయపడి చికిత్స పొందుతున్న 8వ తరగతి విద్యార్థి ఎస్.ఆంజనేయులును, ఈనెల 21న గిద్దలూరు కళాశాల బాలుర వసతి గృహంలో పాము కాటుకు గురై చికిత్స పొందుతున్న ఇంటర్ విద్యార్థి శివకుమార్‌ను పరామర్శించారు. వీరి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న మంత్రి స్వామి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. వైద్యులు మాట్లాడుతూ ప్రమాదమేమీ లేదని, విద్యార్థులు కోలుకుంటున్నారని వైద్యులు మంత్రికి వివరించారు. అనంతరం మంత్రి స్వామి మీడియాతో మాట్లాడుతూ శింగరాయకొండ, గిద్దలూరు వసతిగృహాల్లో జరిగిన ఘటనలపై అధికారులను అప్రమత్తం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో లక్ష్మీప్రసన్న, డీడీ లక్ష్మానాయక్ పాల్గొన్నారు.

మోటార్‌సైక్లిస్టుకు గాయాలు

మద్దిపాడు, జూలై 26(ఆంధ్రజ్యోతి): మోటార్‌సైకిల్ అదుపుతప్పి యువకునికి గాయాలైన సంఘటన శనివారం గుండ్లాపల్లి ఫ్లైఓవర్ బ్రిడ్జి మీద జరిగింది. ముప్పవరం గ్రామానికి చెందిన పి.శ్రీనివాసరావు మోటార్‌సైకిల్‌పై ఒంగోలు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో కుక్క అడ్డం రావడంతో తప్పించబోయి డివైడర్‌కి ఢీకొట్టాడు. దీంతో ఆయన గాయపడగా ఒంగోలుకు తరలించారు.

ఘనంగా అంకమ్మ కొలుపులు

మద్దిపాడు, జూలై 26(ఆంధ్రజ్యోతి): ఘడియపూడిలోని అంకమ్మతల్లి ఆలయంలో కొలుపులు రజక సంఘం ఆధ్వర్యంలో శనివారం వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అమ్మవారి విగ్రహాన్ని సముద్రస్నానానికి తరలించారు. ఆదివారం ప్రత్యేక పూజలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.

నోబిడ్‌ల నివారణకు సహకరించాలి

ఒంగోలు(రూరల్), జూలై26(ఆంధ్రజ్యోతి): నోబిడ్‌ల నివారణకు రైతులు సహకరించాలని, వ్యాపారులు కొనుగోలు చేసే బేళ్ల మాత్రమే వేలానికి తీసుకురావాలని వేలం నిర్వహణాధికారి జె.తులసి కోరారు. శనివారం ఒంగోలు పొగాకు వేలంకేంద్రం-2లో ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వ్యాపారులు కొనుగోలు చేస్తున్న పొగాకును మాత్రమే వేలానికి తీసుకురావాలన్నారు. బ్రైట్ రకం ఎఫ్1, ఎఫ్2, ఎఫ్3 రకం, గట్టిరకం మాడు బేళ్ల(బ్రౌన్ రకం) ఎఫ్4, ఎఫ్5 రకం, లైట్ గ్రీన్స్(లేతాకుపచ్చలు) మాత్రమే వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారని, ఈ విషయాన్ని రైతులు గమనించాలని కోరారు.

ఎంపీడీవో రవికుమార్ బాధ్యతల స్వీకరణ

నాగులుప్పలపాడు, జూలై 26 (ఆంధ్రజ్యోతి): స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోగా తేళ్ల రవికుమార్ శనివారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. చీమకుర్తి ఎంపీడీవో రాఘవేంద్ర ఇప్పటి వరకు ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మెప్మా రాష్ట్ర కార్యాలయంలో పనిచేస్తున్న తేళ్ల రవికుమార్‌ను ఉన్నతాధికారులు ఇక్కడ ఎంపీడీవోగా నియమించారు. ఈ సందర్భంగా ఆయనను కార్యాలయ సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు.


















ప్రమాణ స్వీకార మహోత్సవ శుభాకాంక్షలు
శ్రీమతి మన్నం రాజేశ్వరిప్రసాద్ గారు
చైర్ పర్సన్, మద్దిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటి
మద్దిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా
నేడు ప్రమాణ స్వీకారం చేయుచున్న
శ్రీమతి మన్నం రాజేశ్వరి ప్రసాద్ గారికి
మా హృదయపూర్వక శుభాకాంక్షలు
గొట్టిపాటి రాఘవరావు
టీడీపీ అధ్యక్షులు, చీమకుర్తి మండలం
శ్రీ బి.యన్. విజయ్‌కుమార్ గారు
శాసనసభ్యులు, సంతనూతలపాడు
పుట్టా బ్రహ్మయ్య
మాజీ మండల పార్టీ అధ్యక్షులు, కె.వి.పాలెం
కూనంనేని లోకేష్ చౌదరి
టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్, చీమకుర్తి మండలం
ఇస్సర్ల ఏడుకొండలు
టీడీపీ ప్రధాన కార్యదర్శి, చీమకుర్తి
వేల్పుల శ్రీనివాసరావు
టీడీపీ మాజీ ప్రధాన కార్యదర్శి, ఎర్రగుడిపాడు
దొడ్డ వెంకటరావు
నీటి సంఘం అధ్యక్షులు చీమకుర్తి-2
సాధు మోహన్‌రావు
సర్పంచ్, గోనుగుంట
బొడ్డు రవిబాబు
సర్పంచ్, మువ్వావారిపాలెం
పులగాల సుబ్బారావు
నీటి సంఘం అధ్యక్షులు ఇలపావులూరు
వెన్నపూస రాజశేఖర్‌రెడ్డి
ఏ.యం.సి డైరెక్టర్, మద్దిపాడు
యానం వెంకటేశ్వర్లు
చీమకుర్తి సొసైటీ డైరెక్టర్
గోగినేని రాజా
మాజీ మండల తెలుగు యువత, చీమకుర్తి
ఒగూరి బుర్రియ్య
మాజీ సర్పంచ్, ఎర్రగుడిపాడు
లగడపాటి రామారావు
గ్రామ పార్టీ అధ్యక్షులు బూదవాడ
కాంట్రగుంట రాఘవేంద్రరావు
యూనిట్ ఇన్‌చార్జి, ఎర్రగుడిపాడు
అన్నమనేని రాఘవయ్య
నీటి సంఘం అధ్యక్షులు పల్లామల్లి
కరిచేటి వెంకటేశ్వరరావు
గ్రామ పార్టీ అధ్యక్షులు పల్లామల్లి
మన్నం శేషయ్య
క్లస్టర్ ఇన్‌చార్జి, చీమకుర్తి(మం)
నెల్లూరి వెంకటేశ్వర్లు
మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు నిప్పట్లపాడు
కూనంనేని శ్రీనివాసరావు
(కె.యస్.ఆర్)
గ్రామ పార్టీ అధ్యక్షులు, బూసరపల్లి
ఎనికపాటి లక్ష్మీనరసయ్య
టీడీపీ సీనియర్ నాయకులు మువ్వావారిపాలెం
చింతపట్ల బ్రహ్మయ్య
టీడీపీ నాయకులు మువ్వావారిపాలెం
అలవలపాటి బ్రహ్మయ్య
క్లస్టర్ కో-కన్వీనర్, చీమకుర్తి
మార్తా రవి
గ్రామ పార్టీ అధ్యక్షులు మర్రిచెట్లపాలెం
జ్యోతి వేణు
గ్రామ పార్టీ అధ్యక్షులు గాడిపర్తివారిపాలెం
గమిని కృష్ణారావు
మాజీ సర్పంచ్ గాడిపర్తివారిపాలెం
గంగినేని సుధాకర్
టీడీపీ నాయకులు గాడిపర్తివారిపాలెం
గాలి వెంకటసుబ్బయ్య
టీడీపీ సీనియర్ నాయకులు చినరావిపాడు
కురుగుంట్ల శ్రీనివాసరెడ్డి
టీడీపీ యువ నాయకులు పి.నాయుడుపాలెం
కూరాకుల సుబ్బారెడ్డి
గ్రామ పార్టీ అధ్యక్షులు పి.నాయుడుపాలెం
గోరంట్ల చెన్నయ్య
మాజీ రైతు సంఘం అధ్యక్షులు చీమకుర్తి
చదరబోయిన వెంకట్రావు
గ్రామ పార్టీ అధ్యక్షులు పిడతలపూడి
కడియాల వెంకట్రావు
సొసైటీ ప్రెసిడెంట్ గుడిపూడివారిపాలెం
వనిపెంట శ్రీనివాసరెడ్డి
గ్రామ పార్టీ అధ్యక్షులు బండ్లమూడి
మనిమేల అంజయ్య
మాజీ సర్పంచ్ ఇలపావులూరు
కాటూరి ఆరుద్ర
గ్రామ పార్టీ అధ్యక్షులు కె.వి.పాలెం
పమిడి హరిబాబు
మాజీ సర్పంచ్ కె.వి.పాలెం
గంగిరెడ్డి నాగిరెడ్డి
టీడీపీ నాయకులు దేవరపాలెం
మువ్వా మాల్యాద్రి
గ్రామ పార్టీ అధ్యక్షులు నిప్పట్లపాడు
మువ్వా మల్లికార్జునరావు
MNR Exports
మువ్వా మహేంద్ర
యూనిట్ ఇన్‌చార్జి నిప్పట్లపాడు
పాలవల్లి శింగారెడ్డి
సర్పంచ్, పిడతలపూడి
గార్రెముచ్చు తిరుపతిస్వామి
టీడీపీ యువనాయకులు పి.నాయుడుపాలెం
బోడిపాగ ఆదిబాబు
టీడీపీ నాయకులు ఇలపావులూరు
బండ్లే కొండలరావు
టీడీపీ నాయకులు గోనుగుంట


ప్రమాణ స్వీకారోత్సవ శుభాకాంక్షలు
మద్దిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేయుచున్న
శ్రీమతి మన్నం రాజేశ్వరిప్రసాద్ గారికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు.
గొల్లపూడి సుబ్బారావు
పట్టణ టీడీపీ మాజీ అధ్యక్షులు చీమకుర్తి
రావిపాటి వెంకటరాంబాబు
పట్టణ టీడీపీ మాజీ అధ్యక్షులు చీమకుర్తి
పూనాటి వెంకటరావు
చైర్మన్ : విశాల సహకార సంఘం చీమకుర్తి
అవనిగడ్డ శేషయ్య(దేవర)
టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి చీమకుర్తి
రామినేని యోగయ్య
మాజీ డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు చీమకుర్తి
కందిమళ్ళ గంగారావు
మాజీ వైస్ చైర్మన్, చీమకుర్తి
సర్రా నాగరాజు
బాపట్ల పార్లమెంట్ బిసి సెల్ కమిటీ కార్యదర్శి
కంకణంపాటి బుజ్జిబాబు
రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి, చీమకుర్తి
అయినీడి సుబ్బారావు
టీడీపీ నాయకులు, చీమకుర్తి
ఈర్ల నారాయణ
యూనిట్ ఇన్‌చార్జి, చీమకుర్తి
మలినేని వెంకటేశ్వర్లు
టీడీపీ నాయకులు, చీమకుర్తి
మన్నం శ్రీనివాసరావు
టీడీపీ నాయకులు, చీమకుర్తి
మేదరమెట్ల సుబ్బారావు
టీడీపీ నాయకులు, చీమకుర్తి
ఆరుద్ర రామారావు
BC సెల్ అధ్యక్షులు, చీమకుర్తి
రావిపాటి శ్రీనివాసరావు
యూనిట్ ఇన్‌చార్జి, చీమకుర్తి
రావిపాటి మోహన్
టీడీపీ నాయకులు, చీమకుర్తి
గొల్లపూడి శ్రీనివాసరావు
TNSF అధ్యక్షులు సంతనూతలపాడు నియోజకవర్గం
దావులూరి శివగంగాధర్
టీడీపీ నాయకులు, చీమకుర్తి
ఉన్నం నాగేశ్వరరావు
టీడీపీ నాయకులు, చీమకుర్తి
ముదిపర్తి రాధాకృష్ణమూర్తి
మాజీ నీటి సంఘం అధ్యక్షులు, పులికొండ
శ్రీమతి మన్నం రాజేశ్వరిప్రసాద్ గారు
చైర్ పర్సన్, మద్దిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటి
శ్రీ బి.యన్. విజయ్‌కుమార్ గారు
శాసనసభ్యులు, సంతనూతలపాడు

బదిలీ టీచర్లకు జీతాలు చెల్లించాలి : యూటీఎఫ్

ఒంగోలు విద్య, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ఉద్యోగోన్నతులు పొందిన, బదిలీ అయిన టీచర్లకు వెంటనే జీతాలు చెల్లించాలని యూటీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. టీచర్ల జీతాలు, ఇతర సమస్యలపై శనివారం సాయంత్రం ఒంగోలులోని విద్యాశాఖ కార్యాలయం ఎదుట యూటీఎఫ్ ఆధ్వర్యంలో టీచర్లు ధర్నా నిర్వహించారు. బదిలీలు, ప్రమోషన్లు ముగిసి రెండు నెలలు గడుస్తున్నా ఇంత వరకు జీతాలు చెల్లించకపోవడంతో టీచర్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులకు బోధనేతనర పనుల నుంచి విముక్తి కలిగించాలని డిమాండ్ చేశారు. బోధనేతర పనులతో అసలు బోధనకు సమయం లేకుండా పోతోందని, దీంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అందువల్ల యాప్‌ల భారం తగ్గించాలని, నివేదికలు మోస్ట్ అర్జెంట్ అంటూ వెంటబడుతుండటంతో టీచర్లు తీవ్ర మానసిక వత్తిడికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు కె.శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌హై, గౌరవాధ్యక్షుడు ఎస్.రవి, సహాధ్యక్షుడు జి.ఉమామహేశ్వరి, ప్రతినిధుల చిన్నస్వామి, సీహెచ్.ప్రభాకర్‌రెడ్డి, డి.వెంకటయ్య, మండల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.



డీఈవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

7న చలో విజయవాడ

ఒంగోలు కలెక్టరేట్, జూలై 26 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వచ్చేనెల 7వ తేదీన చేపట్టిన చలో విజయవాడను విజయవంతం చేయాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు డి.సూరిబాబు కోరారు. ఒంగోలులోని సీఐటీయూ కార్యాలయంలో శనివారం చలో విజయవాడ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక పట్టించుకోవడం లేదన్నారు. 2022 పీఆర్సీ అరియర్స్ చెల్లించాలని, అన్నిరకాల కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం రూ.46వేలుగా నిర్ణయించాలని కోరారు. విజయవాడకు అధికసంఖ్యలో కార్మికులు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షుడు జీవీ.కొండారెడ్డి, ఎం.వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

శిశుగృహంలోని చిన్నారి దత్తత స్వీకరణ


పాపను దత్తత ఇస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఐసీడీఎస్ అధికారులు

ఒంగోలు నగరం, జూలై 26(ఆంధ్ర జ్యోతి): స్త్రీశిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ఒంగోలులోని రామ్‌నగర్‌లో గల శిశు గృహంలో ఏడాది వయస్సున్న చిన్నారిని శనివారం దత్తత ఇచ్చారు. ముంబాయిలో ఉంటున్న దంపతులకు ఈ పాపను కలెక్టర్ తమీమ్ అన్సారియా చేతుల మీదుగా దత్తత ఇచ్చారు. తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఈ దంపతులు ఉద్యోగ రీత్యా ముంబాయిలో స్థిరపడ్డారు. వీరికి పిల్లలు లేకపోవటంతో 2023 సంవత్సరంలో కారా పోర్టల్‌లో దరఖాస్తు చేసుకున్నారు. ప్రాధాన్యత క్రమంలో వీరికి శిశుగృహ నుంచి ఏడాది పాపను దత్తత ఇచ్చారు. కార్యక్రమంలో స్త్రీశిశు సంక్షేమశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ సువర్ణ, జిల్లా బాలల సంరక్షణ అధికారి దినేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

క్విస్‌లో ఘనంగా విజయ్‌దివస్



సుబేదార్ మేజర్ పుష్పరాజ్‌ను సత్కరిస్తున్న నిర్వాహకులు

ఒంగోలు విద్య, జూలై 26 (ఆంధ్రజ్యోతి): ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం కార్గిల్ విజయదివస్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు భారతమాతకు జై అంటూ నినదిస్తూ కళాశాలలో ర్యాలీ నిర్వహించారు. అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సెమినార్‌లో 34వ ఎన్‌సీసీ బెటాలియన్ సుబేదార్ మేజర్ పుష్పరాజ్ కార్గిల్‌యుద్ధం, భారత సైనికుల వీరోచిత పోరాటాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా పుష్పరాజ్‌ను సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల అధినేత నిడమానూరి సూర్య కళ్యాణ్‌చక్రవర్తి, వైస్‌చైర్మన్ డాక్టర్ గాయత్రి, ప్రిన్సిపాల్ వైవీ.హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.







అరుణాచలానికి ప్రత్యేక బస్సు

గిద్దలూరు, జూలై 26 (ఆంధ్రజ్యోతి): గిద్దలూరు ఆర్టీసీ బస్టాండ్ నుంచి అరుణాచలం పుణ్యక్షేత్రానికి ప్రత్యేక బస్సు సర్వీసును ఏర్పాటు చేస్తున్నట్లు డిపో మేనేజర్ చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 3వ తేదీ సాయంత్రం 7గంటలకు గిద్దలూరు నుంచి బయలు దేరే బస్సు అరుణాచలం వెళ్లి గిరిప్రదర్శనకు అవకాశం కల్పిస్తామని, అలాగే గోల్డెన్ టెంపుల్, కాణిపాకంలలో దేవస్థానాల దర్శనం చేసుకుని 5వ తేదీ ఉదయం 10గంటలకు గిద్దలూరు చేరుతుందని తెలిపారు. టికెట్ ధర రూ.2500, వివరాల కోసం 7382888196, 9290647212 నెంబర్లను సంప్రదించి రిజర్వు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

వైభవంగా లక్ష్మీగణపతి హోమం

గిద్దలూరు, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని రేడియో బావి సెంటర్‌లోని నాగమయ్య అభయ గణపతి, సీతల పరమేశ్వరి దేవస్థానంలో శనివారం 9వ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించా రు. లక్ష్మీగణపతి హోమం చేయగా భక్తులు సామూహికంగా హో మంలో పాల్గొన్నారు. భక్తులకు అన్నప్రసాదాన్ని అందచేశారు. కార్యక్రమంలో నవవస్త్ర గణపతి కమిటీ ప్రతినిధులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

మంత్రులు గొట్టిపాటి, ఆనం, డోలా



సభలో మాట్లాడుతున్న మంత్రి రవికుమార్

పెద్దదోర్నాల, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో ప్రజాపాలన సాగుతోందని ఇంటింటికీ వెళ్లి సుపరిపాలనలో తొలిఅడుగు ద్వారా ప్రభుత్వం అమలు చేసిన పథకాలను వివరిస్తూ రానున్న స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. స్థానిక నటరాజ్ కూడలిలో శనివారం ఏర్పాటు చేసిన ఎన్‌టీఆర్ కాంస్య విగ్రహావిష్కరణ అనంతరం సభలో పలువురు రాష్ట్ర మంత్రులు మాట్లాడారు. రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఏమీ చేయలేదని భావించిన ప్రజలు 100కు 90 ఓట్లు కూటమి ప్రభుత్వానికి వేసి అధికారం అప్పగించారని ఈ ప్రాంతం ప్రజలు ఇంకా ఎందుకు పని చేయని పార్టీలకు మద్ధతు ఇస్తున్నారన్నారు. మేలుకోండి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్పండన్నారు. మార్కాపురాన్ని జిల్లాగా ప్రకటించి, వెలిగొండ ప్రాజెక్టు 2026 చివరినాటికి పూర్తి చేస్తామని తెలిపారు. చంద్రబాబు మొదలు పెట్టారు.. ఆయనే ప్రారంభిస్తారని ఉద్ఘాటించారు. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి అందరూ కృషి చేయాలన్నారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతం ప్రజలు అధిక శాతం మంది కులానికి ప్రాధాన్యతనిస్తున్నారని, మారండి మార్పు రావాలి లేక పోతే అభివృద్ధి శూన్యమని, పని చేసేవారికి ఊతమియ్యాలని కోరారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి

గురుకుల పాఠశాల తనిఖీలో మంత్రి స్వామి

మార్కాపురం రూరల్ : విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. మండలంలోని రాయవరం గ్రామం పరిధిలో ఒంగోలు రోడ్డులో జాతీయ రహదారి పక్కన గల అంబేడ్కర్ గురుకుల పాఠశాలను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి కలెక్టర్ తమీమ్ అన్సారియా, సంబంధిత అధికారులతో కలిసి శనివారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సరదాగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. హాస్టల్‌లో భోజనం వడ్డిస్తున్న తీరును, ఉపాధ్యాయులు చదువు చెప్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సమస్య ఉన్నట్లు విద్యార్థులు తన దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. వెంటనే తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భోజనం నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయనవెంట జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అర్జున్‌నాయక్, సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్, తహసీల్దార్ చిరంజీవి, ప్రధానోపాధ్యాయిని ఆశాలత పాల్గొన్నారు.

ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

పుల్లలచెరువు, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చాపలమడుగులోని ఆంజనేయస్వామికి పిడికిటివారిపల్లె గ్రామస్థులు ప్రత్యేక పూజలు చేశారు. శనివారం చాపలమడుగు చెరువులోని ఆంజనేయ స్వామికి ఆకుపూజ, ప్రత్యేక పూజలు చేశారు. సకాలంలో వర్షాలు కురిసి పంటలు పండాలని గ్రామస్థుల ఆధ్వర్యంలో ఎడ్లబండి కట్టి మొక్కులు చెల్లించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.





కంభం రైల్వేస్టేషన్‌లో పనులను పరిశీలిస్తున్న డీఆర్‌ఎం

రైల్వేస్టేషన్‌లో నాసిరకంగా పనులు

డీఆర్‌ఎం ఆగ్రహం

కంభం, జూలై 26 (ఆంధ్రజ్యోతి): కంభం రైల్వేస్టేషన్‌లో జరుగుతున్న పనులపై డివిజనల్ రైల్వే మేనేజర్ సుదేష్ణసేన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అమృత్ భారత్ స్టేషన్ స్కీం కింద కంభం రైల్వేస్టేషన్‌లో రెండేళ్లుగా నత్తనడకగా, నాణ్యత లేకుండా జరుగుతున్నాయి. రైల్వే మేనేజర్ వాటిని పరిశీలించి పనుల నాణ్యత, పురోగతిపై అసంతృప్తి వ్యక్తం చేయడమే కాకుండా పనుల వేగాన్ని పెంచి నాణ్యత విషయంలో ఏమాత్రం రాజీపడవద్దని అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించాలనే లక్ష్యంతో పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. దిగువమెట్ట 2వ లైన్‌ను ఆమె పరిశీలించారు. ఆమె వెంట రైల్వే అధికారులు కె.సైమన్, రమేష్ కుమార్, సూర్యప్రకాశ్, శ్రీనివాస్, రత్నాకర్, భారత్, కమలాకర్, బాబు ఉన్నారు.

గిద్దలూరులో..

గిద్దలూరు : గిద్దలూరు రైల్వేస్టేషన్‌ను గుంటూరు డివిజనల్ రైల్వే మేనేజర్ సుదేష్ణసేన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైల్వేశాఖలోని అన్ని విభాగాల అధికారులతో కలిసి ఆయన గిద్దలూరు రైల్వేస్టేషన్‌కు ప్రత్యేక రైలులో చేరుకుని అమృత్ పథకం కింద జరుగుతున్న పనులను పరిశీలించారు. పనులు మరింత వేగవంతంగా చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. కొన్ని పనుల విషయంలో ఆలస్యాన్ని గుర్తించారు. నిబంధనల మేరకు వేగవంతంగా పనులు చేయాలని, నాణ్యతలో తేడా వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పనులు జరిగే సందర్భంలో రైలు ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని డీఆర్‌ఎం స్థానిక కాంట్రాక్టర్లకు, అధికారులకు సూచించారు.

డాక్టర్ బ్రహ్మం మృతి

గిద్దలూరు, జూలై 26 (ఆంధ్రజ్యోతి): పట్టణవాసులకు సుపరిచితులైన డాక్టర్ జేవీ బ్రహ్మం (76) మృతిచెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. సుమారు 4 దశాబ్దాలలపాటు పట్టణ ప్రజలకు వైద్యసేవలు అందించిన బ్రహ్మం మృతిపట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

బోడపాడు విద్యార్థికి నవోదయలో సీటు

మార్కాపురం రూరల్, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : బోడపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థి కర్రా యజ్ఞధర్‌రెడ్డి జవహర్ నవోదయ స్కూల్ ప్రకాశం-2లో సీటు సాధించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. ఉచితంగా నవోదయకు తర్ఫీదు ఇచ్చిన ఉపాధ్యాయుడు శ్రీనివాసులు మాట్లాడుతూ నవోదయలో మొదటి లిస్ట్‌లో షేక్ షారిక్‌కు, మూడవ వెయిటింగ్ లిస్టులో యజ్ఞధర్‌రెడ్డికి సీటు వచ్చిందన్నారు. నవోదయలో సీటు సాధించిన యజ్ఞధర్‌రెడ్డిని హెచ్‌ఎం, తల్లిదండ్రులు అభినందించారు.

ఆలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

మంత్రిని కోరిన ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

గిద్దలూరు టౌన్, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : దేవదాయశాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అంశాలను మంత్రికి విన్నవించడమే కాకుండా వినతిపత్రాలను అందచేశారు. గిద్దలూరు నియోజకవర్గంలోని దేవాలయాలకు సంబంధించిన డీడీఎన్‌ఎస్ స్కీంను త్వరితగతిన మంజూరు చేయాలని కోరారు. మోక్షగుండంలోని ముక్తేశ్వరస్వామి, నరవలోని లక్ష్మీనరసింహస్వామి, కొమరోలులోని రామాంజనేయ, లక్ష్మీనరసింహస్వామి ఆలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. గురుకుల పాఠశాల నిర్మాణానికి డీఎంఎఫ్ నిధులను వెంటనే విడుదల చేయాలని, సీజీఎఫ్ గ్రాంట్ నుంచి దేవస్థానాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరగా నిధుల విడుదలకు హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ

గిద్దలూరు, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : ప్రకృతి వ్యవసాయంపై 3 రోజులుగా జరిగిన శిక్షణ కార్యక్రమం ముగిసింది. మండలపరిషత్ కార్యాలయంలో జరిగిన ముగింపు సమావేశంలో ఇన్‌చార్జి సహాయ వ్యవసాయ సంచాలకులు షేక్ మహబూబ్‌బాషా మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకున్న విషయాన్ని సిబ్బంది రైతుల వద్దకు వెళ్లి చెప్పాలన్నారు. గ్రామాలలో సహజసిద్ధంగా లభిస్తున్న ఆకులతో కషాయాను ఎలా తయారు చేయాలో రైతులకు వివరించి వాటిని పంటలపై పిచికారి చేయడం వలన పురుగుమందుల ఖర్చు తగ్గుతుందని, పర్యావరణ కాలుష్యం తగ్గుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం సాగైన పంటలను ఈక్రాప్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారులు విజయభాస్కర్‌రెడ్డి, రాజశ్రీ, రఫి, టెక్నికల్ వ్యవసాయాధికారి మెర్సీ పాల్గొన్నారు.

పలకల పరిశ్రమను ఆదుకోవాలని మంత్రికి వినతి

మార్కాపురం, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : అత్యంత వెనుకబడిన మార్కాపురం ప్రాంతంలో వేలాది మంది కార్మికులకు ఉపాధి చూపిన పలకల పరిశ్రమ నేడు దైన్య స్థితిలో ఉందని, పూర్వవైభవానికి చర్యలు చేపట్టాలని బీజేపీ నాయకులు శనివారం మార్కాపురం వచ్చిన కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ అసెంబ్లీ ఇన్‌చార్జి పీవీ కృష్ణారావు మాట్లాడుతూ మార్కాపురం ప్రాంతంలోని వేలాదిమంది కార్మికులకు పలకల పరిశ్రమ ఉపాధి చూపిందన్నారు. పరిశ్రమ ప్రాభావం తగ్గడంతో కార్మికులు ఉపాధి లేక వలసలు పోతున్నారన్నారు. ఇతర పరిశ్రమల పరిస్థితి కూడా అదే విధంగా ఉందన్నారు. సానుకూలంగా స్పందించిన మంత్రి సుభాష్ ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. వినతిపత్రం అందజేసిన వారిలో పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆంజనేయులు, డాక్టర్ కిరణ్, సతీష్, శివప్రసాద్ ఉన్నారు.

శాస్త్రీయ ఆలోచనలతోనే సమాజాభివృద్ధి

గిద్దలూరు, జూలై 26 (ఆంధ్రజ్యోతి): శాస్త్రీయ ఆలోచనలతోనే సమాజం అభివృద్ధి సాధిస్తుందని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి.స్వరూపారెడ్డి అన్నారు. రాజు పారా మెడికల్ కళాశాలలో జరిగిన జేవీవీ మహాసభలో ఆయన ప్రసంగించారు. సైన్స్ అంటే రసాయన పరిశోధనలే కాదన్నారు. మన చుట్టూ ఉన్న అనేక సమస్యలకు సైన్స్‌తోనే పరిష్కారం లభిస్తుందన్నారు. సైన్స్ తగ్గిపోయిన కొద్దీ చాందస భావాలు ప్రబలి హేతువాదం కనుమరుగై మానవత్వం మట్టిపాలు అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. జేవీవీ జిల్లా అధ్యక్షుడు మండ్ల శ్రీనివాసులు మాట్లాడుతూ ఆగస్టు 9, 10న గిద్దలూరులో జిల్లా స్థాయి 18వ మహాసభలు నిర్వహిస్తున్నామని, వాటిని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు డీజీ బ్రహ్మానందరెడ్డి, వెంకటేశ్వర్లు, రాజు, శివశంకర్, విశ్వరూపం పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు ఉచిత బస్సు పాసుల పంపిణీ

రాచర్ల, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : జనసేన పార్టీ మండల అధ్యక్షుడు ఉలాపు శంకర్ నాయుడు మండలంలోని అనుములవీడు గ్రామానికి చెందిన పేద విద్యార్థులకు ఉచిత బస్సు పాసులను శనివారం అందజేశారు. రాచర్ల, అర్ధవీడు మండలాల్లో చదువుకునే పేద విద్యార్థులకు తన సొంత నిధులు రూ.9వేలు వెచ్చించి బస్సు పాసులను ఇప్పించినట్లు శంకర్ నాయుడు తెలిపారు.

పెరటి తోటల పెంపకంపై అవగాహన పెంచాలి

త్రిపురాంతకం, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : రైతులకు పెరటి తోటల పెంపకంపై అవగాహన పెంచాలని ఏడీఏ వెంకటరమణ అన్నారు. రైతు శిక్షణ కేంద్రంలో జరిగిన ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పెరటితోటల పెంపకం గురించి వీఏఏలు రైతులకు వివరించాలని అన్నారు. ఈక్రాప్ నమోదులో తప్పనిసరిగా రైతుల పంటల వివరాలు నమోదు చేయాలన్నారు. మిరప పత్తి పంటల్లో బ్రిక్స్ వ్యాల్యూ గురించి వివరించారు. రెండు, మూడేళ్లపాటు ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు సర్టిఫికెట్లను ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారులు బ్రహ్మయ్య, మధ్దయ్య, రైతు శిక్షణ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏడీఏ వెంకటరమణ

ఉత్తీర్ణత శాతం పెంచాలి

డీఈవో కిరణ్ కుమార్



భోజనాన్ని రుచిచూస్తున్న విద్యాశాఖ అధికారులు

పొదిలి, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలను డీఈవో కిరణ్ కుమార్ శనివారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఏడాది ఉత్తీర్ణత శాతం తక్కువగా ఉందని వచ్చే పరీక్షా ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం పెంచాల్సి అవసరం ఎంతైన ఉపాధ్యాయులపై ఉందని దిశానిర్దేశం చేశారు. ఉపాధ్యాయులు బాధ్యతగా బోధన చేసిన ప్పుడే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోగలరన్నారు. ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. అయినా ఫలితాల్లో వెనుకబడిపోతున్నారని ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మత్తు పదార్థాలపై పోలీసులు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అనంతరం మధ్యా హ్న భోజనాన్ని రుచి చూశారు. కార్యక్రమంలో డిప్యూటీ ఈవో శ్రీనివాసరెడ్డి, ఎంఈవో 2 నాగలక్ష్మి, ప్రధానోపాధ్యాయిని కరీమున్‌బీబీ, సీఆర్పీలు, మహిళా పోలీసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాలలో ఎంఈవో తనిఖీ

కంభం : పార్క్ వీధిలోని ఆదర్శ ప్రాథమిక పాఠశాల, చౌకొసెంటర్ ఉర్దూ పాఠశాల, కృష్ణవేణి ప్రాథమిక పాఠశాల, అం గన్‌వాడీ కేంద్రాలను ఎంఈవో అబ్దుల్‌సత్తార్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పార్కువీధి ఆదర్శ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య, హాజరు, విద్యార్థుల అభ్యసన సామర్థాలు, వర్క్‌బుక్, నోట్ బుక్, మధ్యాహ్న భోజనం తదితర వాటిని పరిశీలించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం అరుణ, ఉపాధ్యాయులు రేష్మా బాను, మార్క్, ఖాశింబాషా, శేఖర్

పత్తి, పండ్ల తోటల సాగుకు ఊతం

ఎర్రగొండపాలెం, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : ఖరీఫ్ సీజన్‌లో బోరు బావుల కింద సాగు చేసిన పత్తి ఇటీవల కురిసిన వర్షాలకు ఏపుగా పెరుగుతోంది. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. జూన్ చివరి వారంలో వర్షాలు కురుస్తాయన్న ఆశతో బోరుబావుల నుంచి వచ్చే కొద్ది పాటి భూగర్భ జలాలతో 4500 హెక్టార్ల విస్తీర్ణంలో పత్తిని సాగు చేశారు. కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు పత్తి పైరు ఏపుగా పెరగడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. వర్షాలకు చీడలు, పీడలు తెగుళ్లు రాకుండా జాగ్రత్తలు పడుతున్నారు. 1225 హెక్టార్ల విస్తీర్ణంలో కంది, 1000 హెక్టార్లలో మిరప, 500 హెక్టార్లలో పొగాకు నాట్లు వేసి సాగు చేస్తున్నారు. చెరువులకు కుంటలకు నీరు రాకపోయినప్పటికీ భూమి పదును ఎక్కడంతో సాగులో ఉన్న పత్తి, పండ్లతోటలకు నీటి తడుల సమస్య ఉండదని రైతులు చెప్తున్నారు.



ఏపుగా పెరుగుతున్న పత్తి

వైపాలెంలో 12.2 మి.మీ వర్షపాతం

ఎర్రగొండపాలెం రూరల్ : తుపాన్ ప్రభావంతో వారం రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. అందులో భాగంగా శుక్రవారం రాత్రి ఎర్రగొండపాలెం మండలం వ్యాప్తంగా మోస్తరు వర్షం కురిసింది. మండలంలో 12.2మిల్లీ మీటర్ల వర్ష పాతం నమోదైనట్లు రెవెన్యూ శాఖ అధికారులు శనివారం తెలిపారు. పంటలు సాగు చేసి వర్షం కోసం ఎదురుచూస్తున్న రైతులకు ఈ వర్షాలు ఎంతో మేలు చేసాయని రైతులు అంటున్నారు. కంది, మిరప సాగులో రైతులు నిమగ్నమైయ్యారు.



కమనీయం చెన్నకేశవుని శాంతి కల్యాణం

మార్కాపురం వన్‌టౌన్, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలో వెలసియున్న శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయంలో శనివారం శాంతి కల్యాణం కమనీయంగా భక్త జన రంజకంగా నిర్వహించారు. ప్రధానర్చకులు శ్రీపతి అప్పనాచార్యులు చెన్నకేశవస్వామి మూలవిరాట్‌కు ఉత్సవమూర్తులకు ప్రత్యేక అభిషేకాలు, అలంకరణ, అర్చణలు నిర్వహించారు. అనంతరం ఆలయ మధ్యరంగ మండపంలో శ్రీదేవిభూదేవి సమేత చెన్నకేశవస్వామి ఉత్సవ మూర్తులను కళ్యాణ సేవలో తీర్చిదిద్దారు. మంగళ వాయిద్యాలు, వేద మంత్రాల నడుమ కళ్యాణ ఘట్టాలు నిర్వహించారు. ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ పి.కేశవరావు, ఈఓ జి.శ్రీనివాసరెడ్డి, ధర్మకర్తలు అన్నదాన సేవా సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ కల్పించారు.



ముసి బ్రిడ్జిపై ఏర్పడిన గుంతలు

వానొస్తే.. అంతే..!

పొదిలి, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : పొదిలి పట్టణంలో చిన్నవానకే ప్రధాన రహదారులు గుంతలుగా మారుతున్నాయి. మట్టిరోడ్డుకు, తారు రోడ్డుకు తేడా లేకుండా కొన్ని ప్రదేశాల్లో గుంటలు పడి ప్రమాదాలకు దారితీస్తున్నాయి. చిన్నవర్షం కురిసినా కొన్ని వీధుల్లో రహదారులు నీటితో నిండి ప్రజలు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వీధుల పరిస్థితి అట్టుంచితే ప్రధాన రహదారుల ఒంగోలు - నంద్యాల రహదారిలో మూసి నది బ్రిడ్జిపైన, మార్కాపురం అడ్డరోడ్డు సమీపంలో, పాత పోస్టాఫీస్ వద్ద పరిస్థితి దారుణంగా ఉంది. దీంతో వాహనదారుల అవస్థలు పడుతున్నారు. వైసీపీ పాలనలో రహదారులను పట్టించుకోక దారుణంగా తయారయ్యాయి. ప్రజా ప్రభుత్వం రాగానే చాల వరకు రోడ్లు వేసినప్పటికీ కొన్నిచోట్ల మిగిలి పోయాయి. వెంటనే నిధులు కేటాయించి రహదారులను బాగు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఆర్‌అండ్‌బీ రహదారులలో అధికారులు ప్రమాద హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేయలేదు. దీనివలన తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా పూర్తి స్థాయిలో రహదారుల మరమ్మతులు చేసి ప్రమాదాలను నివారించాలని వాహన చోదకులు కోరుతున్నారు.



ఆంజనేయస్వామి గుడి సమీప రోడ్డుపై నిలిచిన నీరు

పీ-4 సర్వేను సక్రమంగా చేయాలి



మాట్లాడుతన్న ఎంపీడీవో శోభన్‌బాబు

పొదిలి, 26 (ఆంధ్రజ్యోతి) : పీ-4 సర్వేను సక్రమంగా చేయాలని ఎంపీడీవో గుత్తా శోభన్‌బాబు అన్నారు. శనివారం మండలంలోని ఉప్పలపాడు సచివాలయంలో సర్పంచ్ గుంటూరి ఏసోబు అధ్యక్షతన జరిగిన పీ-4 గ్రామ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామంలో కనీస అవసరాలు తీర్చుకోలేని నిరుపేద కుటుంబాలను గుర్తించాలని గుర్తించి అర్హుల జాబితాలోకి తీసుకురావాలని సంబంధిత సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. గుర్తించిన వారిని దత్తత తీసుకుంటారన్నారు. పీ4 నిర్వహణలో సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యం వహించవద్దని చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యూ శేషగిరి, టీడీపి నాయకులు కల్లూరి సోమయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఐద్వా మహాసభను జయప్రదం చేయాలి



మాట్లాడుతున్న ఐద్వా జిల్లా కార్యదర్శి రమాదేవి

మార్కాపురం వన్‌టౌన్, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలో ఆగస్టు 6న జరిగే ఐద్వా మార్కాపురం పట్టణ ఐద్వా మహాసభను జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా కార్యదర్శి కె.రమాదేవి పిలుపునిచ్చారు. స్థానిక ఐద్వా కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. మహిళపై నిత్యం జరుగుతున్న హింస, అత్యాచారాలకు వ్యతిరేకంగా చేపట్టబోయే ఆందోళన కార్యక్రమాలను మహాసభలో రూపొందిస్తామన్నారు. మద్యం నిత్యావసర వస్తువుగా ప్రభుత్వాలు మార్చటం సిగ్గు చేటన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రభుత్వాలు బలహీనం చేస్తున్నాయన్నారు. మహాసభలో మహిళా సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ నిర్ణయిస్తామన్నారు. ఈ సమావేశంలో ఐద్వా నాయకురాళ్లు సహనా, సారా, బుజ్జమ్మ, మార్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

సైనికులను ఆదర్శంగా తీసుకోవాలి

మార్కాపురం వన్‌టౌన్, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : దేశాన్ని కాపడడానికి సైనికులు చేస్తున్న త్యాగాలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని కమలా విద్యా సంస్థల చైర్మన్ పెనుగొండ పవన్‌కుమార్ అన్నారు.కమలా కాన్సెప్ట్ స్కూల్లో శనివారం ప్రిన్సిపాల్ పుల్లయ్య ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దేశ భక్తి, జాతీయ సమైఖ్యత అవసరం అన్నారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన విజయ్ దివస్ ఆకారం ఎంతో ఆకట్టుకుంది. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విజయ్ దివస్ ఆకారంలో కమలా స్కూల్ విద్యార్థులు

ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

దర్శి, జూలై 26(ఆంధ్రజ్యోతి): తేలప్రోలు చారిట్రబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో దర్శిలో శనివారం ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం నిర్వహించారు. ట్రస్టు నిర్వాహకులు మంచినేని శ్రీనివాసరావు సారథ్యంలో కేరళ ఆయుర్వేద వైద్యశాల వైద్యులు డాక్టర్ పి.హరిబాబు, డాక్టర్ పి.మల్లికార్జునరావు, డాక్టర్ ఎం.జోషిరాజేష్‌లు రోగులకు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. వంద మంది రోగులు వైద్య పరీక్షలు చేయించుకున్నట్టు నిర్వాహకులు తెలిపారు.

ఘనంగా సత్యదేవుని జయంతి

పామూరు, జూలై 26(ఆంధ్రజ్యోతి): స్థానిక నెల్లూరు రోడ్డులోగల శ్రీరమాసమేత వీరవెంకట సత్యనారాయణస్వామి జయంతి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా పంచతీర్థ కలశాలతో అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సత్యదేవుని సేవాసమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ ఫలాలు

పామూరు, జూలై 26(ఆంధ్రజ్యోతి): అర్హులందరికీ అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని టీడీపీ నాయకుడు షేక్ షంషూర్ అన్నారు. శనివారం పట్టణంలోని బూత్ నెంబర్ 266లో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. అలాగే, 272 బూత్ పరిధిలో షేక్ చిన్న హజరత్ ఆధ్వర్యంలో, 278 బూత్ పరిధిలో నీరుకట్టు నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు అందజేశారు.

విద్యపై దృష్టి సారించాలి

పామూరు, జూలై 26(ఆంధ్రజ్యోతి): విద్యపై శ్రద్ధపెట్టి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఎస్‌ఐ టి.కిశోర్‌బాబు అన్నారు. శనివారం మండలంలోని బొట్లగూడూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. చేడు సావాసాలు, వ్యసనాలకు ఆకర్షితులు కావొద్దన్నారు. గుడ్‌టచ్, బ్యాడ్ టచ్‌లపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం బోడ వెంకటేశ్వర్లు అనే ఉపాధ్యాయుడు జెరాక్స్ మిషన్‌ను ఎస్‌ఐ చేతులమీదుగా పాఠశాలకు బహూకరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బాలకృష్ణయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆటపాటలతో విద్యాబోధన

పామూరు, జూలై 26(ఆంధ్రజ్యోతి): ఆటపాటల ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రాథమిక విద్య బోధించాలని సూపర్‌వైజర్ ఎంపీఎస్ పార్వతి సూచించారు. శనివారం మండలంలోని దొడ్డవెంకటపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రీస్కూల్ విద్యతో పాటు పోషకాహారాన్ని పిల్లలకు అందజేస్తారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చల్లా రత్తమ్మ, ఉపాధ్యాయురాలు నారాయణమ్మ, కార్యకర్తలు ఫణికుమారి, రజియాబేగం, మల్లేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు భూములు పంపిణీ చేయాలి

పీసీపల్లి, జూలై 26(ఆంధ్రజ్యోతి): పేదలకు భూములు పంపిణీ చేయాలని వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు డిమాండ్ చేశారు. శనివారం పీసీపల్లిలో జరిగిన వ్యవసాయ కార్మికసంఘం మండల మహాసభలో ఆయన మాట్లాడారు. మండలంలో అనర్హుల చేతిలో భూములు ఉన్నాయన్నారు. ప్రభుత్వ భూములు కూడా అన్యాక్రాంతమ య్యాయన్నారు. ఈ భూములన్నీ పేదలకు దక్కేవరకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బడుగు వెంకటేశ్వర్లు, మహేష్, జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.

మురుగుకాల్వల్లో చెత్తాచెదారం తొలగింపు

పామూరు, జూలై 26(ఆంధ్రజ్యోతి): పామూరులో ప్రధాన రోడ్డుకు ఇరువైపులా ఉన్న మురుగు కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో యంత్రాలతో తొలగిస్తున్నారు. పంచాయతీ సిబ్బంది పర్యవేక్షణలో కార్మికులు మురుగును తొలగిస్తున్నారు. పామూరును చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు అందరు సహకరించాలని కార్యదర్శి జీవీ అరవిందారెడ్డి కోరారు.

న్యాయం చేయాలని బాధితుల వేడుకోలు

పామూరు, జూలై 26(ఆంధ్రజ్యోతి): తాము కొన్న ప్లాట్లు దేవస్థాన భూములని, ఖాళీ చేయాలని ఆశాఖ అధికారులు పేర్కొంటున్నారని బాధితులు తెలిపారు. తమకు న్యాయం చేయాలని టీడీపీ మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లుకు శనివారం వినతిపత్రం అందజేశారు. పట్టణంలోని విరువూరు రోడ్డులోగల శ్రీవల్లీ భుజంగేశ్వరస్వామి దేవస్థానానికి చెందిన సర్వేనెంబర్ 256/2లో 29.33 ఎకరాల మాన్యం భూమి ఉండగా, ఇది పలువురి చేతులు మారింది. కొందరు ఆభూమిలో వెంచర్లు వేశారు. ప్లాటు రూ.2లక్షలు వంతున పేదలు కొనుగోలు చేశారు. కొందరు ఇళ్లు కూడా నిర్మించుకున్నారు. శుక్రవారం దేవదాయ శాఖ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ పానకాలరావు, ఈవో నరసింహబాబు ఆధ్వర్యంలో దేవస్థాన భూముల్లో చిల్లచెట్లను తొలగించారు. ప్లాట్లు కొన్నవారిని ఖాళీ చేయాలని తెలిపారు. ప్లాట్లు దారులు వద్ద ఉన్న డాక్యుమెంట్లు చూపించగా, అవి నకిలీవని అధికారులు తెలపడంతో బాధితులు అయోమయానికి గురయ్యారు. తమకు తెలియక ప్లాట్లు కొనుగోలు చేశామని, న్యాయం చేయాలని కోరుతూ టీడీపీ నాయకులకు మొరపెట్టుకొన్నారు.

వినియోగంలోకి చెత్తసంపద కేంద్రం

» మరమ్మతులు చేయించిన అధికారులు

» ఎరువు తయారీకి సిద్ధం

తాళ్లూరు, జూలై 26(ఆంధ్రజ్యోతి): చెత్త సంపద కేంద్రాలు వినియోగంలోకి వస్తున్నాయి. గత టీడీపీ ప్రభుత్వంలో గ్రామపంచాయతీలకు ఆదాయ వనరు సమకూర్చేందుకు చెత్త సంపద తయారీ కేంద్రాలు ఏర్పాటుచేశారు. ఆతర్వాత వైసీపీ ప్రభుత్వంలో వీటి గురించి పట్టించుకోలేదు. ఫలితంగా, నిరుపయోగంగా మారాయి. ప్రస్తుత కూటమి ప్రభుత్వం వినియోగం లోకి తెచ్చేందుకు మరమ్మతులు చేయిస్తుంది.

2018లో అప్పటి టీడీపీ ప్రభుత్వం దాదాపు రూ.4 లక్షలు వెచ్చించి తాళ్లూరులో చెత్త సంపద తయారు కేంద్రాన్ని ఏర్పాటుచేసింది. నిర్మాణం పూర్తయిన తరు వాత వైసీపీ ప్రభుత్వం వినియోగించలేదు. దీంతో తాళ్లూరులోని చెత్తసంపద తయారీ కేంద్రం నామరూ పాల్లేకుండా పోయింది. సంపద తయారీ కేంద్రంపై కప్పు, బొంగులను అపహరించుకెళ్లారు. దీంతో గత ఏడేళ్లుగా నిరుపయోగంగా ఉంది. పారిశుధ్య కార్మికులు



చెత్త సంపద తయారీకి సిద్ధంగాఉన్న కేంద్రం

గ్రామంలో సేకరించిన చెత్తను తయారీ కేంద్రం వద్ద వేస్తున్నారు. ఏడేళ్లుగా చెత్తా చెదారం వేస్తుండటంతో రాసులుగా, చిన్నపాటి కొండలుగా ఏర్పడి ప్రమాదక రంగా మారింది. కూటమి ప్రభుత్వం చెత్త సంపద తయారీ కేంద్రాలపై దృష్టి సారించింది. గ్రామపంచా యతీలకు ఆదాయ వనరుగా ఉపయోగపడేలా మర మ్మతులు జరిపి వినియోగంలోకి తీసుకురావాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఉన్నతాధికారుల ఆదేశా నుసారం ఎంపీడీవో డి.హనుమంతరా వు, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఐవీ రమణారెడ్డి గ్రామంలోని చెత్తసంపద తయారీ కేంద్రాన్ని వినియోగంలోకి తెచ్చేందుకు చర్యలు చేపట్టారు. నిరుప యోగంగా ఉన్న కేంద్రం పైకప్పునకు రేకులు ఏర్పాటుచేశారు. వర్మీ కంపోస్టు ఎరువు తయారీకి తొట్లలో మట్టి తో లించారు. చెత్త సంపద తయారీ కేంద్రం వద్ద బోరు వసతి కల్పించారు.

గత వైసీపీ ప్రభుత్వంలో నామ రూపాల్లేకుండాపోయిన చెత్తసంపద తయారీ కేంద్రాన్ని కూటమి పాలనలో గ్రామకార్యదర్శి రమణారెడ్డి దాదాపు రూ.లక్షా 50వేలు నిధులు సమ కూర్చి మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసు కువచ్చారు. కూటమి ప్రభుత్వంలో గ్రామపంచాయతీ లకు ఆదాయాన్ని ఇచ్చేవిధంగా చెత్త సంపద తయారీ కేంద్రాలను వినియోగంలోకి తెస్తుండటంతో గ్రామాల్లో మౌలిక వసతులు సమకూరుతాయని పలువురు అభి ప్రాయపడుతున్నారు.

ప్లాస్టిక్ కవర్లను వినియోగించవద్దు!

» మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి

కనిగిరి, జూలై 26(ఆంధ్రజ్యోతి): ప్లాస్టిక్ కవర్లను వినియోగించవద్దని మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని వివిధ దుకా ణాల వద్ద గుడ్డ సంచులనే వాడాలని తెలియజేసే పోస్టర్‌లను అంటించి ప్రచారం నిర్వహించారు. ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ చిరువ్యాపారి నుంచి పెద్దషాపులవరకు ప్లాస్టిక్ కవర్‌లను వినియోగదారు లకు ఇస్తుండటంతో వీటి వినియోగం మరింత పెరిగి పోతుందన్నారు. దీంతో పర్యావరణానికి ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందన్నారు. పారేసిన ప్లాస్టిక్ కవ ర్లు కాలువల్లో పేరుకుపోయి మురుగునీరు సక్రమంగా ప్రవహించటం లేదన్నారు. ఫలితంగా, దోమలు ప్రబలి ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. ప్రజలు అర్థం చేసుకుని ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు సహ



మాంసం దుకాణం వద్ద అంటించిన పోస్టర్‌లు



చెరువు వద్ద ఫాగింగ్ చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

కరించాలని కోరారు. బాక్సులుగాని, గుడ్డ సంచులను గాని వెంటతెచ్చుకుని మాంసాన్ని తీసుకువెళ్తే రూ.10 తగ్గింపు అంటూ దుకాణాల వద్ద పోస్టర్లు అంటించారు. ప్రజల్లో చైతన్యం కోసం ఆదివారం ఉదయం ఐదు గంటల నుంచి పట్టణంలో ప్రచారం నిర్వహిస్తున్నట్టు కమిషనర్ తెలిపారు. అలాగే, పట్టణంలోని చెరువు వద్ద, తీగెలగొంది, డిపో సమీపంలో, సాగర్ ట్యాంకు వద్ద బ్లీచింగ్, ఫాగింగ్ చేయించారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పా ల్గొన్నారు.

శిథిలావస్థలో పశువైద్యశాల

» నిధులు మంజూరైనా నిర్మాణానికి నోచుకోని వైనం

» అద్దె భవనంలో నిర్వహణ

» వసతులులేక ఇబ్బందులు పడుతున్న పశుపోషకులు

సీఎస్‌పురం(పామూరు), జూలై 26(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన సీఎస్‌పురంలో పశువైద్యశాల శిథి లావస్థకు చేరింది. చాలీచాలని అద్దె భవనంలో నిర్వ హిస్తుండగా సిబ్బంది, పశుపోషకులు ఇబ్బందులు



అద్దె భవనంలో నడుస్తున్న పశువైద్యశాల

పడుతున్నారు. పామూరు, సీఎస్‌పు రం మండలాలకు సంబంధించి సీ ఎస్‌పురంలోని పశువైద్యశాలను 2017లో అప్పటి టీడీపీ ప్రభుత్వం ఏరియా పశువైద్యశాలగా అప్‌గ్రేడ్ చేసింది. వైద్యశాల నిర్మాణానికి ప్ర భుత్వం నిధులు కూడా మంజూరు చేసింది. శిథిలావస్థలో ఉన్న భవనం ప్రాంగణలో పది సెంట్ల స్థలం ఉంది. ఇక్కడ భవనం నిర్మాణానికి పనులు దక్కించుకొన్న కాంట్రాక్టర్ పునాదుల గుంతలు తీశారు. రాజకీయ కారణా లతో కాంట్రాక్టర్ నిర్మాణం మొదలు పెట్టకుండానే అర్ధాంతరంగా పనులు వదిలివేసి వెళ్లిపోయారు. ఆతర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం పట్టించు కోలేదు. దీంతో రెండు మండలాలకు చెందిన పశుపో షకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



సీఎస్‌పురంలో శిథిలావస్థలో ఉన్న పశువైద్యశాల

పశుసంవర్థకశాఖ లెక్కలప్రకారం సీఎస్‌పురం మండలంలో 2,600 ఆవులు, 17 వేలు గేదెలు, 61వేలు గొర్రెలు, 18 వేలు మేకలు ఉన్నాయి. పామూరు మం డలంలో ఆరు వందల ఆవులు, 20వేలు గేదెలు, 70 వేలు గొర్రెలు, 21వేలు మేకలు ఉన్నాయి. వీటి వైద్యాని కి పామూరుతో పాటు రేగిచెట్లపల్లిలో పశువైద్య కేం ద్రం ఏర్పాటుచేశారు. డాక్టర్, సిబ్బంది లేక గత ఐదు సంవత్సరాలుగా రేగిచెట్లపల్లిలో కేంద్రం మూతపడింది. అలాగే, సీఎస్‌పురం మండలకేంద్రంతోపాటు డీజీపేట, అంబవరం గ్రామాల్లో పశువైద్య శాలలు ఉన్నాయి. సీఎస్‌పురంతో పాటు కనిగిరి, పొదిలి, దర్శిలో ఏరియ పశువైద్యశాలలు ఏర్పాటుచేశారు.

సీఎస్‌పురం మినహా మిగిలినచోట్ల భవన నిర్మాణా లు పూర్తయి పశుపోషకులు వైద్యసేవలు అందుతు న్నాయి. సీఎస్‌పురంలో మాత్రం పునాదులలోనే నిలిచి పోయింది. గత ఐదు సంవత్సరాల నుంచి చాలీచా లని అద్దె భవనంలో నిర్వహిస్తున్నారు. దీంతో అధికారులు, సిబ్బంది తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఇప్పటి కైనా పాలకులు స్పందించి ఏరియా పశువైద్యశాల నిర్మాణ పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకొని త మ ఇబ్బందులను తొలగించాలని పశుపోషకులు కో రుతున్నారు.

సైనికుల త్యాగాలు చిరస్మరణీయం

» మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మావతి

» ఘనంగా కార్గిల్ విజయ్ దివస్

కనిగిరి, జూలై 26(ఆంధ్రజ్యోతి): భారత సైనికుల త్యాగాలు చిరస్మరణీ యమని మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ డా క్టర్ పద్మావతి అన్నారు. పట్టణ సమీపం లోని గార్లపేట రోడ్డులోని మోడల్‌స్కూల్‌లో శనివారం కార్గిల్ విజయ్‌దివస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్గిల్ యుద్ధంలో భారత సైనికులు చూపిన వీరత్వం, త్యాగం భారతదేశ చరిత్రలో చిరస్మరణీయ ఘట్టమన్నారు. నేటి పౌరులు వారి త్యాగాలను, దేశభక్తిని అలవర్చుకోవాలన్నారు. దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన వీర సైనికుల త్యాగాలకు గుర్తుగా ప్రతిఏటా జూలై 26న జరిగే కార్గిల్ విజయ్ దివస్ యొక్క ప్రాముఖ్యతను భావితరాలకు చెప్పాల



జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేస్తున్న విద్యార్థులు

న్నారు. ఎంతోమంది భారత సైనికులు కార్గిల్ యుద్ధం లో ప్రాణాలను తృణప్రాయంగా దేశం కోసం త్యాగం చేశారన్నారు. కార్గిల్ యుద్ధ నేపథ్యం, యుద్ధానికి దారి తీసిన సంఘటనలు, పాకిస్తాన్ భారతదేశంపై చేసిన కుట్రపూరిత ఘటనలను విద్యార్థులకు వివరించారు.

1999లో జరిగిన కార్గిల్ యుద్ధంలో పాకిస్తాన్ ఆక్ర మణ దళాలను, సైనిక దళాలను ఎదుర్కొని మట్టుబెట్టి పాకిస్తాన్ యుద్ధ స్థావరంపై భారతదేశ జయకేతనాన్ని ఎగురవేసి మన సైనికులు సత్తా చాటారని ప్రిన్సిపాల్ పద్మావతి పేర్కొన్నారు. అలాం టి విజయాన్ని ప్రతి పౌరుడు తెలుసుకోవాలన్నారు. వారి త్యాగాలకు గుర్తుగా వారి కుటుంబసభ్యులెవరైనా తారస పడినప్పుడు ఎంతో గౌరవించా లన్నారు. సెల్యూట్ చేసి వారి త్యాగాలు వృథాకావన్న విష యాన్ని తెలియజేయాలన్నా రు. ఆ కుటుంబాలకు నేటి పౌరులు, భావిపౌరులు అండ గా నిలబడాలని పిలుపునిచ్చా రు. అనంతరం స్కూల్ ప్రాంగణంలో జాతీయజెండాను ఆవిష్కరించి వందనం చేశారు. ఈసందర్భంగా విద్యార్థులు చేసిన వందేమాతర గీతం, భారత్‌మాతాకి జై నినాదాలు స్కూలు ప్రాంగణంలో మారుమ్రోగాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమణయ్య, హరికృష్ణ, సతీష్, కిషోర్, రఫీ, స్రవంతి, జ్యోతి, మధుమతి, రవి, పాల్, రత్నరాజు, జిలాని, రుక్సాన, రమేష్, జాన్, సురేష్, రాజకుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

త్వరితగతిన పెండింగ్ కేసులను పరిష్కరించాలి

» సీఐ వై.రామారావు

ముండ్లమూరు, జూలై 26(ఆంధ్రజ్యోతి): మండలం లో పెండింగ్ ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరిం చాలని సీఐ వై.రామారావు అన్నారు. ప్రతిరోజు వాహ నాలు తనిఖీచేసి రహదారుల ప్రమాదాలు నివారిం చాలన్నారు. ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు శనివారం సాయంత్రం స్థానిక పోలీసు స్టేషన్‌ను సందర్శించారు. ఈఏడాది నమోదైన కేసుల సంబం ధించిన రికార్డులను పరిశీలించారు.

ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించాలన్నారు. వాహనాలను నిత్యం తనిఖీ చేయటంవల్ల ప్రమా దాలను తగ్గించవచ్చునని చెప్పారు. వాహన చోదకులు డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ పత్రాలు కలిగి ఉండేవిధంగా అవగాహన కల్పించాలన్నారు. రాత్రుళ్లు గ్రామాలను సందర్శించి గస్తీలను నిర్వహించాలన్నారు. కొత్త వ్యక్తులు గ్రామాల్లో సంచరిస్తుంటే వెంటనే వారిని అదుపులోకి తీసుకోవాలన్నారు. ప్రధానంగా దేవాలయాలు, బ్యాంకుల వద్ద ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. ప్రధాన రహదారులపై మూలమలుపులు, రహదారికి ఇరువైపులా ఉన్న చిల్లచెట్లను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మండలంలో రౌడీషీటర్ల కదలికలపై దృష్టి సారిం చాలన్నారు.

కార్యక్రమంలో ఎస్‌ఐ కె.కమలాకర్, ఏఎస్‌ఐ పీవీ హనుమంతరావు, రైటర్ వెంకటేశ్వర్లు,



రికార్డులను పరిశీలిస్తున్న సీఐ రామారావు

సిబ్బంది మహేష్, మరియబాబు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వరరావు

పేదరిక నిర్మూలనే లక్ష్యం

తాళ్లూరు, జూలై 26(ఆంధ్రజ్యోతి): పేదరిక నిర్మూలనే పీ-4 లక్ష్యమని మండల ప్రత్యేకాధికారి, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎం.వెంకటేశ్వరరావు అన్నా రు. మండలంలోని శివరాంపురం, తాళ్లూరు-1, మల్కాపురం సచివాలయా లవద్ద స్వర్ణాంధ్ర 2047 ప్లాన్‌లో భాగంగా పేదరిక నిర్మూలనకు పీ-4(ప్ర భుత్వ- ప్రైవేట్- ప్రజల -భాగస్వామం) బంగారు కుటుంబాలపై శనివారం గ్రామసభ నిర్వహించారు. ప్రత్యేకాధికారి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పీ-4లో ఎంపికయిన లబ్ధిదారుల బంగారు కుటుంబం కోసం ఆర్థిక స్థితి మంతులు తమవంతు సహకారం అందించాలన్నారు. పీ-4 కుటుంబాలను దత్తత తీసుకున్నవారు వారికి ప్రభుత్వపరంగా అందాల్సిన అన్నిసంక్షేమ పథకాలను వర్తించేలా చూడాలన్నారు. తద్వార బంగారు కుటుంబాలుగా వృద్ధి చెందెందేందుకు సహాయ సహకారాలు అందించాలన్నారు. మండ లంలో 1720 కుటుంబాలను పీ-4 కింద గుర్తించినట్టు చెప్పారు. మండలం లోని పలుగ్రామాల్లో పీ-4 సర్వేలో తప్పులు దొర్లినట్టు గుర్తించినట్టు చె ప్పారు. సర్వే సిబ్బంది అనర్హులను ఎంపిక చేసినట్టు గుర్తించామన్నారు. మ రలా ఆజాబితాను క్షుణ్ణంగా పరిశీలన చేయించి అనర్హులను జాబితానుంచి తొలగించి అర్హులను గుర్తించే చర్యలు చేపట్టినట్టు చెప్పారు. కార్యక్రమంలో ఎంఈవో-2 ఎల్.సుధాకర్‌రావు, ఏపీఎం దేవరాజ్, సర్పంచ్ కె.శ్రీదేవిరామ య్య, టీడీపీ నాయకులు ఐ.శ్రీనివాసరెడ్డి, జి.వేణుబాబు, పంచాయతీ కార్య దర్శులు ఐవీ రమణరెడ్డి, షహనాజ్ బేగం, తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన రమణారావు

తాళ్లూరు, జూలై 26(ఆంధ్రజ్యోతి): తాళ్లూరు తహసీల్దార్‌గా బీవీ రమణారావు శనివారం బా. ధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న కె. సంజీవరావు గతనెల 30న పదవీ విరమణచేశా రు. ఆయన స్థానంలో పామూరులో పనిచేసిన రమణారావును తాళ్లూరు తహసీల్దార్‌గా నియ మిస్తూ కలెక్టర్ తమీమ్ అన్సారియా శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు ముండ్ల మూరు తహసీల్దార్ ఎల్.లక్ష్మీనారాయణ ఇన్ చార్జ్‌గా వ్యవహరించారు. రెగ్యులర్ తహసీల్దార్‌గా ఉత్తర్వులు అందుకున్న రమణారావు బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా రమణారావు మాట్లాడు తూ ప్రాధాన్యతాక్రమంలో సమస్యలను పరిష్కరిస్తామన్నారు. రెవెన్యూ సం బంధ సమస్యలు ఉన్న ప్రజలు కార్యాలయానికి వచ్చి పనులు చేయించుకో వాలన్నారు. కార్యాలయ సిబ్బంది తహసీల్దార్‌కు బొకే అందజేసి అభినంద నలు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఫణీంద్ర, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, సుజాత, వీఆర్వోలు, తదితరులు ఉన్నారు. అలాగే, టీడీపీ నాయకులు మానం రమేష్‌బాబు, బి.ఓబుల్‌రెడ్డి, పిన్నిక రమేష్ బాబు, రామకోటయ్యలు తహసీల్దార్‌ను కలిసి అభినందించారు.



బీవీ రమణారావు

ఫసల్ బీమా గడువును పొడిగించాలి

కనిగిరి, జూలై 26(ఆంధ్రజ్యోతి): ఫసల్ బీమా గడువును సెప్టెంబరు 30వ తేది వరకు పొడిగించాలని సీపీఎం జిల్లా నాయకుడు పీవీ శేషయ్య శనివారం ఒక ప్రకటనలో కోరారు. జూలై 31 నాటికి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద రైతులు ఇన్సూరెన్స్ పీమియం చెల్లించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని గడువు విధించినట్లు పేర్కొన్నారు. ఇప్పటికీ తగిన వర్షాలు లేక రైతులు పంట సాగుకు సిద్ధం కాలేదన్నారు. దీంతో గడువును సెప్టెంబరు నెలాఖరు వరకు పొడిగిస్తే రైతులకు మేలు చేకూరుతుందన్నారు.

సచివాలయంలో ఆధార్ సెంటర్ ఏర్పాటు



ఆధార్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న మున్సిపల్ కమిషనర్, చైర్మన్

కనిగిరి, జూలై 26(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 16వ వార్డులో ఉన్న 10వ సచివాలయంలో ఆధార్ సెంటర్‌ను ప్రారంభించారు. శనివారం ఈ సెంటర్ ను మున్సిపల్ చైర్మన్ గఫార్, కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా చైర్మన్ గఫార్ మాట్లాడుతూ పట్టణ ప్రజలకు త్వరతిగతిన సేవలు అందాలనే ఉద్దేశంతో ఆధార్ సెంటర్‌ను ఏర్పాటుచేసినట్టు చెప్పారు. ఈఅవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఆధార్ కోసం పడు తున్న ఇబ్బందులను గమనించి అదనంగా మరో సెంటర్‌ను ఏర్పాటుచేసి నట్టు చెప్పారు. ఆధార్ కోసం వచ్చే ప్రజలను ఇబ్బందులకు గురి చేయ కుండా ఆధార్ నమోదుకు అవసరమైన పత్రాలను వారికి అర్థమయ్యేరీతిలో సిబ్బంది అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు తమ్మినేని శ్రీనివాసులురెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి, మాణిక్యరావు, కౌన్సిలర్‌లు దేవకి రాజీవ్, పులి శ్రీను, మనోజ్, సచివాలయ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.


రైతు సంక్షేమమే ధ్యేయం



పసుపుగల్లు సొసైటీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన పందుగుల శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్లు నాగినేని నాగేశ్వరరావు, ఏరేసు వెంకటేశ్వరరెడ్డి

ముండ్లమూరు, జూలై 26(ఆంధ్రజ్యోతి): రైతుల సంక్షేమమే ధ్యేయంగా పసుపుగల్లు సొసైటీని అభివృద్ధి పథంలో నడిపించేందుకు శాయశక్తులా కృషి చేస్తానని అధ్యక్షుడు పందుగుల శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం స్థా నిక సొసైటీ కార్యాలయంలో అధ్యక్షుడిగా ఆయన బాధ్యతలు స్వీకరించారు. డైరెక్టర్లుగా నాగినేని నాగేశ్వరరావు, ఏసురే వెంకటేశ్వరరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి విడుదలైన ఎరువులను రైతులకు అందజేస్తామన్నారు. అర్హత ఉన్న ప్రతి రైతుకు రుణాలు అందజేస్తామని చెప్పారు. రైతులకు ఎరువులు, విత్తనా లను సకాలంలో అందజేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. తన కు పదవి రావటానికి కారకులైన టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ లలిత్‌సాగర్ నమ్మకాన్ని వమ్ము చేయమన్నారు.

కార్యక్రమంలో ముండ్లమూరు పీడీసీసీ బ్యాంక్ మేనేజర్ అద్దంకి వీర రాఘవులు, సూపర్ వైజర్ శ్రీనివాసరావు, సీఈవో కేవీవీ నరసయ్య, మాజీ జడ్పీటీసీ వరగాని పౌలు, మాజీ సర్పంచ్ ఇందూరి పిచ్చిరెడ్డి, వేముల స ర్పంచ్ గజ్జల సుబ్బారెడ్డి, చింతల రాజారెడ్డి, పందుల శ్రీనివాసరెడ్డి, జిల్లెల మూడి చౌదరి తదితరులు పాల్గొన్నారు.



జంట హత్యల కేసు నరసరావుపేటకు బదిలీ

దర్యాప్తులో జాప్యంతో పోలీసు అధికారుల నిర్ణయం

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

బెంగళూరు రియల్టర్లు వీరాస్వామిరెడ్డి, ప్రశాంత్‌రెడ్డిల హత్య కేసుకు సంబంధించిన దర్యాప్తులో జాప్యంతో పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. బాపట్ల, పల్నాడు జిల్లాల సరిహద్దుల్లో ఈ నెల 23న జరిగిన ఈ ఘటన దర్యాప్తులో భాగంగా అనేక సాంకేతిక అంశాలు పోలీసులకు ప్రతిబంధకంగా మారాయి. సంతమాగులూరు మండలం పాతమాగులూరులో మృతదేహాలు లభ్యం కావడంతో హత్యకేసు ఇక్కడ నమోదు చేశారు. కిడ్నాప్ కేసు నరసరావుపేట వన్‌టౌన్ పోలీస్ స్టేషన్లో నమోదైంది. హత్య కేసు ఒక చోట, కిడ్నాప్ కేసు మరోచోట ఉండడంతో నిర్ణయాలు తీసుకోవడంలో జాప్యం జరుగుతుందని అధికారులు తేల్చారు. ఈ క్రమంలో ఈ కేసు దర్యాప్తు మొత్తం ఓ చోట జరిగితేనే మేలనే అభిప్రాయానికి ఇరు జిల్లాల పోలీసు అధికారులు వచ్చారు. ఇందులో భాగంగానే సంతమాగులూరు పోలీస్‌స్టేషన్‌లో నమోదైన హత్య కేసును నరసరావుపేటకు బదిలీ చేసినట్లు సమాచారం. కేసు మూలాలు బాపట్ల జిల్లా పరిధిలో కూడా ఉన్నందున దర్యాప్తులో భాగంగా ఇక్కడి పోలీసుల సహకారం అవసరం.

ఎంఈవోలు ఏరి?



12 మండలాల్లో ఖాళీ

బాపట్ల జిల్లాలో ఏళ్ల తరబడి ఇన్‌చార్జిలతోనే పాఠశాలల పర్యవేక్షణ సాగుతోంది. ప్రభుత్వం మారి ఏడాది దాటినా జిల్లాలో ఎంఈవోల కొరత వెంటాడుతూనే ఉంది. జిల్లాలో 25 మండలాలు ఉండగా ఎంఈవో-1కి సంబంధించి 15, ఎంఈవో-2కి సంబంధించి 23 మంది మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. మొత్తం 50 మంది ఉండాల్సి ఉండగా 38 మాత్రమే రెగ్యులర్ విధుల్లో ఉన్నారు. దీంతో జిల్లాలో 12 మండలాల్లో ఇన్‌చార్జిలే దిక్కయ్యారు. డిప్యూటీ డీఈవోలుగా విధులు నిర్వహిస్తున్న ఇద్దరూ కూడా ఇన్‌చార్జి విధులు నిర్వహిస్తున్నారు.



- జిల్లాలో భారీగా పోస్టులు ఖాళీ
- అటకెక్కుతున్న పాఠశాలల పర్యవేక్షణ
- 57 మండలాలకు 31 మండలాల్లో ఇన్‌చార్జిలే దిక్కు
- కొన్ని మండలాల్లో ప్రధానోపాధ్యాయులపై అదనపు భారం
- ప్రకాశం జిల్లా హెచ్‌ఎంకూ పల్నాడులో పాఠశాలల బాధ్యత
- ఉద్యోగోన్నతులతో భర్తీకి అవకాశం ఉన్నా పట్టించుకోని అధికారులు

బాపట్ల, జూలై 26 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల హాజరు, బోధనా తీరు, విద్యార్థుల అడ్మిషన్లు, వారి హాజరు, మధ్యాహ్న భోజన పథకం అమలు, మౌలిక వసతులను మండల స్థాయిలో మం డల విద్యాశాఖాధికారులు(ఎంఈవోలు) నిత్యం పర్యవేక్షిస్తూ ఉండాలి. ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో వసతులు, అనుమతుల బాధ్యత ఎంఈవోలదే. అయితే జిల్లాలో పలు మండలాల్లో పెద్దసంఖ్యలో పాఠశాలలు ఉన్నా.. వాటిని పర్యవేక్షించాల్సిన ఎంఈవోలు లేరు. ఎంఈవోల కొరత కారణంగా పాఠశాలల పర్యవేక్షణ అటకెక్కుతోంది. మండలానికి ఎంఈవో-1, ఎంఈవో-2 ఉండాలని గత ప్రభుత్వం నిర్ణయించింది. ఇద్దరిలో ఒకరు అకడమిక్ పర్యవేక్షణ చేపడితే, మరొకరు అడ్మినిస్ట్రేషన్ చూసుకోవాలి. అయితే అందుకు అనుగుణంగా నియామకాలు చేపట్టలేదు. కూటమి ప్రభుత్వంలోనూ అదే కొనసాగుతుండటంతో పర్యవేక్షణ కష్టంగా మారింది. జిల్లా వ్యాప్తంగా భారీగా ఎంఈవో పోస్టులు ఖాళీగా ఉన్నా భర్తీపై విద్యాశాఖ ఉన్నతాధికారులు, ప్రభుత్వం పట్టించు కోవడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాలో 57 మండలాలు ఉండగా దాదాపు 31 మండలాల్లో పూర్తిస్థాయి ఎంఈవోలు లేరు. దీంతో ఆయా మండలాల్లో పాఠశాలల పరి రక్షణ సక్రమంగా జరగడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన (మిగతా 6వ పేజీలో)

పట్టుబడుతున్నా యథేచ్ఛగా ప్లాస్టిక్ విక్రయాలు

1 ఒకే దుకాణంలో 5 టన్నుల కవర్లు స్వాధీనం 1 ఇప్పటికే నాలుగు సార్లు పట్టుబడిన వ్యాపారి



ఒకేషాపులో భారీఎత్తున దొరికిన సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ కవర్‌లను పరిశీలిస్తున్న మున్సిపల్ డీఈ కృష్ణారెడ్డి

బాపట్ల, జూలై 26 (ఆంధ్రజ్యోతి): పర్యావరణానికి హానికరమైన సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ విక్రయం, వినియోగం వద్దని అధికారులు చేస్తున్న హెచ్చరికలను ఎవరూ ఆలకించడంలేదు. కేసులు, జరిమానాల అంటున్నా కొందరు వ్యాపారులు యథేచ్ఛగా ప్లాస్టిక్ కవర్లను విక్రయిస్తున్నారు. పట్టణ నడిబొడ్డున పోస్టాఫీస్ ఎదురుగా జీబీసీ రోడ్డులో శ్రీలక్ష్మీ వేంకటేశ్వర ట్రేడర్స్‌లో ప్లాస్టిక్ కవర్ల విక్రయాలు యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. ఇప్పటికే ఈ దుకాణంపై నాలుగుసార్లు దాడులు నిర్వహించి జరిమాన విధించినా విక్రయాలు జరుపుతూనే ఉన్నారు. అధికారుల హెచ్చరికలను ఖాతరు చేయడంలేదు. పైగా ఇటీవల శానిటరి ఇన్‌స్పెక్టర్ సి.హెచ్.కరుణ తనిఖీ సమయంలో ఆ వ్యాపారి భయపెట్టాలని చూశారు. అయినా అతడిపై అధికారులు చర్యలు తీసుకోలేదు. ఇదే అవకాశంగా ఆ వ్యాపారి మరింతగా రెచ్చిపోతూ విక్రయాలు చేస్తున్నాడనేందుకు నిదర్శనంగా శనివారం అదే దుకాణంలో 5టన్నుల 650 కిలోల సింగిల్‌యూజ్ ప్లాస్టిక్‌ను అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ ప్లాస్టిక్‌ను కమిషనర్ జి.రఘునాథరెడ్డి, డీఈ కృష్ణారెడ్డి, శానిటరి ఇన్‌స్పెక్టర్లు సి.హెచ్.కరుణ, సయ్యద్ నజీర్ పరిశీలించారు. నిల్వలు ఉన్న దుకాణాలను సీజ్ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని కమిషనర్ హెచ్చరించారు.

మడ అడవులతో తీరప్రాంతాల రక్షణ

పది రకాల మొక్కలు నాటిన అడిషనల్ పీసీసీఎఫ్

బాపట్ల, జూలై 26 (ఆంధ్రజ్యోతి): తుఫాన్లు, సునామీలు, వరదల ముప్పుతో పాటు తీరప్రాంతాలను మడ అడవులు రక్షిస్తాయని అడిషనల్ పీసీసీఎఫ్ చలపతిరావు తెలిపారు. ప్రపంచ మడ అడవుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సూర్యలంక సముద్ర తీరంలో శనివారం 10 రకాల మడ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 74 కిలోమీటర్ల సముద్ర తీరంలో 50 వేల మొక్కలు నాటేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. మడ అడవులను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. జిల్లా అటవీశాఖాధికారి వినోద్‌కుమార్ మాట్లాడుతూ మత్స్యసంపద పెరగడానికి, తీర ప్రాంత కోతను నివారించడానికి, నీటి నాణ్యతను మెరుగు పర్చడానికి మడ అడవులు ఎంతగానో దోహదపడతాయన్నారు. తెల్లమడ, నల్లమడ, చిన్నపొన్న, పెద్దపొన్న, గదర వంటి మొక్కలను పెంచనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రేంజ్ ఆఫీసర్లు రమణారావు, జీవన్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ వై.బాలకృష్ణ, రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ బి.ఎస్.నారాయణభట్లు, ఐటీసీ ప్రతినిధి కోట గౌరినాయుడు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో కలిసి మొక్కలు నాటుతున్న అడిషనల్ పీసీసీఎఫ్ చలపతిరావు



నిండుకుండలా సాగర్

- జలాశయానికి భారీగా వరద
- 582 అడుగులకు చేరిన నీటి మట్టం
- రెండు రోజుల్లో తెరుచుకోనున్న క్రస్ట్ గేట్లు
- పులిచింతలలో గంటగంటకూ పెరుగుతోన్న నీరు



(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

కృష్ణానదీ పరివాహక ప్రాంతంలో భారీ వర్షాలతో కృష్ణమ్మ పోటెత్తి ప్రవహిస్తోంది. శ్రీశైలం నుంచి వరద కొనసాగు తుండటంతో నాగార్జున సాగర్ జలాశయం నిండు కుండలా మారింది. 1.20 లక్షల కూసెక్కుల వరద సాగర్‌కు వచ్చి చేరుతోంది. దీంతో డ్యాం నీటి మట్టం శనివారం 582 అడు గులకు చేరింది. సాగర్ నుంచి విద్యుత్ ఉత్పత్తి చేస్తూ 26,040 క్యూసెక్కులు విడు దల చేస్తున్నారు. దీంతో పులిచింతల జలాశయం దిశగా కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. పులిచింతలలోనూ నీటి మట్టం గంటగంటకు పెరుగుతోంది. సాగర్ నీటి మట్టం 585 అడుగులకు చేరిన వెంటనే డ్యాం క్రస్ట్ గేట్లు తెరిచేందుకు జలవనరుల శాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. సాగర్‌లో 312.05 టీఎంసీలకు ప్రస్తుతం 285 టీఎంసీల నీటి మట్టం ఉంది. కుడి, ఎడమ కాల్వలకు నీటిని విడు దల చేస్తున్నారు. సాగర్ నుంచి మొత్తంగా 32,638 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

పుష్కలంగా సాగునీరు..

పల్నాడు జిల్లాలో 5.71 లక్షల ఎకరాలు, గుం టూరు 95 వేలఎకరాలు, బాపట్ల 1.88 లక్షల ఎకరాలు, ప్రకాశం జిల్లాలో 2.60 లక్షల ఎకరాలకు సాగు నీరు పుష్కలంగా సరఫరా కానున్నది. సాగర్‌కు కృష్ణమ్మ పోటెత్తుతుం డటంతో సాగునీటి చింత తీరింది. సాగర్ జలాశయంతో పాటు పులిచింతల, ప్రకాశం బ్యారేజీల్లో నీటి మట్టాలు గణనీయంగా పెరుగుతున్నాయి. దీంతో ఈ ఏడాది సాగుకు కొరత లేకుండా పుష్కలంగా నీరు సరఫరా కానున్నది. దీంతో ఆయకట్టులో రైతులు ఆనందోత్సాహాలు వ్యక్తం చేస్తున్నారు. వరి సాగు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. నీటి వనరులు ఉన్న ప్రాంతాల్లో గతం లోనే రైతులు వరినారుమళ్లను విస్తృతంగా సాగు చేశారు. ప్రస్తుతం కుడి కాల్వ నుంచి నీరు విడుదల చేస్తుండటంతో ఆయా ప్రాంతాల్లో వరి నాట్లు ప్రారంభం కానున్నాయి.

దొంగలు దొరికారు..

- రూ.10లక్షల ఆభరణాలు స్వాధీనం

కర్లపాలెం, జూలై 26 (ఆంధ్రజ్యోతి): దమ్మనవారిపాలెంలో జరిగిన దొంగతనం కేసులో ముగ్గురు దొంగలను పోలీసులు అదుపులోకి తీసకున్నారు. వారి నుంచి రూ.10లక్షల విలువైన బంగారు, ఇతర ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. డీఎస్పీ జి.రామాంజనేయులు శనివారం వివరాలను విలేకరుల సమావేశం నిర్వహించి, వెల్లడించారు. దమ్మనవారిపాలేనికి చెందిన ఆర్‌ఎంపీ పిట్ల పెద వెంకటరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి పాండిచ్చేరిలోని కుమార్తె ఇంటికి ఈ నెల 17న వెళ్లారు. 21న అతని ఇంటిలో చోరీ జరిగింది. సోదరుడి ద్వారా విషయం తలుసుకున్న వెంకటరెడ్డి కర్లపాలెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్సై రవీంద్ర సాంకేతిక ఆధారాలతో.. పాత నేరస్తులు తెనాలిలోని నందివెలుగుకు చెందిన పులి సురేష్, రాజమండ్రికి చెందిన జనదివ్య శేఖర్, మరుప్రోలువారిపాలేనికి చెందిన మరుప్రోలు నాగేంద్రరెడ్డి, రాజమండ్రికి చెందిన లంకా హర్షవర్ధన్‌ని దొంగతనం చేసినట్లు గుర్తించారు. వీరిలో పులి సురేష్ పరారీలో ఉండగా.. మిగిలిన ముగ్గురినీ బాపట్ల వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వీరి ఇంకా నుంచి రూ.6 లక్షల విలువ చేసే సొత్తు స్వాధీనం చేసుకోవాల్సి ఉందన్నారు. నిందితులను కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించినట్లు తెలిపారు. కేసు ఛేదనలో చొరవ చూపించిన డీఎస్పీ రామాంజనేయులు, సీఐ హరికృష్ణ, ఎస్సై రవీంద్రను ఎస్పీ తుషార్ డూడి ప్రత్యేకంగా అభినందించారు.

సైనికుల కుటుంబాలను గౌరవించుకోవాలి

- మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తాండ్ర
- బాపట్లలో ఘనంగా కార్గిల్ విజయ్‌దివాస్

బాపట్ల, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : దేశం కోసం ప్రాణాలు అర్పించిన సైనికుల కుటుంబ సభ్యులను గౌరవించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు అన్నారు. కార్గిల్ విజయ్‌దివాస్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని శనివారం పురవీధులలో మాజీ సైనికులతో కలిసి ఆయన ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ సర్కిల్‌కు చేరుకొని కార్గిల్ యుద్ధంలో దేశం కోసం ప్రాణాలర్పించిన చందోలు గ్రామానికి చెందిన మహ్మద్ హాజీబాషా, నిజాంపట్నం గ్రామానికి చెందిన మస్తాన్ వలి పటాలకు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ బాపట్ల జిల్లా కేంద్రంలో వార్‌మెమోరియల్‌కు, మాజీ సైనికుల కార్యాలయం కోసం కొంత భూమిని కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ అధ్యక్షుడు పుట్టా ఆదిశేషారెడ్డి, ఉపాధ్యక్షుడు సీహెచ్ వెంకటకృష్ణారావు, ప్రధాన కార్యదర్శి షేక్ మొహిద్దీన్, జాయింట్ సెక్రటరి పీతా సారధి, కోశాధికారి పువ్వాడ యలమంద, జిల్లా అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బాలా శివారెడ్డి, కోశాధికారి షేక్ నిజాముద్దీన్, రాష్ట్ర కమిటీ సభ్యులు సుంకర శేషగిరిరావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొండమూది బంగారుబాబు, బీజేపీ నాయకులు బి.బాబునాగేంద్ర, కరీముల్లా, తిలక్, నారాయణ, పేరిరెడ్డి, బిఎస్‌పి జిల్లా అధ్యక్షులు డాక్టర్ గుదే రాజారావు, మాజీ సైనికులు తిరుపతిరావు, దుర్గారావు, బాలనారాయణ, అంజనేయులు, రాధాకృష్ణమూర్తి, డి.వెంకటేశ్వర్లు, రుక్మధరావు, వెంకటకృష్ణారెడ్డి, నరసింహారావు, శ్రీనివాసరావు, బసివిరెడ్డి, ప్రసాద్, గిరి, రామాంజనేయులు పాల్గొన్నారు.



కార్గిల్ వీరులకు నివాళులు అర్పిస్తూ ర్యాలీ నిర్వహిస్తున్న తాండ్ర సాంబశివరావు, సభ్యులు

సైనికులను సన్మానించుకోవటం బాధ్యత : కొండమూది

బాపట్ల, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : దేశ రక్షణ కోసం శత్రువుల తూటాలను సైతం లెక్క చేయకుండా ప్రాణాలను తృణప్రాయంగా అర్పిస్తూ భారతీయులుగా రక్షణగా నిలుస్తున్న సైనికులను సన్మానించుకోవటం మన బాధ్యత అని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు కొండమూది బంగారుబాబు అన్నారు. బాపట్ల జిల్లా బీజేపీ కార్యాలయంలో శనివారం కార్గిల్ విజయ్‌దివాస్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని మాజీ సైనికులకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి బంగారుబాబు అధ్యక్షత వహించి మాట్లాడుతూ సైనికులను గౌరవించటంలో బీజేపీ ముందుంటుందన్నారు. అనంతరం మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్రఅధ్యక్షులు తాండ్ర సాంబశివరావును, ఇతర సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణాధ్యక్షులు బ్రహ్మాండం బాలనారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు మామిడి రమేష్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్రా వెంకట రామకృష్ణ, కె.వెంకటేశ్వర్లు, సీహెచ్ వెంకటకృష్ణారావు, షేక్ మొహిద్దీన్, పీటా సారధి, పువ్వాడ యలమంద తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాల నిర్మూలనపై అవగాహన అవసరం

- జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు



సమావేశంలో మాట్లాడుతున్న ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ జి.వెంకటేశ్వర్లు

పిట్టలవానిపాలెం, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : మత్తు పదార్థాల నిర్మూలనపై ప్రజలు, విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని బాపట్ల జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ జి.వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని ఖాజీపాలెం కేవీకేవీఆర్ అండ్ ఎంకేఆర్ డిగ్రీ కళాశాల సమావేశపు హాలులో శనివారం మత్తు పదార్థాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమానికి డిగ్రీ కళాశాల పాలకవర్గం అధ్యక్షులు డాక్టర్ మంతెన నరసరాజు అధ్యక్షత ఉపన్యాసం చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్, వివిధ మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమశాఖాధికారిణి జె.రాజాదెబోరా, జిల్లా విద్యాశాఖ కార్యాలయ సాంకేతిక అధికారి ఎండీ సాధిక్, జిల్లా మానసిక ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ సందీప్, సైకాలజిస్ట్ పి.శ్రీమన్నారాయణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డ్రగ్స్‌మత్తు పదార్థాలపై విద్యార్థులు, ప్రజలతో ప్రతిజ్ఞ గావించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యక్షుడు మంతెన శివరామరాజు, కళాశాల జాయింట్ సెక్రటరి మంతెన కృష్ణంరాజు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.శివప్రసాద్, కళాశాల అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

167ఏ బైపాస్ భూ సేకరణపై
రైతులతో జేసీ చర్చలు

నరసరావుపేట, జూలై 26 (ఆంధ్రజ్యోతి): ఓడరేవు - పొందుగల 167ఏ జాతీయ రహదారి నరసరావుపేట బైపాస్‌కు భూ సేకరణపై రైతులతో శనివారం కలెక్టరేట్‌లో జేసీ సూరజ్ ధనుంజయ్, హైవే అథార్టీ అధికారులు చర్చలు జరిపారు. బైపాస్.. జరిలం శీర్షికతో ఆంధ్రజ్యోతిలో వెలువడిన కథనంపై స్పందించిన అధికారులు సబంధిత గ్రామాల రైతుల ప్రతినిధులతో నష్టపరిహారం అంశంపై చర్చించారు. నరసరావుపేట పట్టణం పరిధిలో ఉన్న వ్యవసాయ భూమికి రిజిస్ట్రేషన్ విలువపై రెండు రెట్లు, జొన్నలగడ్డ, కేసానుపల్లి, రావిపాడు, గుంటగార్లపాడు గ్రామాల పరిధిలో బైపాస్ నిర్మాణానికి 279.16 ఎకరాల భూమి సేకరించాల్సి ఉంది. భూములకు రిజిస్ట్రేషన్ విలువపై రెండున్నర రెట్లు పరిహారం చెల్లిస్తామని రెవెన్యూ అధికారులు బాధితులకు తెలిపారు. జొన్నలగడ్డ ప్రాంతంలో ప్రధాన రహదారి వెంట ఉన్న ఇళ్ల స్థలాలకు గజం రూ.19 వేలు, లోపల ఉన్న ఇళ్ల స్థలాలకు రూ.16 వేలు, ఎకరాకు సుమారు రూ.1.75 కోట్లు చెల్లిస్తే భూములు ఇచ్చేందుకు అభ్యంతరం లేదని రైతుల ప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు.

శ్రీసోమేశ్వరస్వామి దేవాలయ
పునర్నిర్మాణ పనులు పూర్తి చేస్తాం

- ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ

బాపట్ల, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలో చారిత్రక ప్రసిద్ధిగాంచిన శ్రీసోమేశ్వరస్వామి దేవాలయ పునర్నిర్మాణ పనులు నిలిచిపోవటాన్ని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ శనివారం కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించారు. నిర్మాణ పనులు నిలిచిపోవటానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే ప్రభుత్వం, దాతల సహకారంతో ఆలయ నిర్మాణ పనులు తిరిగి చేపట్టి పూర్తి చేస్తామని చెప్పారు. త్వరితగతిన పూర్తి చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నామన్నారు. భక్తులు తమవంతు విరాళం అందజేసి పునర్నిర్మాణ పనులలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, న్యాయవాది కళ్యం హరినాధరెడ్డి, చాపల సుబ్రహ్మణ్యం, కొటికం సుబ్బారావు, గురుస్వామి, బూర్లె రామసుబ్బారావు, ఆలపర్తి శ్రీనివాసరావు, పాపినేని ప్రసాద్, ఈవో డి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



నిలిచిన దేవాలయ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ

శాసన సభ, మండలి కమిటీల్లో..
బాపట్ల ప్రజాప్రతినిధి

- పర్యావరణ పరిరక్షణ కమిటీలో వేగేశన నరేంద్ర వర్మ

బాపట్ల, జూలై 26 (ఆంధ్రజ్యోతి): ఆం ధ్రప్రదేశ్ శాసన మండలి, శాసనసభ కమిటీల్లో ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలకు సముచిత స్థానం లభించింది. శాస నమండలి సభా నియమాల కమిటీలో ఎమ్మెల్సీలు డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, మురుగుడు హను మంతరావు, తెలుగు భాష, సంస్కృతి అభివృ ద్ధిపై కమిటీలో చంద్రగిరి ఏసురత్నం, టి.కల్పలత, అర్జీల కమిటీలో ఆలపాటి రాజేంద్రప్రసాదు, నైతిక విలువల కమిటీలో మురుగుడు హనుమంతరావు, ప్రభు త్వ హామీల కమిటీలో ఆలపాటి రాజేంద్రప్ర సాదు, లేఖ్ల అప్పిరెడ్డిని నియమిస్తూ సెక్రెటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్యదేవర ఉత్తర్వులు జారీ చేశారు.

- శాసనసభ అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ కమిటీకి చైర్మన్‌గా గుంటూ రు తూర్పు ఎమ్మెల్యే ఎండీ నసీర్ అహ్మద్‌ని నియమించారు. ఇదే కమిటీలో సభ్యుడిగా చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు నియమితులయ్యారు. వెనకబడిన వర్గాల సంక్షేమ కమిటీలో నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు, సదుపాయా ల కమిటీలో గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం నియామకం పొందారు. వన్యప్రాణులు, పర్యావ రణ పరిర క్షణ కమిటీలో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ రాజు, మహిళ, శిశు సంక్షేమం, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ కమిటీలో పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి, ఎమ్మెల్సీ టి.కల్పలత, అనుగత చట్ట నిర్మాణ కమిటీలో సత్తెనపల్లి, పొన్నూరు ఎమ్మెల్యేలు కన్నా లక్ష్మీనారాయణ, ధూళిపాళ్ల నరేంద్రకుమార్ నియమితులయ్యారు.



ప్రగడ కోటయ్య చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య, చైర్మన్ సాంబశివరావు

చేనేతల ఆరాధ్య దైవం ప్రగడ కోటయ్య

● జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే కొండయ్య

చీరాల, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : చేనేత కార్మికుల ఆరాధ్య దైవం ప్రజాబంధు ప్రగడ కోటయ్య అని ఎమ్మెల్యే కొండయ్య అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయం ప్రాంగణంలో చైర్మన్ సాంబశివరావుతో కలిసి కోటయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కమిషనర్ అబ్దుల్ రషీద్, డీఈ రఘురామ్, టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పలు సంఘాల ఆధ్వర్యంలో

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా, సామాన్యుల్లో సైతం రాజకీయ చైతన్యం నింపిన మహనీయుడు ప్రగడ కోటయ్య అని పలు సంఘాల నేతలు అన్నారు. శనివారం పట్టణంలో ప్రజాబంధు ప్రగడకోటయ్య యూత్ వాలంటరీ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చీరాల్లో కోటయ్య జ్ఞాపకాలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో పలు రాజకీయ పార్టీల నేతలు. ప్రజాసంఘాలు, కోటయ్య అభిమానులు, చేనేత నాయకులు పాల్గొన్నారు.



ప్రతిభామూర్తులకు నివాళులర్పిస్తున్న సభ్యులు

విలక్షణ నటుడు శరత్‌బాబు

అద్దంకిటౌన్, జూలై 26(ఆంధ్రజ్యోతి): నటనకు నిజమైన చిరునామా, విలక్షణ నటుడు శరత్‌బాబు అని ఉపన్యాసికులు కొల్లా భువనేశ్వరి అన్నారు. శనివారం సాయంత్రం స్థానిక చిన్ని శాంతయ్య, పిచ్చమ్మ సేవా సదన్‌లో రిటైర్డ్ ఆర్టీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అద్దంకి ఆధ్వర్యంలో ప్రతిభామూర్తుల సభ ఆర్‌వీ రాఘవరావు అధ్యక్షతన జరిగింది. 250కిపైగా సినిమాల్లో నటించిన విలక్షణమైన నటుడు శరత్‌బాబు అని కొనియాడారు. ముందుగా ప్రతిభామూర్తుల చిత్రపటాలకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు కోటయ్య, త్రిమూర్తులు, అన్నమనేని వెంకట్రావు, దేవపాలన తదితరులు పాల్గొన్నారు.



పంగులూరు ఉన్నత పాఠశాలలో ప్రమాణస్వీకారం చేస్తున్న తరగతి లీడర్లుగా ఎంపికయిన విద్యార్థులు

ఎన్నికల ప్రక్రియపై విద్యార్థులకు అవగాహన

పంగులూరు, జూలై 26(ఆంధ్రజ్యోతి):పంగులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నో బ్యాగ్ డే సందర్భంగా ప్రజాస్వామ్యం, ఎన్నికల నిర్వహణ ప్రక్రియపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.సాధారణ ఎన్నికల నిర్వహణ ప్రక్రియను తరగతి లీడర్ల ఎంపిక ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. నోటిఫికేషన్, పోటీచేసే అభ్యర్థుల నామినేషన్లు, బ్యాలెట్ రూపకల్పన, ఓటింగ్ ప్రక్రియ, కౌంటింగ్, గెలుపొందిన వారితో ప్రమాణస్వీకార కార్యక్రమం వంటివి చేపట్టారు. పాఠశాల హెచ్ఎం సోమేపల్లి శ్రీనివాసరావు, పాఠశాల ఉపాధ్యాయులు సంయుక్తంగా ఈ కార్యక్రమం నిర్వహించారు.

కర్మకాండల కోసం షెడ్ నిర్మాణం

: పంగులూరులో కర్మకాండల కోసం గ్రామ ఊరచెరువు సమీపంలో దాతల సహకారంతో షెడ్ నిర్మాణం చేపట్టారు. నిధులు సమకూర్చిన విశ్రాంత ప్రొఫ్సర్ రమేష్ దంపతులు శనివారం ఈషెడ్‌ను ప్రారంభించారు.కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు షేక్ కాలేషావలి, ప్రతినిధులు వీరరాఘవయ్య, గుర్రం ఆంజనేయులు, పోలిశెట్టి సీతారామయ్య, కరణం హనుమంతరావు, ప్రసాద్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అబ్దుల్ కలాం వర్ధంతి

ఈపూరుపాలెం(చీరాల), జూలై 26 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని ఈపూరుపాలెం బాలుర ఉన్నత పాఠశాలలో మాజీ రాష్ట్రపతి ఏపీజె అబ్దుల్ కలాం వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. డీఆర్‌డీవో పూర్వ శాస్త్రవేత్త అందె మురళీ వరప్రసాద్, ప్రధానోపాధ్యాయులు అవ్వారు వెంకట సుబ్బారావు, ఉగాది పురస్కార గ్రహీత వడలి రాధాకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మండల విద్యాశాఖ అధికారిగా రమాదేవి బాధ్యతలు

చీరాల మండల విద్యాశాఖ ఎంఈవో 1గా టి. రమాదేవి శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఎఫ్ఏసీగా సుబ్రహ్మణ్యేశ్వరరావు విధులు నిర్వహించారు. పలువురు కార్యాలయ సిబ్బంది ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

బ్రాహ్మణ నిత్య అన్నదాన సత్రానికి విరాళం

అద్దంకిటౌన్, జూలై 26(ఆంధ్రజ్యోతి): సింగరకొండలోని బ్రాహ్మణ నిత్య అన్నదాన సత్రానికి శుక్రవారం పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి భార్య శైలజ పుట్టిన రోజు సందర్భంగా 5,500 రూపాయలు విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సత్రం అధ్యక్షుడు ఆదిపూడి మోహనరావు, కోశాధికారి దేనువకొండ సుబ్బారావు, రామకృష్ణ, సత్యనారాయణ తదితరులు దాతలను సత్కరించారు.

గర్భిణులకు పౌష్టికాహారం అందజేత

అద్దంకిటౌన్, జూలై 26(ఆంధ్రజ్యోతి): రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో శనివారం అద్దంకిలోని గాజులపాలెం యూపీహెచ్‌సీలో మెటర్నల్ అండ్ చైల్డ్ హెల్త్ ప్రోగ్రాంలో భాగంగా గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. రోటరీ డిస్ట్రిక్ కేబినెట్ సభ్యులు చిన్ని మురళీకృష్ణ ఆర్థిక సహకారంతో పౌష్టికాహారం అందజేశామని క్లబ్ అధ్యక్షుడు బాచిన శివధర పూర్ణచంద్రరావు తెలిపారు. అలాగే స్థానిక రోటరీ కార్యాలయంలో శనివారం సాయంత్రం రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్ విజయోత్సవం సందర్భంగా ఆ రోజు మరణించిన సైనికులకు నివాళులర్పించారు.

'నిలువు దోపిడీ'కి చెక్!

పొగాకు వేలం కేంద్రాల్లో నిలిచిన అక్రమ వసూళ్లు

కొండపిలో కొనుగోళ్లను పరిశీలించిన బోర్డు కార్యదర్శి, ఆర్ఎం

రైతులు, వ్యాపారులతో వేర్వేరుగా సమావేశం

తమ పొట్టకొడుతున్నారని కర్షకుల ఆవేదన

కట్టడి చేస్తామని అధికారుల హామీ

'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందన

కొండపి, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : పొగాకు వేలం కేంద్రాల్లో వ్యాపారులు, గుమస్తాల చేతివాటానికి చెక్‌పడింది. వారి వసూళ్ల పర్వం నిలిచిపోయింది. కొండపి వేలం కేంద్రంలో పొగాకు కొనుగోలుకు రైతుల నుంచి భారీ మొత్తంలో దండుకుంటున్న వైనంపై ఆంధ్రజ్యోతిలో 'నిలువు దోపిడీ' శీర్షికన శనివారం ప్రచురితమైన కథనం జిల్లావ్యాప్తంగా సంచలనం సృష్టించింది. పొగాకు రైతులు, రైతు నాయకుల్లో ఇదే అంశం చర్చనీయాంశమైంది. ఈనేపథ్యంలో దిద్దుబాటు చర్యలకు బోర్డు అధికారులు ఉపక్రమించారు. అన్ని వేలం కేంద్రాల్లోనూ ఈ వ్యవహారం సాగుతున్నట్లు గుర్తించి తాత్కాలికంగా ఫుల్‌స్టాప్ పెట్టారు. వేలం సమయంలో రైతులు పొగాకు బేళ్ల వద్దకు రాకుండా కట్టడి చేశారు. గుంటూరు పొగాకు బోర్డు కార్యదర్శి దివి వేణుగోపాల్, ఒంగోలు ఆర్ఎం రామారావు శనివారం ఉదయం కొండపి వేలం కేంద్రాన్ని సందర్శించారు. రైతులతో మాట్లాడారు. వేలం కేంద్రంలో వ్యాపారులు, గుమస్తాలు డబ్బులు వసూలు చేస్తున్న విషయాన్ని పలువురు వారి దృష్టికి తీసుకెళ్లారు. వ్యక్తిగతంగా ఏ కంపెనీ వ్యాపారి డబ్బులు అడిగాడో చెప్పాలని అధికారులు కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. అయితే 'ఆంధ్రజ్యోతి' ప్రచురించిన వార్త అక్షర సత్యమని, ఫలానా అని చెప్పి ఆ వ్యాపారి పొట్టకొట్టే ఉద్దేశం తమకు లేదని రైతులు స్పష్టం చేశారు.

ఎవ్వరికీ డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదు

రైతులు ఎవ్వరికీ డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని పొగాకు బోర్డు కార్యదర్శి దివి వేణుగోపాల్ సూచించారు. అలాంటి వాటిని ప్రోత్సహించవద్దని కోరారు. వేలం ప్రక్రియను లాటరీ పద్ధతిలో నిర్వహించాలని, నిర్ణీత సమయం లోపు కేంద్రానికి వచ్చే బేళ్లను మాత్రమే అనుమతించాలని అధికారులను రైతు నాయకులు కోరారు. వేలం సమయంలో రైతులు కేంద్రం లోపల లేకుండా చూడాలని, వారు తమ బేళ్ల రేట్లను కేంద్రం వెలుపల గదిలో ఎల్ఈడీల ద్వారా చూసుకునే అవకాశం కల్పించాలని సూచించారు. ఆవిధంగా చర్యలు చేపట్టాలని కొండపి పొగాకు వేలం కేంద్రం నిర్వహణాధికారి జి.సునీల్‌కుమార్‌ను బోర్డు కార్యదర్శి వేణుగోపాల్, ఆర్ఎం రామారావు ఆదేశించారు. రైతులతో సమావేశం అనంతరం పొగాకు కంపెనీల ప్రతినిధులు, గుమస్తాలతో అధికారులు భేటీ అయ్యారు. అయితే శనివారం కూడా వ్యాపారులు పొగాకు కొనుగోలుకు రైతుల నుంచి బేలుకు వెయ్యి రూపాయల చొప్పున ఫోన్‌పే ద్వారా కొట్టించుకున్నారు. తర్వాత 'ఆంధ్రజ్యోతి'లో వార్త వచ్చిన విషయాన్ని తెలుసుకుని రైతులకు డబ్బులు వెనక్కి పంపించారు. ఈవిషయమై చోడవరం గ్రామానికి చెందిన ఓ రైతు మాట్లాడుతూ 'నేను వేలానికి 20బేళ్లు తెచ్చా. తొలుత నా వద్ద నుంచి వ్యాపారులు 20వేలు ఫోన్‌పే ద్వారా కొట్టించుకున్నారు. ఆతర్వాత తిరిగి ఇచ్చేశారు. నాలుగు బేళ్లను మాత్రమే కొనుగోలు చేశారు. చేసేది లేక మిగిలిన 16 బేళ్లు ఇంటికి తీసుకెళ్తున్నా' అని చెప్పారు. సమావేశంలో పొగాకు బోర్డు విజిలెన్స్ అధికారి రవికాంత్ పాల్గొన్నారు.

అన్ని రకాల బేళ్లను వేలానికి తీసుకురావాలి

వేలం నిర్వహణకు ముందు ఒంగోలు ఆర్ఎం రామారావు రైతులతో ప్రత్యేకంగా మాట్లాడారు. అన్ని రకాల బేళ్లను వేలానికి తీసుకువస్తేనే న్యాయం జరుగుతుందని సూచించారు. అందరూ లోగ్రేడ్‌లు తీసుకు వస్తే వాటిలో ఎంపిక చేసిన బేళ్లను మాత్రమే వ్యాపారులు కొనుగోలు చేస్తారన్నారు. మేలు రకం, లోగ్రేడ్ రకాలను వేలానికి ఉంచితే వ్యాపారుల మధ్య పోటీ పెరుగుతుందని చెప్పారు. రాష్ట్రంలోని నల్ల రేగడి నేలల్లోని వేలం కేంద్రాల్లో మేలురకం పొగాకు కిలోకు రూ.380 ఇస్తున్నారని, ఎస్ఎల్ఎస్ వేలం కేంద్రాల్లో జిల్లాలో కేజీకి 280 మాత్రమే చెల్లిస్తున్నారన్నారు. దీంతో రైతులు బ్రైట్ రకాన్ని వేలానికి తీసుకురావడం లేదని రైతు సంఘం నాయకుడు నాగినేని భాస్కర్ చౌదరి తెలిపారు. కేజీకి రూ.100 తేడా ఉండటంతో రైతులు తమ వద్ద తక్కువగా ఉన్న మేలు రకం పొగాకును వేలానికి తీసుకురావడం లేదని ఆర్ఎం రామారావుకు వివరించారు.



వేలం నిర్వహణాధికారి కార్యాలయంలో మాట్లాడుతున్న గుంటూరు పొగాకు బోర్డు కార్యదర్శి దివి వేణుగోపాల్, పక్కన ఆర్ఎం రామారావు

77 మిలియన్ కిలోల పొగాకు కొనుగోలు

దక్షిణాదిలోని 11 పొగాకు వేలం కేంద్రాల పరిధిలో ఇప్పటి వరకు 77 మిలియన్ కిలోల పొగాకును మాత్రమే రైతుల నుంచి వ్యాపారులు కొనుగోలు చేశారని ఆర్ఎం రామారావు తెలిపారు. అందులో మేలురకం 23 మిలియన్ కిలోలు, మీడియం గ్రేడ్ 38 మిలియన్ కిలోలు, లోగ్రేడ్ 16 మిలియన్ కిలోలు ఉందన్నారు. ఇంకా 83 మిలియన్ కేజీల పొగాకు రైతుల వద్ద ఉందని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. అందులో మేలురకం 50శాతం, లోగ్రేడ్ 50శాతం వరకూ ఉండవచ్చన్నారు. ఈపరిస్థితుల్లో మేలురకం పొగాకును కాకుండా లోగ్రేడ్‌ను వేలం కేంద్రాలకు తీసుకురావడం వలన రైతులకే నష్టం జరుగుతుందన్నారు. సమావేశంలో పొగాకు బోర్డు వైస్‌చైర్మన్ బొడ్డపాటి బ్రహ్మయ్య, కొండపి వేలం కేంద్రం రైతు సంఘం నాయకులు తిప్పారెడ్డి కృష్ణారెడ్డి, నాగినేని భాస్కర్‌రావు, నన్నూరి సుబ్బరామయ్య, తదితరులు పాల్గొన్నారు.

పశ్చిమాన పసుపు సందడి

జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో శనివారం అధికార పార్టీ ప్రజాప్రతినిధులు సందడి చేశారు. ఆ పార్టీ కేడర్‌లో జోష్ నింపేలా ఏకంగా నలుగురు రాష్ట్ర మంత్రులు, పలువురు జిల్లాలోని కీలక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఒకవైపు పార్టీ పరమైన కార్యక్రమాలు, మరోవైపు అధికారిక కార్యక్రమాలకు వారు హాజరు కాగా ఒకేసారి పెద్దసంఖ్యలో మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొనడంతోపాటు ఆ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అయిన వెలిగొండ పూర్తి, మార్కాపురం జిల్లా ఏర్పాటుపై ప్రజలకు భరోసా ఇచ్చారు. అదే సమయంలో అధికారంలో ఉన్నప్పుడు అరాచకానికి కేరాఫ్‌గా నిలిచి ఇప్పుడు సుద్దులు చెబుతున్న జగన్‌పై నిప్పులు చెరిగారు.





దోర్నాలలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణకు హాజరైన అశేషజనవాహిని (ఇన్‌సెట్లో) తారకరాముని విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రులు, టీడీపీ ఎమ్మెల్యేలు

పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రులు, కీలక ప్రజాప్రతినిధులు

దోర్నాలలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

భారీగా హాజరైన టీడీపీ శ్రేణులు

జగన్ వైఖరిపై నేతలు ధ్వజం

వెలిగొండ, మార్కాపురం జిల్లాపై భరోసా

కేకేమిట్ల మండలంలో సుపరిపాలనకు తొలి అడుగులో పాల్గొన్న మంత్రి వాసంశెట్టి

పీ4పై మార్కాపురంలో అధికారులతో మంత్రులు ఆనం, స్వామిలు సమీక్షలు

ఒంగోలు జూలై 26 (ఆంధ్రజ్యోతి) : ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న యర్రగొండపాలెం నియోజకవర్గం దోర్నాలలో టీడీపీ వ్యవస్థాపకుడు దివంగత ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ శనివారం జరిగింది. ఆ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గుడూరి ఎరిక్షన్‌బాబు నేతృత్వంలో స్థానిక నాయకులు కార్యక్రమాన్ని నిర్వహించగా వేలాదిగా టీడీపీ శ్రేణులు, ప్రజలు తరలివచ్చారు. వేలాది ప్రజల మధ్య ఎన్టీఆర్ విగ్రహావిష్కరణతో పాటు భారీ బహిరంగ సభను నిర్వహించారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డితోపాటు మంత్రులు డాక్టర్ స్వామి, గొట్టిపాటి రవికుమార్, వాసంశెట్టి సుభాష్‌లు పాల్గొన్నారు. అలాగే ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, అశోక్‌రెడ్డి, ఉగ్రనరసింహారెడ్డి, దామచర్ల జనార్దన్, బీఎన్.విజయకుమార్, దర్శి ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, ఇతర ముఖ్యనేతలు పాల్గొన్నారు. దాంతో పాటు ఆ ప్రాంత ప్రజల మనోభావాలకు అనుగుణంగా వెలిగొండ, మార్కాపురం జిల్లా ఏర్పాటుపై ప్రజలకు భరోసా ఇచ్చేలా మాట్లాడారు.

జగన్‌పై విమర్శల పర్వం

అదేసమయంలో రాష్ట్రప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించడంతో పాటు వైసీపీ అధినేత జగన్ తీరుపై విమర్శలు గుప్పిస్తూ సభకు హాజరైన ప్రజల్లో ఉత్సాహం నింపారు. అనంతరం మార్కాపురంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో పీ4పై జిల్లాస్థాయి సమీక్షా సమావేశం జరిగింది. జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో మంత్రి డాక్టర్ డీఎస్‌బీవీ స్వామి, ఇతర ఎమ్మెల్యేలు, కలెక్టర్ తమీమ్ అన్సారియాతోపాటు కీలక శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. పేదరిక నిర్మూలన లక్ష్యంగా రాష్ట్రప్రభుత్వం చేపట్టిన పీ4 లక్ష్యానికి అనుగుణంగా జిల్లాలో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో మంత్రులు సమీక్ష చేయగా జిల్లాలో గుర్తించిన 74,911మంది బంగారు కుటుంబాల అభ్యున్నతి కోసం మార్గదర్శకుల ఎంపిక ఇతర చర్యలపై కలెక్టర్ సారథ్యంలో అధికారులు వివరించారు.

సుపరిపాలన తొలిఅడుగులో మంత్రి

మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మార్కాపురం నియోజకవర్గంలో పాల్గొన్నారు. శనివారం ఉదయం కార్గిల్ దివస్ సందర్భంగా మార్కాపురం పట్టణంలో అమరవీరుల స్థూపం వద్ద ఎమ్మెల్యే నారాయణరెడ్డితో కలిసి మంత్రి సుభాష్ నివాళులర్పించారు. సాయంత్రం కొనకనమిట్ల మండలంలోని పలు గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిలతో కలిసి పాల్గొన్నారు. అలా ఒకేరోజు పశ్చిమ ప్రాంతంలో ఏకంగా నలుగురు మంత్రులు, పలువురు జిల్లాకు చెందిన కీలక ప్రజాప్రతినిధులు వివిధ కార్యక్రమాల్లో పాల్గొని సందడి చేయగా దోర్నాలలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ, సభలకు అక్కడి ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు నేతృత్వంలో వేలాదిగా ప్రజలు తరలివచ్చి విజయవంతం చేశారు.

ఎంఈవోలు.. ఏరీ?

(5వ పేజీ తరువాయి)

వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని జడ్పీ, మండల పరిషత్, ప్రాథమికోన్నత, ఎయిడెడ్ పాఠశాలల పర్యవేక్షణ బాధ్యత ఎంఈవోలదే. ఇంతటి కీలకమైన ఎంఈవోల నియామకంపై అధికారు లు నిర్లక్ష్యం వహిస్తున్నారన్న విమర్శలు ఉన్నా యి. అనేక మండలాల్లో ఇన్‌చార్జిలుగా సమీప మండలాలు ఎంఈవోలు లేదంటే ఉన్నత పాఠశాలల్లో సీనియర్‌గా ఉన్న ప్రధానోపాధ్యాయులకే ఆ బాధ్యతలు అప్పగిస్తున్నారు. దీంతో ఇన్‌చార్జి బాధ్యతలకు వారు న్యాయం చేయలేక పోతున్నారు. గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో అయితే ఒకరిద్దరు ఎంఈవోలు నాలుగైదు మండలాల్లో పాఠశాలలను తనిఖీ చేయాల్సి వస్తోంది. దీంతో పాఠశాలల నిర్వహణ అస్తవ్యస్తంగా మారుతుందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నా యి. నెలలో కనీసం పది రోజుల పాటు ఉపాధ్యాయుల జీతాల బిల్లులు చేసే బాధ్యత ఎంఈవోలదే. కొరత నేపథ్యంలో ఉపాధ్యాయుల బిల్లుల అప్‌లోడ్‌లో కూడా జాప్యం జరుగుతుందని ఉపాధ్యాయులు, సంఘాల నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సీనియర్ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు పలువురు ఉద్యోగోన్నతుల కోసం ఎదురుచూస్తున్నారు. ఉద్యోగోన్నతులతో ఎంఈవో పోస్టులను భర్తీ చేసే అవకాశం ఉన్నా విద్యాశాఖాధికారులు, ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఉపాధ్యాయ సంఘాల నేతలు ఆరోపిస్తున్నారు.

ఇద్దరి పని ఒక్కరే..

గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో అనేక మండలాల్లో ఎంఈవోలు లేరు. అయితే కొన్ని మండలాలకు ఇద్దరు ఎంఈవోలు ఉన్నా పరిస్థితిలో మార్పులేదు. ఒకరు కార్యాలయంలో పరిపాలనలో నిమగ్నం కాగా మరొకరు పర్యవేక్షణకు వెళ్లాల్సి వస్తుంది. అనేక మండలాల్లో ఇద్దరు ఎంఈవోలు లేరు ఒకవైపు పర్యవేక్షణ, మరోవైపు కార్యాలయంలో విధులు నిర్వహణ ఒకరే చూడాల్సి వస్తోంది. మరోవైపు డిప్యూటీ డీఈవోలు కూడా ఎంఈవోల బాధ్యతలు నిర్వహించాల్సి వస్తోంది. నరసరావుపేట డిప్యూటీ డీఈవో నరసరావుపేట మండలాన్ని పర్యవేక్షిస్తున్నారు. సత్తెనపల్లి డిప్యూటీ డీఈవోకు అదనపు బాధ్యతలు ఉన్నాయి. గుంటూరు డిప్యూటీ మేడికొండూరు మండల ఎంఈవో బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తెనాలి డిప్యూటీ డీఈవో తాడేపల్లి ఎంఈవోగా ఇన్చార్జి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇంకా రాజుపాలెం, నగరం, అమృతలూరు, పెదనందిపాడు, పెద్దకూరపాడు, అమరావతి తదితర మండలాలు ఇన్‌చార్జి ఎంఈవోల పాలనలోనే కొనసాగుతున్నాయి. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ప్రకాశం జిల్లాలోని ఎర్రగొండపాలెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పుల్లలచెరువు, వెల్దుర్తి మండలాలను పర్యవేక్షించాల్సి వస్తుంది. ఇప్పటికైనా ప్రధానోపాధ్యాయులకు ఉద్యోగోన్నతులు కల్పించి పూర్తిస్థాయి ఎంఈవోలుగా నియమించాలని విజ్ఞప్తులు వస్తున్నాయి.



డ్రోన్ పనితీరును రైతులకు వివరిస్తున్న అధికారులు

ఆధునిక పరికరాలతో వ్యవసాయం లాభసాటి

ఇంకొల్లు,జూలై 26,(ఆంధ్రజ్యోతి) : రైతులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని ఆధునిక పరికరాలతో వ్యవసాయం చేసినట్లయితే కూలీల ఖర్చు తగ్గించుకొని లాభాలు పొందవచ్చునని మండల వ్యవసాయాధికారి మీరమ్మ అన్నారు.మండలంలోని పూసపాడులో శనివారం డ్రోన్ పనితీరుపై రైతులకు అవగాహన కలిగించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు రాయితీలో అందిస్తున్న వ్యవసాయ పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.రాయితీపై డ్రోన్ పొందవచ్చునన్నారు. పూసపాడులో శ్రీవెంకటేశ్వర సీహెచ్‌సీ గ్రూపునకు 80 శాతం రాయితీలో డ్రోన్‌ను అందజేశామన్నారు.డ్రోన్ పూర్తి ఖరీదు రూ.9,80,000 ఉండగా 7,80,000 సబ్సిడీ పోగా రూ.1,96,000 కట్టవలసి ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు,అధికారులు పాల్గొన్నారు.

గవ్వల సున్నంతో చెరువునీరు శుద్ధి

ఇంకొల్లు,జూలై 26,(ఆంధ్రజ్యోతి) : ఇంకొల్లు నాగుల చెరువులో వారం రోజులుగా చేపలు మృతి చెంది నీరు కలుషితమైన విషయం విదితమే.ఈ నేపథ్యంలో ఎంపీడీవో శ్రీనివాసరావు ఆదేశాల మేరకు పంచాయతీ అధికారులు స్పందించారు.ఆక్వా ల్యాబ్ అధికారుల సూచనల మేరకు గత రెండు రోజులుగా చెరువులో గవ్వల సున్నం కలిపి నీటిని శుద్ధి చేసే పనిలో పడ్డారు. సుమారు 100 బస్తాలకు పైగా గవ్వల సున్నం వాడారు.చెరువులో మృతి చెందిన చేపలను తొలగించారు.చెరువులో నీటిని శుద్ధి చేసి ఓవర్‌హెడ్ ట్యాంకులు బ్లీచింగ్‌తో శుభ్రపరచి నీటిని విడుదల చేయాలని ఎంపీడీవో శ్రీనివాసరావు పంచాయతీ కార్యదర్శి సుబ్బారెడ్డిని ఆదేశించారు.



ట్రైనీ ఎస్సైని అభినందిస్తున్న ఎస్సై జీవీ చౌదరి



ఎస్ఐ రమేష్‌ను కలిసిన ట్రైనీ ఎస్ఐ అనూష

పర్చూరు ట్రైనీ ఎస్సైగా గోపి

పర్చూరు, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : పర్చూరు ట్రైనీ ఎస్సైగా పులి గోపి శనివారం స్థానిక ఎస్సై జీవీ చౌదరి ఆధ్వర్యంలో బాధ్యతలు చేపట్టారు. పోలీసుల విధులు, రికార్డుల నిర్వహణ, కేసుల నమోదు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. పోలీసు స్టేషన్‌లో కానిస్టేబుల్ నుంచి ఎస్సై వరకు విధులు ఎలా నిర్వహించాలని అనే అంశంపై శిక్షణ పొందనున్నారు. మొత్తం నాలుగున్నర నెలల వ్యవధి వరకు ట్రైనీ ఎస్సైగా విధులు చేపట్టనున్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బాధ్యతలు చేపట్టినట్లు ఎస్సై చౌదరి తెలిపారు.

చినగంజాం ట్రైనీ ఎస్ఐగా అనూష

చినగంజాం : చినగంజాం పోలీసుస్టేషన్‌కి ట్రైనీ ఎస్ఐగా చింతలచెరువు అనూషని నియమించినట్లు ఎస్ఐ శీలం రమేష్ తెలిపారు. ట్రైనీ ఎస్ఐగా అనూష శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఎస్ఐ శిక్షణ పూర్తి చేస్తుకున్న ఆమెను ప్రాక్టికల్ శిక్షణ నిమిత్తం చినగంజాం పోలీస్‌స్టేషన్‌కు కేటాయించినట్లు ఎస్ఐ తెలిపారు.

వృద్ధులు, దివ్యాంగులకు రేషన్ పంపిణీ ప్రారంభం

జిల్లావ్యాప్తంగా 78,806 మంది లబ్ధిదారులు

మొదటిరోజు 12,035 మందికి అందజేత

ఒంగోలు కలెక్టరేట్, జూలై 26(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ముందస్తుగా పౌరసరఫరాల శాఖ ద్వారా దివ్యాంగులు, 65ఏళ్ల పైబడిన వృద్ధులకు రేషన్ పంపిణీ ప్రక్రియ ప్రారంభమైంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్డుదారులకు సకాలంలో రేషన్ అందించేందుకు అనేక మార్పులకు శ్రీకారం చుట్టింది. మొబైల్ వాహనాలను రద్దుచేసి షాపుల ద్వారా రేషన్ పంపిణీ ప్రక్రియను ప్రారంభించిన ప్రభుత్వం గతనెల నుంచి దివ్యాంగులు, వృద్ధులకు ఐదారు రోజులు ముందుగానే వారి ఇళ్ల వద్దకు వెళ్లి సరుకులు అందించే విధంగా చర్యలు తీసుకుంది. అందులో భాగంగా ఆగస్టు నెలకు సంబంధించిన రేషన్ పంపిణీ జిల్లాలో శనివారం నుంచి ప్రారంభమైంది, ఈ నెలాఖరు వరకు జిల్లాలో ఉన్న 78,806 మంది వృద్ధులు, దివ్యాంగులకు పంపిణీ చేయనున్నారు. మొత్తం 1,392 రేషన్ షాపులు ఉండగా వాటి పరిధిలో వృద్ధులు, దివ్యాంగులు ఎంతమంది ఉన్నారో గుర్తించి ఆయా డీలర్లకు జాబితాలను అందజేశారు. ఆ ప్రకారం డీలర్లు వారికి సరుకులను అందించే విధంగా చర్యలు తీసుకున్నారు. డీలర్లు కార్డుదారుని ఇంటి వద్దకు వెళ్లి వేలిముద్రలు తీసుకున్న అనంతరం బియ్యం, ఇతర నిత్యావసర సరుకులను అందజేయనున్నారు. శనివారం నుంచి ప్రారంభమైన పంపిణీ కార్యక్రమాన్ని పొదిలిలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి పద్మశ్రీ పరిశీలించారు. ఒంగోలులో కూడా డీలర్లు కార్డుదారుని ఇంటికి వెళ్లి వేలిముద్రలు తీసుకుని వారికి సరుకులు అందిస్తున్నారు. ఇలా మొదటి రోజు జిల్లాలో 12,035 మందికి సరుకులు అందించారు. అంటే తొలిరోజైన శనివారం 15.27శాతం మందికి ఇచ్చారు.



పొదిలిలో వృద్ధులకు రేషన్ పంపిణీని పరిశీలిస్తున్న డీఎస్‌వో పద్మశ్రీ

అవీ.. ఇవీ



కూకట్లపల్లి సొసైటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన సుబ్బారావును అభినందిస్తున్న టీడీపీ నేతలు

కూకట్లపల్లి సొసైటీ చైర్మన్ బాధ్యతల స్వీకరణ

బల్లికురవ, జూలై 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కూకట్లపల్లి సొసైటీ చైర్మన్‌గా పాలడుగు సుబ్బారావు శనివారం బాధ్యతలు చేపట్టారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ సిఫార్సు మేరకు కూకట్లపల్లి సొసైటీ చైర్మన్‌గా పాలడుగు సుబ్బారావును, సభ్యులుగా ఇలసాగరపు అంజయ్య, గోగులమూడి వెంకటరెడ్డిలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. చైర్మన్‌గా ఎంపికైన సుబ్బారావు, సభ్యులు బాధ్యతలు తీసుకున్నారు. ఈసందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు, గ్రామ టీడీపీ నేతలకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలకు మైక్‌సెట్ బహూకరణ

మండలంలోని ఎస్ఎల్ గుడిపాడు శివారు గ్రామం సుజాత నగర్ కాలనీలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు అద్దంకికి చెందిన పుట్టంరాజు బుల్లెమ్మ రామలక్ష్మయ్య చారిటబుల్‌ట్రస్ట్ అధ్యక్షుడు, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి తన భార్య శైలజ జన్మదినం సందర్భంగా మైక్ సెట్‌ను అందజేశారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పార్థసారథి వారిని ప్రత్యేకంగా అభినందించారు.

ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుతో లోవోల్టేజీ సమస్యకు పరిష్కారం

- ఈఈ మస్తాన్‌రావు

పంగులూరు, జూలై 26(ఆంధ్రజ్యోతి):మండల కేంద్రమైన పంగులూరులో లోవోల్టేజీ సమస్య పరిష్కారానికి 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశామని ఈఈ మస్తాన్‌రావు అన్నారు. రూ. 20 లక్షల వ్యయంతో గ్రామంలోని మూడు ప్రదేశాలలో 3ఫేజ్ 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్యాలయ సమీపంలో, చిన మల్లవరం రోడ్డు, ఆదిఆంధ్ర కాలనీ ఏరియాలో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్లను ఈఈ మస్తాన్‌రావు సప్లయ్ ఇచ్చి చార్జ్ చేసి ప్రారంభించారు. శనివారం జరిగిన ఈ ప్రారంభ కార్యక్రమంలో డీఈ ముప్పాళ్ళ దామోదరం, సబ్ ఏఈ పి.అంజనేయులు, స్థానిక నాయకులు రావూరి రమేష్, జాగర్లమూడి సుబ్బారావు, విద్యుత్‌శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను చార్జ్ చేస్తున్న ఈఈ మస్తాన్‌రావు



ఉపాధి హామీ పనులపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

హక్కుల గురించి కూలీలు తెలుసుకోవాలి

బల్లికురవ, జూలై 26 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం వలసల నిరోధానికి గ్రామాలలోనే పనులు అందుబాటులో ఉండేలా ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పిస్తున్నదని, వారికి ఉన్న హక్కుల గురించి కూలీలు తెలుసుకోవాలని సామాజిక తనిఖీ డీఆర్పీ విజయభాస్కర్ పేర్కొన్నారు. మండలంలోని కొత్తపాలెం గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ప్రత్యేకంగా రంగ వల్లులతో ఉపాధి కూలీలకు అందుతున్న పనులు, వంద రోజుల ప్రణాళిక గురించి ప్రజలకు వివరించారు. గత ఏడాది కాలంలో గ్రామంలో చేపట్టిన పనులు, వాటికి వినియోగించిన నిధుల గురించి కూలీలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు మలినేని గోవిందరావు, చల్లగుండ్ల రాంబాబు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ స్ఫూర్తితో మార్గదర్శకులను గుర్తించండి

నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్షలో ఎమ్మెల్యే కొండయ్య, కలెక్టర్ మురళి

చీరాల, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్ఫూర్తితో మార్గదర్శకులను రూపొందించాలని,పేదరికం లేని సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని కలెక్టర్ వెంకటమురళి, ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ సమావేశం హాలులో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ విద్యార్థి దశలో ఉన్న బాబా సాహెబ్ అంబేడ్కర్‌కు అప్పట్లో ఓ మహనీయుని చేయూత తోనే ఉన్నత శిఖరాలను అందుకుని మహోన్నత స్థానాన్ని దక్కించుకున్నట్లు చెప్పారు. ఆ విధంగానే రూపొందిన పీ4 విధానంలో నిరుపేద కుటుంబాలకు భరోసా కల్పించాల్సిన బాధ్యత, సామాజిక దృక్పథం కలిగిన ప్రతి పౌరునిలో ఉన్నట్లు వివరించారు. అలాగే మార్గదర్శకులను గుర్తించడంలో సిబ్బంది కృషి చేయాలని సూచించారు .నియోజకవర్గంలో ఇప్పటి వరకు 8,405 బంగారు కుటుంబాలను ఎంపిక చేయగా, 4,400 మార్గదర్శకులు అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. మిగిలిన వారిని సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. చేనేతలకు రుణ సాయం కల్పిచడంలో బ్యాంకులు ముందుగా రావాలని సూచించారు. అలాగే సాంకేతిక సరమైన సమస్యలపై చర్చలు జరిపారు. వెలుగు, పొదుపు సంఘాలకు రూ. 7 కోట్లు, మెప్మా విభాగానికి చెందిన పొదుపు సంఘాలకు సంబంధించి రూ.6 కోట్లు బ్యాంకు లింకేజీ రుణాల చెక్కులు పంపిణీ చేశారు. త్వరలోనే దేవాంగపురి పరిధిలోని 26 ఎకరాల విస్తీర్ణంలో హ్యాండ్ లూమ్ పార్క్ ఏర్పాటుకు ప్రభుత్వం ఆమోదం తెలిపినట్లు ప్రకటించారు. ఇటీవల చీరాల సిల్క్ చీరకు జాతీయ గుర్తింపు రావడంపై హర్షం వ్యక్తం చేసిన చేనేత నాయకులు, కార్మికులు ఎమ్మెల్యే కొండయ్య, కలెక్టర్‌ను గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసరావు, సీపీవో షాలేమ్‌రాజ్, జౌళి శాఖ ఏడీ రఘునంద, తహసీల్దార్ గోపీకృష్ణ, చైర్మన్ సాంబశివరావు, కమిషనర్ అబ్దుల్ రషీద్, డీఈ రఘురామ్ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్ వెంకట మురళి, ఎమ్మెల్యే కొండయ్యను సత్కరిస్తున్న చేనేత నాయకులు

ప్రశాంతంగా కౌన్సిల్ అత్యవసర సమావేశం

రెండు మినహా అన్నీ అంశాలు ఆమోదం

చీరాల, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : దాదాపుగా రెండు మాసాల తరువాత నిర్వహించిన అత్యవసర కౌన్సిల్ సమావేశం ఎట్టకేలకు ప్రశాంతంగా ముగిసింది. ఇటీవల చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన మించాల సాంబశివరావు మొదటిసారిగా చైర్మన్ హోదాలో సభను వినమ్రంగా కొనసాగించారు. వైసీపీ హయాంలో చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన జంజనం శ్రీనివాసరావుపై ఎమ్మెల్యే కొండయ్య వర్గీయులు అవిశ్వాసం ప్రకటించడంతో తాజాగా చైర్మన్‌గా మించాల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈక్రమంలో ప్రారంభమైన సభ అజెండాలో 54 అంశాలతో ప్రారంభమై 24, 52 అంశాలు మినహాయించి స్వల్ప చర్చలతో ప్రశాంతంగా ముగిసింది. అయితే జీరో అవర్స్‌లో పట్టణంలోని అంతర్గత రహదారులపై కొంత చర్చ సాగింది. పట్టణ ప్రణాళిక శాఖ ఉత్తర్వుల మేరకు పట్టణంలోని 60 అడుగుల రహదారులను 100 అడుగులు గాను, 40 అడుగుల రహదారులను 60 అడుగులు చేసేందుకు అందిన ఆదేశాలపై 16వ వార్డు కౌన్సిలర్ గుంటూరు ప్రభాకరరావు ఆక్షేపణ చేశారు. 2003వ సంవత్సరంలో వచ్చిన ఉత్తర్వులే ఇంత వరకు అమలు కాలేదని, తాజాగా జరిగిన ప్రతిపాదనలతో సమస్యలు ఏర్పడతాయని అన్నారు.ద ఈంతో ఈ అంశం వాయిదా పడి ప్రశాంత వాతావరణంలో సభ ముగిసింది. చైర్మన్ సాంబశివరావు, వైస్ చైర్మన్ పొత్తూరి సుబ్బయ్యలను కౌన్సిల్ సభ్యులు ఘనంగా సత్కరించారు.



కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తున్న చైర్మన్ సాంబశివరావు

నేడు చందలూరులో మంత్రి గొట్టిపాటి, ఎంపీ తెన్నేటి పర్యటన

పంగులూరు, జూలై 26(ఆంధ్రజ్యోతి):రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, బాపట్ల పార్లమెంట్ సభ్యుడు తెన్నేటి కృష్ణప్రసాద్ ఆదివారం చందలూరు గ్రామంలో పర్యటించనున్నారు. ఉదయం గ్రామంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం గ్రామంలో వ్యాపార వేత్త పెంట్యాల సుబ్బారావు వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించిన ఎన్‌టీఆర్ కళావేదికను, విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. అలాగే పీఏసీఎస్ అధ్యక్షుడిగా నియమితులైన బెల్లంకొండ శ్రీధర్‌బాబు, గ్రామ టీడీపీ అధ్యక్షుడిగా నియమితులైన రావూరి సుబ్బారావుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో వారు పాల్గొననున్నారు. గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ. 35 లక్షల వ్యయంతో ఏర్పాటు చేయనున్న భోజనశాల భవన నిర్మాణ పనులకు భూమిపూజ చేయనున్నారు.

కోలలపూడిలో వీధికుక్కలు పట్టివేత

- కుక్క కాటుకు

గాయపడిన వృద్ధుడి మృతి

మార్టూరు, జూలై 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కోలలపూడి గ్రామంలో వీధికుక్కలను గ్రామ పంచాయతీ వారు పట్టుకొని సుదూరప్రాంతాలకు తీసుకువెళ్లి వదిలివేస్తున్నారు. వారం రోజుల క్రితం గ్రామంలోని 11 మంది వీధికుక్కల దాడితో గాయాలపాలయ్యారు.వారిలో గాలి ఏసులు (65) అనే వృద్ధుడు చికిత్సపొందుతూ గుంటూరులోని ప్రభుత్వ ఆస్పత్రిలో శనివారం మృతిచెందాడు. మిగిలిన వారు కోలుకుంటున్నారు. దాంతో గ్రామంలో వీధికుక్కల బెడదను నివారించడానికి గ్రామ పంచాయతీ వారు శుక్రవారం నుంచి చర్యలు చేపట్టారు. గ్రామంలోని వీధిక్కులను పట్టుకొని సుదూరప్రాంతంలో వాటిని విడిచిపెడుతున్నారు. ఇప్పటికి 70 కుక్కలను పట్టుకొన్నారు. రెండు రోజులలో గ్రామంలో వీధి కుక్కల బెడద లేకుండా చూస్తామని సర్పంచ్ ఎం.సతీష్ కుమార్ శనివారం చెప్పారు.



వీధికుక్కలను పట్టుకుంటున్న పంచాయతీ సిబ్బంది

బంగారు కుటుంబాల ఆర్థిక బలోపేతమే లక్ష్యం

ఇంకొల్లు,జూలై 26,(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం నిర్వహించిన పీ4 సర్వేలో గుర్తించిన నిరుపేదలైన బంగారు కుటుంబాలకు జీవనోపాధి కల్పించి ఆర్థికంగా వారిని బలోపేతం చేయడమే లక్ష్యంగా అధికారులు పని చేయాలని వెలుగు ప్రాజెక్టు డైరెక్టర్ కె.శ్రీనివాసరావు సూచించారు.ఇంకొల్లులో చీరాల,పర్చూరు, అద్దంకి నియోజకవర్గాలలోని వెలుగు ఏపీఎంలు సీసీలకు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇటీవల జరిగిన సర్వేలో గుర్తించిన బంగారు కుటుంబాల మహిళలు అందరూ స్వయంసహాయక సంఘాలలో ఉండాలని, వారికి తొలి ప్రాధాన్యత క్రమంలో జీవనోపాధులకు అవసరం అయిన ఆర్థిక సహాయం అందించాలని సూచించారు.ఎవరైతే గ్రూపుల్లో లేరో వారిని గ్రూపులుగా ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు డీపీఎం లక్ష్మణాచారి, రవికుమార్, రవిబాబు, సునీత, మూడు నియోజకవర్గాలలోని ఏపీఎంలు, సీసీలు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న వెలుగు పీడీ శ్రీనివాసరావు

కంప్యూటర్ బహూకరణ

మార్టూరు,జూలై26(ఆంధ్రజ్యోతి):మండలంలోని చిమ్మిరిబండ గ్రామంలోని వందనం జడ్పీ హైస్కూల్‌కు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అజిత్ కుమార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరనారాయణ ఆర్థిక సహకారంతో శనివారం 30 వేల రూపాయలు విలువగలిగిన కంప్యూటర్‌ను బహూకరించారు.రోటరీ గవర్నర్ రావి అంకమ్మచౌదరి,అధ్యక్షులు మాదాల సాంబ శి వరావులు కంప్యూటర్‌ను ప్రధానోపాధ్యాయుడు కె. నాగేశ్వరరావు సమక్షంలో అందజేశారు.

రామస్థూపం నిర్మాణానికి విరాళం

అద్దంకి,జూలై26(ఆంధ్రజ్యోతి): శింగరకొండ సమీపంలో నామ్ రోడ్డు వెంబడి నిర్మాణంలో ఉన్న రామస్థూపం పనులకు రాజమండ్రికి చెందిన చేబ్రోలు రంగ ప్రసాద్ 10,116 రూపాయలను శనివారం సభ్యరాలు పూటుకూరు ఉమా అన్నపూర్ణకు అందజేశారు.

నేడు కడవకుదురులో జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు

చినగంజాం, జూలై 26(ఆంధ్రజ్యోతి) : మండలంలోని కడవకుదురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 27వ తేదీ ఉదయం 8గంటలకు జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు భోగిరెడ్డి స్వామిరెడ్డి, మారుబోయిన వెంకటరెడ్డిలు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అండర్-14, 16, 18, 20 విభాగాల్లో బాలబాలికలకు అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు ఆదివారం ఉదయం 8గంటల లోపు హాజరు కావాలని తెలిపారు. జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో ఎంపికైన క్రీడాకారులు చీరాల వైఆర్ఎస్ అండ్ వైఆర్ఎన్ కళాశాలలో ఆగస్టు 9, 10 తేదీలలో రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 36వ అంతర్ జిల్లాల అథ్లెటిక్స్ టోర్నమెంట్‌లో జిల్లా తరపున పాల్గొంటారని తెలిపారు. పూర్తి వివరాలకు 7416825797, 9542354041, 9666685664 సెల్ నెంబర్లను సంప్రదించాలని వెంకటరెడ్డి కోరారు.

పర్చూరు ఎంఈవోగా కోటేశ్వరరావు

పర్చూరు, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : పర్చూరు మండల విద్యాశాఖాధికారిగా -1గా అల్లూరి కోటేశ్వరరావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. మండలంలోని వీరన్నపాలెం ప్రభుత్వ హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న కోటేశ్వరరావుకు ఎంఈవోగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా విద్యాశాఖాధికారులు ఉత్తర్వులు జారీచేశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంఈవోకు స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో ఉపాధ్యాయ, కార్యాలయం సిబ్బంది పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలిపారు.

బల్లికురవ ఎంఈవో 1 గా శ్రీనివాసరావు

బల్లికురవ : మండల విద్యాశాఖాధికారి 1 గా కె. శ్రీనివాసరావును నియమిస్తూ అధికారులు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. గత కొంత కాలంగా మండల విద్యాశాఖాధికారి 1 పోస్టు ఖాళీగా ఉంది. అద్దంకి ప్రభుత్వ బాలుర హైస్కూల్‌లో హెచ్‌ఎంగా పనిచేస్తున్న కె. శ్రీనివాసరావును బల్లికురవ మండల ఎంఈవో 1 గా నియమించారు.

ఇన్‌చార్జి ఎంపీడీవోగా పాండురంగస్వామి

బల్లికురవ,జూలై26(ఆంధ్రజ్యోతి): బల్లికురవ మండలపరిషత్ ఇన్‌చార్జి ఎంపీడీవోగా పాండురంగస్వామిని నియమిస్తూ శనివారం ఉత్తర్వులు వచ్చాయి. ఎంపీడీవోగా ఉన్న కుసుమకుమారి నెలరోజుల పాటు ఫౌండేషన్ శిక్షణకు వెళ్తుండటంతో ఎంపీడీవో కార్యాలయం అడ్మినిస్ట్రేటివ్ అధికారి పాండురంగస్వామి శనివారం ఇన్‌చార్జి ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించారు.

నేడు విద్యుత్ బిల్లుల చెల్లింపునకు అవకాశం

అద్దంకి, జూలై26(ఆంధ్రజ్యోతి):అద్దంకి విద్యుత్ డివిజన్ పరిధిలో వినియోగదారులు విద్యుత్ బిల్లులు చెల్లింపునకు వీలుగా ఆదివారం అద్దంకి, మార్టూరులలోని విద్యుత్ రెవెన్యూ కార్యాలయాలలో కౌంటర్‌లు తెరిచి ఉంటాయని ఈఈ నల్లూరి మస్తాన్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. అద్దంకి, మార్టూరు సబ్ డివిజన్‌లలోని విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.



మాట్లాడుతున్న కర్ణాటక హైకోర్టు జడ్జి కె.మన్మథరావు

విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలి

- కర్ణాటక హైకోర్టు జడ్జి మన్మథరావు

మార్టూరు,జూలై26(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని, కోరుకున్న కోర్సును ఎంపికచేసుకొని చక్కగా చదువుకుని ఉన్నతస్థాయికి ఎదగాలని కర్ణాటక హైకోర్టు జడ్జి కె. మన్మధరావు ఆకాంక్షించారు. మార్టూరు జడ్పీ హైస్కూల్‌లో సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న డి. నగేష్ బాబు ఈ నెల 31 వతేదీన ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఈ సందర్భంగా శనివారం హైస్కూల్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జడ్జి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తాను ప్రభుత్వ పాఠశాలలో చదివానని, కష్టపడి ఉన్నత స్థాయికి ఎదిగానని అన్నారు. ఈ కార్యక్రమంలో అద్దంకి మేజిస్ట్రేట్ అఖిల, ఎంఈవో 2 ప్రేమలత, ఉపాధ్యాయులు గిరి, కోటేశ్వరరావు, చట్టిశ్రీను, వెంకట్రావు, ఎం. ఈశ్వరప్రసాద్ పాల్గొన్నారు.



నియామక పత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

బీజేపీ కారంచేడు మండల అధ్యక్షుడిగా జ్ఞానేశ్వర్ చౌదరి

కారంచేడు(పర్చూరు, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : బీజేపీ కారంచేడు మండల అధ్యక్షుడిగా యర్రంరెడ్డి జ్ఞానేశ్వర్ చౌదరి నియమితులయ్యారు. శనివారం కారంచేడులో మండల కమిటీ నియామకం ఆపార్టీ సీనియర్ నాయకులు చెరుకూరి వెంకటకృష్ణ, నిమ్మల రంగబాబు, శనగవరపు లక్ష్మీనరసింహ శాస్త్రి ఆధ్వర్యంలో జరిగింది. మండల ఉపాధ్యక్షుడిగా ఎం.చిట్టిబాబు, వి.గోపి కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా టి.ఆంజనేయులు, కిసాన్ మోర్చా నాయకులు సాంబశివరావు, తన్నీరు అంజలీ తదితరులు పాల్గొన్నారు.



దొరికిన వస్తువులను ఎస్సై నాగరాజు సమక్షంలో అప్పగిస్తున్న దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు దమ్ము అంజయ్య

రోడ్డుపై దొరికిన వస్తువులు అందజేత

బల్లికురవ,జూలై26(ఆంధ్రజ్యోతి): రోడ్డుపై దొరికిన విలువైన వస్తువులను ఎస్సై నాగరాజు సమక్షంలో పోగొట్టుకున్న వ్యక్తికి అందజేశారు. వివరాలలోకి వెళితే పల్నాడు జిల్లా వినుకొండ మండలం పిట్టంబండకు చెందిన బాలాజీ సింగ్ రాజపుత్ డిజిటల్ పేమెంట్ స్కానర్ల వ్యాపారం చేసుకుంటూ శనివారం ఉదయం వలపర్ల వెళ్తూ కొప్పెరపాడు సమీపంలో జాతీయరహదారిపై చెక్‌బుక్స్, ఏటీఎం కార్డులు, డిజిటల్ స్కానర్ లు పోగొట్టుకున్నాడు. వి.కొప్పెరపాడు నుంచి బల్లికురవ వెళ్తున్న దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు దమ్ము అంజయ్య రోడ్డుపై పడిఉన్న వస్తువులను గుర్తించి వాటిని సేకరించి బల్లికురవలో పోలీసులకు అప్పగించారు. ఎస్సై నాగరాజు దొరికిన వస్తువుల ఆధారంగా వివరాలు సేకరించి బాలాజీసింగ్ రాజపుత్‌కు ఫోన్ చేసి చెప్పారు. వాటిని ఎస్సై నాగరాజు సమక్షంలో దమ్ము అంజయ్య ద్వారా బాలాజీసింగ్ రాజపుత్‌కు అందజేశారు. అంజయ్యను అభినందించారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాలలో ముగ్గురికి గాయాలు

మార్టూరు,జూలై26(ఆంధ్రజ్యోతి):మార్టూరు పట్టణ సమీపంలో శనివారం జరిగిన రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాలలో ముగ్గురు వ్యక్తులకు గాయాలయ్యాయి. శనివారం ఉదయం మార్టూరు నుంచి రాజుగారిపాలెం వెళ్లే రోడ్డులో జనార్దన్ కాలనీ సమీపంలోని రోడ్డు మలుపు వద్ద కారు, ద్విచక్రవాహనం ఎదురెదురుగా ఢీ కొన్నాయి.ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనంపై వెళుతున్న రాజుగారిపాలెంకు చెందిన ఓబులశెట్టి కోటేశ్వరరావు అనే వ్యక్తి కుడి కాలు విరిగింది. అదేవిధంగా జగద్గురు స్పిన్నింగ్ సమీపంలో సర్వీసు రోడ్డులో చిమ్మిరిబండకు చెందిన డి. కిషోర్ బాబు, భగవాన్ రాజుపాలెంకు చెందిన దేవదాసులు ద్విచక్రవాహనంపై వెళుతుండగా మార్టూరుకు చెందిన వ్యక్తి టీవీఎ్ మోపెడ్‌పై ఎదురుగా వచ్చి ఢీ కొన్నారు.ఈ ప్రమాదంలో రోడ్డుపై పడిపోయిన కిషోర్ బాబుకు తీవ్ర గాయాలు అయ్యాయి. దేవదాసుకు స్వల్పగాయాలయ్యాయి. అనంతరం వారిద్దరిని 108 వాహనంపై ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.అనంతరం మెరుగైన వైద్యం నిమిత్తం వారిద్దరిని కుటుంబసభ్యులు గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధునికి తీవ్ర గాయాలు

తోటవారిపాలెం(చీరాల), జూలై 26 (ఆంధ్రజ్యోతి) : టాటా ఏస్ ఢీ కొని వృద్ధుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈఘటన 216 జాతీయ రహదారి తోటవారిపాలెం వద్ద చోటుచేసుకుంది. అందిన వివరాల ప్రకారం గ్రామంలోని అంబేడ్కర్ నగర్‌కు చెందిన కాగిత ఇమ్మానియేల్ శనివారం మధ్యాహ్నం మోపెడ్‌పై ఇంటి వద్ద నుంచి చీరాల వైపుకు వస్తుండగా విజయవాడ నుంచి ఒంగోలు వైపు నేరేడు పండ్ల లోడుతో వెళుతున్న టాటాఏస్ వాహనం వేగంగా ఢీ కొంది. ప్రమాదంలో ఇమ్మానియేల్ తీవ్రంగా గాయపడి చీరాల్లోని ఓ ప్రయివేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. ఈపూరుపాలెం పోలీసులు వివరాలు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వన్‌టౌన్ ఎస్సై భాస్కర్‌కు అస్వస్థత

- చీరాల్లోని ఓ ప్రయివేట్ వైద్యశాలకు తరలింపు

చీరాల, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : చీరాల వన్‌టౌన్ ఎస్సై భాస్కర్ అస్వస్థతకు గురయ్యారు. శనివారం విధుల్లో ఉండగా అకస్మాత్తుగా ఆయాసంతో ఇబ్బంది పడ్డారు. ఈక్రమంలో సీఐ సుబ్బారావు, సిబ్బంది సహాయంతో చీరాల్లోని ఓ ప్రయివేట్ వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న డీఎస్పీ మొయిన్, ఇతర సిబ్బంది భాస్కర్‌ను పరామర్శించారు. గతంలోనే ఎస్సై గుండె సంబంధిత సమస్యతో చికిత్స పొందినట్లు అధికారులు తెలిపారు.

'యాక్సిస్' బ్యాంకులో అసలేం జరిగింది...? 8



హాయ్.. హలో..!

● నగరంలో అనసూయ, బుల్లిరాజు సందడి

ప్రముఖ నటి అనసూయ భరద్వాజ్, బాలనటుడు రేవంత్ (బుల్లిరాజు) శనివారం నెల్లూరు నగరంలో సందడి చేశారు. హాయ్.. హలో అంటూ అభిమానులను పలకరించారు. వేదికపై స్టెప్పులు వేసి, అభిమానులను ఉత్సాహ పరిచారు. ప్రముఖ వస్త్రాల నిలయం లక్ష్మీ షాపింగ్ మాల్ 13వ బ్రాంచ్‌ను వారు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి, మాట్లాడారు.


- వివరాలు 8లో..

పోస్ట్...

ఇవ్వడమేకాదు తీసుకోవడమూ...!

● ఇంటి నుంచే పోస్టల్ సేవలు
● అందుబాటులోకి ఏపీటీ 2.0
● రిజిస్టర్డ్ పోస్ట్ బుకింగ్‌తో శ్రీకారం
● అదనపు రుసుము లేకుండా సేవలు

పోస్ట్.... అంటూ ఇప్పటి వరకు మనకు వచ్చిన ఉత్తరాలు, కవర్లు, పార్శిళ్లనే పోస్టల్ శాఖ ఇంటికి తెచ్చిచ్చేది. ఇక నుంచి మనం మరొకరికి పంపాలనుకున్న వాటిని కూడా ఇంటికి వచ్చి స్వీకరించనుంది. ఇలా వినియోగదారులకు ఇంటి వద్దకే సేవలు అందించడానికి ఏపీటీ 2.0 (అడ్వాన్స్ పోస్టల్ టెక్నాలజీ)ని అందుబాటులోకి తెచ్చింది. ఈ నూతన విధానాన్ని జిల్లాలోని 300 పోస్టాఫీసుల్లో అమలుపరిచే సాఫ్ట్‌వేర్ అనుసంధాన ప్రక్రియ ఇటీవల పూర్తయింది. తొలుత రిజిస్టర్డ్ పోస్టు బుకింగ్‌తో ఇంటి వద్దకే సేవలకు తపాలా శాఖ శ్రీకారం చుట్టింది.



నెల్లూరు (హరనాథపురం), జూలై 26 (ఆంధ్రజ్యోతి) : ప్రస్తుత కాలానికి అనుగుణంగా తపాల శాఖ సేవల్లో మార్పులు చేస్తూ నూతన త్వాన్ని సంతరించుకుంటోంది. ప్రైవేటు కొరియర్ సర్వీసులకు దీటుగా నిలిచేలా వినియోగదారులకు వద్దకే సేవలు అందించేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగా అడ్వాన్స్ పోస్టల్ టెక్నాలజీ (ఏపీటీ) 2.0ని అమల్లోకి తెచ్చింది. ఈ విధానం ద్వారా తపాలా సేవలన్నీ వెబ్ ఆధారిత క్లౌడ్ టెక్నాలజీలో లభిస్తాయి. సైబర్ నేరాల నియంత్రణ, వాటిపై నిఘా ఉంటుంది. తొలుత రిజిస్టర్డ్ పోస్టు బుకింగ్ సేవలకు శ్రీకారం చుట్టింది. ఇప్పటివరకు రిజిస్టర్డ్ పోస్ట్, స్పీడ్ పోస్టు వంటివి చేయాలంటే తపాలా కార్యాలయాలకు వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు ఇళ్ల వద్దకే తపాలా శాఖ సిబ్బంది వచ్చి వాటిని సేకరించి బట్వాడా చేయనున్నారు. ఇందుకోసం ఐపీవో(ఇండియన్ పోస్టల్) యాప్‌ను ప్రవేశ పెట్టింది.



ఎలా పంపాలి..?

ఐపీవో యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని సేవల కోసం సిబ్బందికి రిక్వెస్ట్ పంపితే ఆ మేరకు సేవలందిచేలా చర్యలు తీసుకుంటారు. విలువైన ఆర్టికల్స్‌ను రిజిస్టర్డ్, స్పీడ్ పోస్టులో పంపాలనుకునే వారు వాట్సప్ ద్వారా తపాలా శాఖకు సమాచారం ఇవ్వాలి. ఆ వెంటనే వినియోగదారుడి ఫోన్‌కు బార్‌కోడ్ నెంబరుతోపాటు, ఓటీపీ పంపుతారు. తర్వాత ఇంటికి వచ్చే సిబ్బందితో బార్‌కోడ్ ఓటీపీ వివరాలు సరిచూసుకుని ఆర్టికల్స్ వారికి ఇస్తే సరిపోతుంది. దీనికి సేవా రుసుము ఉండదు.

● పొదుపు పథకాల్లో డిపాజిట్లకు...

ఐపీవో యాప్ నుంచి ఖాతాదారులు సుకన్య సమృద్ధి యోజన, కిసాన్ వికాస్ పత్రాలు తదితర పొదుపు పథకాల్లో డిపాజిట్ చేసేందుకు కూడా వెసులుబాటు కల్పించనున్నారు. భవిష్యత్తులో ఆదివారం సెలవు దినాల్లో కూడా తపాలా సేవలు అందించే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లు తెలిసింది.

● ఉపయోగాలు

● రియల్ టైం పార్శిల్ ట్రాకింగ్‌తో వినియోగదారులు తమ పార్శిల్ ఎక్కడ ఉందో తక్షణం తెలుసుకోవచ్చు.

● స్కానింగ్, బార్‌కోడ్, ఆప్టికల్ కెమెరా తదితర ఆధునిక పద్ధతులతో సమాచార ప్రాసెసింగ్ వేగంగా, ఖచ్చితంగా ఉంటుంది.

● ప్రతీ పార్శిల్‌ను లాగ్ చేయబడటం వల్ల లోపాల గుర్తింపు సులభమవుతుంది. దొంగతనం, తప్పుదారి పద్ధతులకు అడ్డుకట్ట.

● పోస్టల్ కార్యాలయాలన్నీ ఒకే నెట్‌వర్క్‌లో కలుపబడినట్లుగా వ్యవహరిస్తాయి. దీనివల్ల డెలివరీ వేగం పెరుగుతుంది.

● వినియోగదారుల ఫిర్యాదులకు తక్షణంగా స్పందించగలిగే విధంగా సమాచారం అందుబాటులో ఉంటుంది. అంతేకాక ట్రాన్స్‌ఫర్, డెలివరీ వంటి ప్రక్రియలను ఉన్నతాధికారులు ఆన్‌లైన్‌లో పర్యవేక్షించవచ్చు.

'సోమశిల'కు భారీగా పెరిగిన ఇన్‌ఫ్లో

అనంతసాగరం జూలై 26 (ఆంధ్రజ్యోతి): సోమశిల జలాశయానికి ఎగువ నుంచి వస్తున్న వరద అనూహ్యంగా పెరిగింది. శుక్రవారం 6,799 క్యూసెక్కులు వస్తుండగా శనివారం నాటికి 10,151 క్యూసెక్కులు నమోదైనట్లు అధికారులు తెలిపారు. వచ్చే ప్రవాహం మరింత పెరగవచ్చని ఇంజనీర్లు భావిస్తున్నారు. ప్రస్తుతం డ్యాంలో 28.888 టీఎంసీల నీరు నిల్వ ఉండగా ఉత్తర కాలువకు 320, దక్షిణ కాలువకు 400, పెన్నాడెల్టాకు 1,600 క్యూసెక్కులు సరఫరా చేస్తున్నారు.

మైనింగ్ వద్దు.. కొండే ముద్దు!

వరికుంటపాడు, ఆ మండలం జంగంరెడ్డిపల్లి గ్రామాల సమీపంలోని కొండ ప్రాంతంలో చేపట్టనున్న మైనింగ్ తవ్వకాల అనుమతులు రద్దు చేయాలని గ్రామస్థులు ఆందోళనబాట పట్టారు. సీపీఎం, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శనివారం వేర్వేరుగా నిరసన తెలిపారు. వరికుంటపాడు మీదుగా వెళుతున్న రాష్ట్ర దేవదాయ మంత్రి ఆనం కారును అడ్డగించి తమ గోడు వెళ్లబోసుకున్నారు. సబ్ కలెక్టర్‌తో మాట్లాడతానని ఆయన తెలిపారు.

- వివరాలు 8లో..



మైనింగ్ వద్దంటూ గ్రామస్థులు ఇచ్చిన వినతిపత్రాన్ని పరిశీలిస్తున్న మంత్రి ఆనం

జీతాల బిల్లుల్లో తీవ్ర జాప్యం

బదిలీల ప్రక్రియతోనే ఆలస్యం
ఉద్యోగ, ఉపాధ్యాయుల ఎదురుచూపులు

నెల్లూరు(విద్య), జూలై 26 (ఆంధ్రజ్యోతి) : ఉపాధ్యాయ, ఉద్యోగుల జీతాల చెల్లింపుల్లో తీవ్ర జాప్యం నెలకొంది. జూన్ నెలలో భారీగా బదిలీలు జరిగిన సమయంలోనే వీరికి సంబంధించిన జీతాల బిల్లులు పెట్టే డ్రాయింగ్ ఆఫీసర్లు కూడా బదిలీ అయ్యారు. వీరిస్థానాల్లో వచ్చిన సిబ్బంది సకాలంలో విధుల్లో చేరకపోవడం, బిల్లులు ట్రెజరీకి చేరకపోవడం తదితర కారణాలతో రెండు నెలల జీతాలు నిలిచిపోయాయి. జీతాల బిల్లులను సాధారణంగా 20 నుంచి 25వతేదీ వరకు ట్రెజరీ కార్యాలయాల్లో ఇవ్వాల్సి ఉంటుంది. ఆ తర్వాత ప్రతినెల 1వ తేదీన ఉపాధ్యాయ, ఉద్యోగులకు జీతాలను ప్రభుత్వం వారి బ్యాంకు ఖాతాల్లో జమచేస్తుంది. అయితే బదిలీల జరిగిన నేపథ్యంలో ఆయా ఉద్యోగులు వారి వారి స్థానాల్లో చేరిన తరువాత తాము గతంలో పనిచేసిన స్థానం నుంచి లాస్ట్ పే సర్టిఫికెట్ (ఎల్‌పీసీ)ను కొత్త స్థానానికి పంపాలి. ఆ తరువాత వారు పనిచేసే కొత్త ప్రదేశంలో జీతాల కోసం బిల్లులు పెట్టుకోవాల్సి ఉంటుంది. ఉద్యోగ, ఉపాధ్యాయులు బదిలీల జరిగిన తరువాత ఉత్తర్వులు తీసుకుని బదిలీ అయిన స్థానంలో చేరతారు. కొత్తగా చేరిన స్థానాల్లో డ్రాయింగ్ ఆఫీసర్ బదిలీ జరిగి ఉంటే కొత్తవారు వచ్చేసరికి కొన్నికోట్ల జాప్యం అవుతోంది. ఇలా అనేక కారణాలతో జిల్లావ్యాప్తంగా వేలాదిమందికి జీతాలు పడలేదు. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి నెల 1 నుంచి 5వ తేదీ లోపల అందరికీ జీతాలను, పెన్షన్లను చెల్లిస్తున్నారు. అయితే ప్రస్తుతం ఉపాధ్యాయ, ఉద్యోగుల బదిలీలతో పెద్ద ఎత్తున మార్పులు జరగడంతో రెండు నెలలుగా జీతాలు లేక తాము ఇబ్బందులు పడుతున్నామని ఉపాధ్యాయులు చెబుతున్నారు. ఇప్పటికైనా తమ జీతాలను సకాలంలో విడుదల చేయాలని కోరుతున్నారు.



కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న మాజీ సైనికులను సత్కరిస్తున్న కలెక్టర్ ఆనంద్, పక్కన జేసీ కార్తీక్

విశ్రాంత సైనికులకు పొజిషన్ సర్టిఫికెట్లు అందజేస్తాం

కార్గిల్ విజయ దినోత్సవ వేడుకలో కలెక్టర్ ఆనంద్

నెల్లూరు (హరనాదపురం) జూలై 26 (ఆంధ్రజ్యోతి) : పదవీ విరమణ చేసిన సైనికులకు నిబంధనల మేరకు అందించే భూమికి సంబంధించిన పొజిషన్ సర్టిఫికెట్లను త్వరలోనే అందజేస్తామని కలెక్టర్ ఆనంద్ తెలిపారు. శనివారం 26వ కార్గిల్ విజయ దినోత్సవ వేడుకలు కలెక్టరేట్‌లోని తిక్కన భవన్‌లో జరిగాయి. కార్గిల్ పోరాటంలో అసువులు బాసిన వారి కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పలకరించి సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కార్గిల్

- మిగతా 8లో..

ఆ మూడు పురపాలక సంఘాలకు ప్రత్యేకాధికారుల పాలన పొడిగింపు



కావలి/కందుకూరు, జూలై 26 (ఆంధ్రజ్యోతి): కావలి, కందుకూరు మున్సిపాలిటీలతోపాటు అల్లూరు నగర పంచాయతీ ప్రత్యేకాధికారుల పాలనను మరో ఆరు నెలలు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. 2025 జూలై 3 నుంచి 2026 జనవరి 2వ తేదీ వరకు వారి పాలన పొడిగిస్తున్నట్లు ఈ నెల 22న మున్సిపల్ అధికారులకు ఉత్తర్వులు అందాయి. ఆరేళ్లుగా కావలి పురపాలక సంఘం ప్రత్యేకాధికారుల పాలనలో సాగుతోంది. ప్రత్యేకాధికారిగా ఆర్డీవో కొనసాగుతున్నారు. మున్సిపాలిటీలో కావలి రూరల్ మండలం చౌదరిపాలెంను గ్రామస్థుల ఆమోదం లేకుండా విలీనం చేస్తూ గత వైసీపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో చౌదరిపాలెంవాసులు హైకోర్టును ఆశ్రయించగా స్టే విధించింది. దీంతో అప్పట్లో ఎన్నికలు ఆగిపోగా, ప్రత్యేకాధికారి పాలన కొనసాగుతోంది. ప్రస్తుత ప్రభుత్వం చౌదరిపాలెంను కావలి మున్సిపాలిటీలో విలీనాన్ని విరమించుకున్నట్లు హైకోర్టుకు నివేదించింది. ఈ క్రమంలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహిస్తారనే ప్రచారం సాగుతుండగా, తాజాగా ప్రత్యేకాధికారి పాలనను పొడిగించారు.

కందుకూరు మున్సిపాలిటీ ప్రత్యేకాధికారిగా సబ్ కలెక్టరు తిరుమాణి శ్రీపూజను మరో ఆరునెలలపాటు పొడిగిస్తూ మున్సిపల్ పరిపాలనాశాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీచేశారు. ప్రత్యేకాధికారి పదవీకాలం ఈ నెలాఖరుతో ముగుస్తున్న నేపథ్యంలో మరో ఆరునెల లు పొడిగిస్తూ ఉత్వర్వులిచ్చారు.

● అల్లూరు మండలంలోని అల్లూరు, నార్తుమోపూరు, సింగపేట పంచాయతీలను కలుపుతూ గత వైసీపీ ప్రభుత్వం అల్లూరును నగర పంచాయతీగా చేసింది. అయితే నార్తుమోపూరు గ్రామస్థులు తమను నగర పంచాయతీలో కలపడాన్ని వ్యతిరేకిస్తూ కోర్టుకు వెళ్లటంతో అప్పట్లో ఎన్నికలు ఆగిపోయాయి. అప్పటి నుంచి ప్రత్యేకాధికారి పాలన కొనసాగుతోంది. అల్లూరు నగర పంచాయతీ ప్రత్యేకాధికారిగా కావలి కమిషనర్ కొనసాగుతు న్నారు. మరో ఆరు నెలలు గడువు పొడిగించడంతో ఆయనే కొనసాగనున్నారు.

అనధికార లేఅవుట్‌దారులకు తీపికబురు

● క్రమబద్ధీకరణకు అవకాశం ఇచ్చిన ప్రభుత్వం

నెల్లూరు(సిటీ), జూలై 26,(ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని పట్టణ, నగర ప్రాంతాలలో అనధికార లేఅవుట్ వేసి, ప్లాట్లు క్రయ, విక్రయాలు జరిపిన యజమానులకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి ఎస్ సురేష్‌కుమార్ జీవో నెం.134ను శనివారం విడుదల చేశారు. 2019, ఆగస్టుకు ముందు ప్లాట్లు, వెంచర్లు వేసిన వారు ఎల్ఆర్ఎస్ (ల్యాండ్ రెగ్యూలరైజడ్ స్కీం) ద్వారా దరఖాస్తు పెట్టుకుంటే రెగ్యులరైజ్ చేస్తూ వచ్చారు. తాజాగా ప్రభుత్వం విడుదల చేసిన జీవో ప్రకారం గత నెల జూన్ 30వ తేదీలోపు అనధికార లేఅవుట్లుగా తేలిన వారంతా మార్కెట్ విలువలో 7 శాతం చెల్లించుకుంటే క్రమబద్ధీకరణ చేసే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. ఇలా క్రమబద్ధీకరణ అవకాశం పొందిన స్థలదారులు భవన నిర్మాణ అనుమతుల సమయంలో బెటర్‌మెంట్, ఓపెన్ స్పేస్ కింద 14 శాతం చెల్లించాల్సిన అవసరం ఉండదని అధికారులు పేర్కొన్నారు. రియల్టర్లు, వారి వద్ద ఖాళీ స్థలాలు కొనుగోలు చేసిన వారంతా ఈ ఎల్ఆర్ఎస్ కోసం వేచి చూస్తున్నారు. కాగ భవన నిర్మాణంలో తలెత్తిన అతిక్రమణలను క్రమబద్ధీకరించే బీపీఎస్ (బిల్డింగ్ పీనలైజడ్ స్కీం) కూడా త్వరలో విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.



ఉలవపాడు పోలీస్‌స్టేషన్ ఎదుట బైఠాయించిన గిరిజనులు

అర్ధరాత్రి హైడ్రామా!

● హత్యాయత్నం కేసు అంటూ ముగ్గురు గిరిజన మహిళల అరెస్ట్
● ఉదయాన్నే స్టేషన్‌కు తీసుకొస్తామని ప్రాథేయపడ్డా ససేమిరా
● పోలీస్‌స్టేషన్ ఎదుట మహిళలు, యువకుల ధర్నా
● మద్దతుగా నిలిచిన ప్రజా సంఘాలు, ప్రతిపక్ష పార్టీ శ్రేణులు
● కరేడు భూసేకరణ ఉద్యమాన్ని నీరుగార్చేందుకేనంటూ ఆగ్రహం

ఉలవపాడు, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : ఉలవపాడు మండలం కరేడులో భూసేకరణ వ్యవహారం చినికి చినికి పెద్దదవుతోంది. రాజకీయ రంగు పులుముకోవడంతో చిన్న ఘటన జరిగినా పోలీసుల ద్వారా ప్రజలపై కేసులు నమోదు చేయిస్తున్నారు. ఇలాంటి ఘటనే శనివారం వెలుగులోకి వచ్చింది. ఓ దాడి కేసులో శుక్రవారం అర్ధరాత్రి (శనివారం తెల్లవారుజాము 1 గంట) భారీగా గిరిజన కాలనీలోకి ప్రవేశించిన పోలీసులు నిందారోపణలు ఎదుర్కొంటున్న ముగ్గురు మహిళలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కాలనీవాసులు ఎంత ప్రతిఘటించినా, ఉదయం తామే స్టేషన్‌కు తీసుకువస్తామని ప్రాధేయ పడినా పోలీసులు వినలేదు. అయితే, ఉదయానికల్లా ఈ విషయం దావాలనంలా వ్యాపించడంతో స్టేషన్ వద్దకు గ్రామస్థులు, మహిళలు భారీగా చేరుకుని నిరసన వ్యక్తం చేశారు.

● పోలీసుల కథనం ఇదీ..

కరేడు పంచాయతీ పరిధిలోని రామకృష్ణాపురం ఎస్టీ యనాది కాలనీకి చెందిన జగన్నాథం శేషమ్మ తనను అదే గ్రామానికి చెందిన మానికల సుజాత, మల్లవరపు లలితమ్మ, మానికల శిరీష (పంచాయతీ వార్డు సభ్యురాలు) దాడి చేసి చంపేందుకు ప్రయత్నించారని, వారి నుంచి ప్రాణహాని ఉందని శుక్రవారం మధ్యాహ్నం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసినందున ముద్దాయిలను మహిళా పోలీసుల సమక్షంలో అదుపులోకి తీసుకున్నట్లు చెబుతున్నారు. కందుకూరులో న్యాయాధికారి సెలవులో ఉన్నందున కనిగిరి కోర్టులో హాజరు పరిచేందుకు నిందుతులను శనివారం మధ్యాహ్నం తరలించారు. అక్కడ వాదనలలు విన్న న్యాయాధికారి వచ్చే నెల 13వ తేదీ వరకు రిమాండ్ విధించారు.

● గ్రామస్థుల వాదన ఇలా..

తొలి నుంచి ఫిర్యాదుదారు శేషమ్మ కరేడు బలవంతపు భూసేకరణ ఉద్యమంలో పాల్గొంటూ రాష్ట్ర ప్రభుత్వ తీరును తప్పుపడుతోంది. అయితే రామకృష్ణాపురం ఎస్టీ కాలనీలో ఇటీవల కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పర్యటించి ప్రభుత్వం తరపున తాను భరోసాగా నిలుస్తానంటూ గ్రామస్థులకు హామీ ఇచ్చారు. అప్పటి నుంచి శేషమ్మ కొంత సానుకూల ధోరణిలో వ్యవహరిస్తోంది. దీనిపై ఎస్టీ కాలనీలోని శుక్రవారం మధ్యాహ్నం శేషమ్మ బంధువులు గ్రామం మొత్తం ఒక కట్టు మీద ఉంది. ఐక్యతను చెడగొడుతున్నట్లు ఎందుకు చెడ్డపేరు తెచ్చుకుంటావని మాట్లాడినందుకు గొడవకు దిగిందని ధర్నాలో పాల్గొన్న ఆ గ్రామ మహిళలు, యువకులు చెబుతున్నారు. గ్రామంలోని మానికల సుజాత, మల్లవరపు లలితమ్మ, మానికల శిరీషలు, శేషమ్మ మధ్య వాగ్వాదం పెద్దదై ఒకరినొకరు నెట్టుకునే క్రమంలో శేషమ్మ నేలపై పడింది. దీంతో ఆమె చేతికి గాయమైంది. ఇది కావాలని చేసిన దాడి కాదని, గ్రామస్థులను భయభ్రాంతులకు గురి చేసేందుకు హత్యాయత్నంగా మార్చారని రామకృష్ణాపురం వాసులు పోలీసుల చర్యలను తప్పుబట్టారు. దీనివెనుక పెద్ద రాజకీయమే ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కరేడు గ్రామస్థులతోపాటు రామకృష్ణాపురం, ఆకుతోట సంఘం, ధర్మారెడ్డి సంఘం ఎస్టీలు స్టేషన్ వద్ద ధర్నా చేపట్టబోతున్నారని తెలియడంతో పోలీసులు అదుపులోకి తీసుకున్న ముగ్గురు మహిళలను ఉదయాన్నే కందుకూరు రూరల్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

● వామపక్షాలు, వైసీపీ మద్దతు

కరేడు బలవంతపు భూసేకరణ ఉద్యమాన్ని నీరుగార్చేందుకు కుట్రలో భాగంగా అమాయక గిరిజన మహిళలను అక్రమంగా జైలుకు పంపించే కుట్ర అని ధర్నాలో పాల్గొన్న వామపక్షాలు, పౌరసంఘం ప్రతినిధులు, వైసీపీ నాయకులు మండిపడ్డారు. బెదిరించి, భయాందోళనలకు గురిచేసి గ్రామాలను ఖాళీ చేయించాలనే ఉద్దేశంతో ఇలాంటి చిన్నచిన్న ఘటనలను పోలీసులను ముందుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. పోలీసు బలగాలను మోహరించినా ఇళ్ల, గ్రామాలను ఖాళీ చేసేది లేదని వారు స్పష్టం చేశారు.

● చివరికి దిగొచ్చిన పోలీసులు..

ఎస్టీ యానాదులు, వామపక్ష, వైసీపీ నేతల నిరసనలతో పోలీసులు దిగి వచ్చారు. తొలుత నమోదు చేసిన హత్యాయత్నం(307) కేసును దాడి (326) కేసుగా మార్చడంతో ఆందోళనకారులు ధర్నా విరమించారు. కందుకూరు, కావలి డివిజన్ల నుంచి భారీగా పోలీసు బలగాలను ఉలవపాడు పోలీసు స్టేషన్‌కు తరలించారు.

చికెన్ ధరలు
నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో (రూ.లలో)
బాయిలర్ లైవ్	134
స్కిన్ చికెన్	240
స్కిన్‌లెస్	264


కోడిగుడ్ల ధర (100): 475

మినరల్ వాటర్‌ప్లాంట్ పునఃప్రారంభం

జలదంకి, జూలై 26(ఆంధ్రజ్యోతి): కావలి మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నేత వంటేరు వేణుగోపాల్‌రెడ్డి దాతృత్వంతో వరదారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని బీకే అగ్రహారంలో రూ.3లక్షలతో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంటును శనివారం సర్పంచు ఇండ్ల సుధాకర్, ఉపసర్పంచు దగుమాటి మాల్యాద్రిరెడ్డిలు పునఃప్రారంభించారు. ఈ ప్లాంటు గత కొంతకాలంగా నిరుపయోగంగా ఉండగా వంటేరు తన ట్రస్ట్ ద్వారా మరమ్మతులు చేయించారు. ట్రస్ట్ సభ్యులు వంటేరు నంద గోపాల్‌రెడ్డి, జిలుమూడి వినయ్‌కుమార్‌రెడ్డి, జిలుమూడి వేణుగోపాల్ రెడ్డి, మేకల శ్రీనాథ్‌రెడ్డి, కాకర్ల కృష్ణారెడ్డిలు గ్రామస్తులకు మమచినీటి క్యాన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చిత్తాబత్తిన మస్తాన్‌రెడ్డి, లింగంగుంట వెంకటేశ్వర్లు, బీజేపీ నాయకుడు చల్లా హనుమారెడ్డి, పంచాయతీ కార్యదర్శి నీరజ పాల్గొన్నారు.

ఈ-పంట నమోదుపై నిర్లక్ష్యం!

- వ్యవసాయశాఖ అధికారులను ప్రశ్నిస్తున్న రైతాంగం
- కావలి కాలువ కింద 50 వేల ఎకరాలకు పైగా వరి సాగు
- రెండు మాసాలు కావస్తున్నా పట్టించుకోని సిబ్బంది
- మద్దతు ధర, ప్రభుత్వం కొనుగోలు, బీమాకు ఈ-క్రాప్ ప్రామాణికం


జలదంకిలో బ్రాహ్మణక్రాక మేజర్ కాలువ కింద సాగులో ఉన్న ఎడగారు వరిపైరు

జలదంకి, జూలై 26(ఆంధ్రజ్యోతి): పంటలు సాగు చేసిన రైతులకు ప్రభుత్వం ప్రకటించే మద్దతు ధర రావాలన్నా.. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేయాలన్నా, పంటలకు బీమా చేయాలన్నా.. అన్నింటికీ ప్రామాణికం ఈ-పంట నమోదు. అయితే దీనిని వ్యవసాయ అధికారులు ఏ సీజన్‌కు ఆ సీజన్‌లో నమోదు చేసి రైతులకు ఆయా ప్రయోజనాలు కల్పించాల్సి ఉంది. కానీ సోమశిల జలాశయం పరిధిలోని కావలి కాలువ ఆయకట్టులో బ్రాహ్మణక్రాక మేజర్ 8వ నెంబరు కుడికాలువ కింద జలదంకిలో వరి పంట సాగు చేసి రెండు నెలలు పూర్తయినా ఇంకా ఈ-పంట నమోదు జరగలేదు. మరో రెండుమాసాల్లో కోతకు వచ్చి రైతుకు దిగుబడి వస్తుంది. అయితే వ్యవసాయశాఖ ఈక్రాప్ నమోదు చేయకపోవడంతో పంటబీమా చేయాలనుకున్నా చేయలేని పరిస్థితి. ఏదైనా ప్రకృతి వైపరీత్యం చోటుచేసుకుని పంట ధ్వంసం అయితే ఈ రైతుకు పంటల బీమా నష్టపరిహారం అందాలంటే ఈక్రాప్ తప్పనిసరి. కానీ నేటికీ వరిసాగుకు సంబంధించి పంటబీమా చేయాలనుకున్నా ఈ రైతు చేయలేని పరిస్థితి. ఏదైనా ప్రకృతి వైపరీత్యం సంభవించి పంటకు నష్టం వాటిల్లితే రైతు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం లేకపోలేదు. ఇంతటి ముఖ్య అవసరమైనటువంటి ఈపంట నమోదు చేయడంలో వ్యవసాయశాఖ ఎందుకు మీనమేషాలు లెక్కిస్తుందో రైతులకు అర్థం కాని పరిస్థితి నెలకొంది.

● 50వేల ఎకరాల్లో వరిసాగు

ఈ ఏడాది గతంలో ఎన్నడూ లేనివిధంగా సోమశిల జలాశయం పరిధిలోని కావలి కాలువ పూర్తి ఆయకట్టుకు రెండో పంటకు సాగునీరు కేటాయింపులు జరిగాయి. దీంతో జిల్లాలో ఒక్క వరిసాగునే 50 వేల ఎకరాలు చేపట్టారు. మిగిలిన వేరుశనగ, పత్తి లాంటి పంటలు మరో 10వేల ఎకరాలు సాగులో ఉంది. ఇలా 60వేల ఎకరాలు సాగులో ఉంది. వ్యవసాయ అధికారులు పైరు వద్దకు వెళ్లి రైతును పైరు వద్ద నిల్చోబెట్టి ఫొటో తీసి ఏ సర్వే నెంబరులో ఎంత విస్తీర్ణంలో ఏ పంట సాగు చేశాడో వ్యవసాయశాఖ యాప్‌లో డౌన్‌లోడ్ చేయాలి. అలా చేసిన వెంటనే రైతు సెల్‌ఫోన్‌కు ప్రత్యేక సంఖ్యతో కూడిన సందేశంతో ఈ పంట నమోదు కాబడినది అని తన సందేశం అందుతుంది. దీనిని భద్రపరుచుకుని రైతు పంటబీమా చేసుకోవడంతో పాటుగా దిగుబడి వచ్చిన పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలలో అమ్ముకుని సొమ్ము చేసుకోవడమే కాక మద్దతు ధర రైతుకు దక్కుతుంది. అంతేకాక ప్రకృతి వైపరీత్యం సంభవించినప్పుడు పంట బీమా చేసి ఉంటే నష్టపరిహారం బీమా సంస్థ నుంచి అందుతుంది. ఇంతటి ప్రయోజనాలు రైతుకు ఈపంట నమోదు మూలంగా అందుతాయి. అంతేకాక వివిధ రకాల వ్యవసాయశాఖ ద్వారా అందే రాయితీలు పొందాలన్నా ఈపంట నమోదు తప్పనిసరి. ఇంతటి ప్రయోజనం ఉన్న ఈ పంటనమోదు నేటికీ ఎందుకు వ్యవసాయశాఖ చేపట్టలేదో అర్థం కాని పరిస్థితి రైతులది. ఇప్పటికైనా వ్యవసాయశాఖ ద్వారా ఈ క్రాప్ చేపట్టే విధంగా జిల్లాకలెక్టర్ చర్యలు చేపట్టి రైతులను ఆదుకోవాలని జిల్లా రైతాంగం, రైతుసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

ఈ-క్రాప్ నమోదు చేస్తాం

రెండో పంట కింద ఈ ఏడాది సాగులో ఉన్న ప్రతి పంట ఈ క్రాప్ నమోదు చేస్తాం. రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదు. ఈ క్రాఫ్‌కు సంబంధించి సాంకేతిక పరంగా అన్ని సిద్ధంగా ఉన్నాయి. కొన్నిచోట్ల రెండురోజుల నుంచి ఈ క్రాఫ్ బుకింగ్ ఆర్‌ఎస్‌కేల సిబ్బంది చేస్తున్నారు. రెండు మూడు రోజుల్లో అన్ని చోట్ల వీఏఏలు వచ్చి ఈ క్రాఫ్ బుకింగ్ చేస్తారు.

- నాగరాజు, ఏడీఏ, కావలి

న్యూస్ బాక్స్

లింగసముద్రంలో ఆగిన ఆధార్ సేవలు


సచివాలయంలో నిరుపయోగంగా ఉన్న కంప్యూటర్, ఇతర పరికరాలు

లింగసముద్రం, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : లింగసముద్రం సచివాలయం-1లో ఆధార్ సేవలు నిలిచి పోయాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సచివాలయంలో పనిచేస్తున్న డిజిటల్ అసిస్టెంటు వారం రోజుల క్రితం బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో కొత్తగా ఎవరినీ నియమించలేదు. ఈ క్రమంలో కొత్తగా ఆధార్‌కార్డులు, మార్పులు, చేర్పులు తదితర సేవలు పొందేందుకు ప్రజలు వలేటివారిపాలెం, కందుకూరుకు పరుగులు తీయ్యాల్సి వస్తోంది. ఈ విషయమై ఎంపీడీవో కే.శ్రీనివాసులును వివరణ కోరగా వచ్చే సోమవారం డిజిటల్ అసిస్టెంటు రావచ్చని, ఆ తరువాత రెండు రోజుల్లో ఆధార్ కేంద్రం ప్రజలకు అందుబాటులోకి వస్తుందన్నారు. ప్రస్తుతం మండలంలోని చినపవని సచివాలయంలో ఆధార్ కేంద్రం పని చేస్తుందని, ప్రజలు అక్కడ ఆధార్ సేవలు పొందవచ్చని చెప్పారు.

మాలకొండ ఆదాయం రూ.12,33,850

వలేటివారిపాలెం, జూలై 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని మాలకొండ మాల్యాద్రి లక్ష్మీనృసింహ స్వామి ఆలయానికి శనివారం భక్తుల నుంచి రూ.12,33,850 ఆదాయం లభించినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ ఎస్.చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. అష్టోత్తరం టిక్కెట్‌లకు రూ.7,500, కుంకుమార్చనకు రూ.20,360, వివాహముల ద్వారా రూ.4 వేలు, తలనీలాలకు రూ.46,100, వాహనపూజలకు రూ.4,120, ప్రత్యేకదర్శనం టికెట్లకు రూ.2,81,400, స్థలపురాణం పుస్తకాల విక్రయం ద్వారా రూ.720, రూము అద్దెలు రూ.29,700, కవర్ల విక్రయంతో రూ.11,535, లడ్డూప్రసాదంకు రూ.2,60,690, అన్నదానానికి రూ.3,67,725, విరాళముల రూ.2 లక్షలు వచ్చినట్లు పేర్కొన్నారు.

గిరిజన మహిళలపై అక్రమ కేసులు అన్యాయం

ఉలవపాడు, జూలై 26(ఆంధ్రజ్యోతి): కరేడు శివారులోని రామకృష్ణాపురం ఎస్టీ కాలనీ మహిళలపై పెట్టిన అక్రమ కేసులను ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు, కందుకూరు వైసీపీ ఇన్‌చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్‌లు శనివారం వేర్వేరు ప్రకటనల్లో ఖండించారు. కరేడు భూములు బలవంతగా సేకరించేందుకు, ఎస్సీ ఎస్టీ గ్రామాలను తరలించేందు స్థానిక నాయకుడి కుట్రలో భాగమే గిరిజన మహిళలపై పెట్టిన అక్రమ కేసులని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వం బాధిత మహిళలకు అండగా ఉంటుందని, న్యాయం జరిగేవరకు పోరాడుతుందని తెలిపారు. అదేవిధంగా అక్రమంగా ఎస్టీ మహిళలపై పెట్టిన కేసులను విచారించి తప్పుడు కేసులు పెట్టించిన అసలైన నిందితులపై చర్యలు తీసుకోవాలని ఏఐసీసీ మెంబర్ సుంకర పద్మశ్రీ జాతీయ ఎస్టీ కమిషన్‌కు లేఖ రాసినట్లు చెప్పారు.

నేడు కరేడుకు రామచంద్ర యాదవ్ రాక

ఉలవపాడు, జూలై 26(ఆంధ్రజ్యోతి): బీసీవై పార్టీ వ్యవస్థాపకుడు బోడే రామచంద్ర యాదవ్ ఆదివారం కరేడులో పర్యటించనున్నట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన మహిళలపై అక్రమ కేసులు బనాయించి బయపెట్టి భూములు లాక్కోవాలని చూడటం ప్రభుత్వ పెద్దలు, స్థానిక ఎమ్మెల్యే అమాయకత్వానికి నిదర్శనమి పేర్కొన్నారు. కరేడు రైతుల బలవంతపు భూసేకరణలో రైతులకు అండగా, గిరిజన మహిళలపై పెట్టిన అక్రమ కేసులపై న్యాయపోరాటం చేస్తానని, కార్యచరణ ప్రణాళిక కోసం ఆదివారం కరేడు రైతులను కలవబోతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ప్రైవేటు సిబ్బందికి పన్నుల నగదు చెల్లించవద్దు

బిట్రగుంట, జూలై 26(ఆంధ్రజ్యోతి): బోగోలు పంచాయతీ కార్యాలయంలో పని చేస్తున్న ప్రైవేటు సిబ్బందికి ఇంటి పన్ను, ఇతర లావాదేవీలకు సంబంధించిన నగదు ప్రజలు చెల్లించవద్దని పంచాయతీ కార్యదర్శి అబ్దుల్‌జహీర్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఇటీవల ఇంటి పన్నుల వసూలు, బిల్లుల విషయంలో ప్రైవేట్ సిబ్బంది వలన తప్పులు జరిగాయన్నారు. ప్రజలు పన్నులు చెల్లింపు విషయంలో ఎటువంటి ఇబ్బందులు పడకుండా కార్యాలయ బిల్ కలెక్టర్‌కు నేరుగా చెల్లించి రసీదు పొందాలన్నారు. ప్రైవేటు సిబ్బందికి నగదు చెల్లిస్తే కార్యదర్శి బాధ్యుడు కాదన్నారు.

గర్భిణులు, బాలింతలకు అవగాహన


గర్భిణులకు ఐరన్‌సిరప్‌లు అందజేస్తున్న డాక్టర్ అక్బర్‌షా, రామ్‌సెంటర్ నిర్వాహకులు

కావలి, జూలై 26(ఆంధ్రజ్యోతి): గర్భిణులు, బాలింతలు మంచి పోషకాలు ఉన్న పౌష్టికాహారం తీసుకొని వ్యాధినిరోధక శక్తిని పెంచుకోవాలని డాక్టర్ అక్బర్‌షా తెలిపారు. డాక్టర్ రామ్‌సెంటర్, విశ్వోదయ ట్రస్టు ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని కచ్చేరిమిట్ట 1, 2 అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలకు ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందించే పోషకాహారాన్ని తీసుకుని వ్యాధి నిరోధకశక్తిని పెంచుకోవాలన్నారు. రక్తహీనత అధిగమించడానికి ఈ పౌష్టికాహారం ఎంతో దోహదపడుతుందన్నారు. అనంతరం గర్భిణులు, బాలింతలకు ఐరన్, పోలిక్, కాల్షియం సిరప్‌లు పంపిణీ చేశారు. అంగన్‌వాడీ చిన్నారులకు విద్యాసామగ్రి అందచేశారు. ఈ కార్యక్రమంలో రామ్‌సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర్‌రెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుభాషిణి, స్వచ్ఛందసంస్థ నిర్వహకులు రాయపాటి దిలీప్, బాబ్జి, ఏఎన్‌ఎం సుజాత, మహిళా పోలీస్ యశోద, తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్ల ఏర్పాటును అడ్డుకోండి

● కరపత్రాలు ఆవిష్కరించిన వామపక్షాల నేతలు


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న వామపక్ష నేతలు

కావలి(టౌన్), జూలై 26(ఆంధ్రజ్యోతి) : ఇళ్లకు విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించకుండా అడ్డుకోవాలని వామపక్ష పార్టీల నేతలు పేర్కొన్నారు. శనివారం సీపీఎం కార్యాలయంలో వామపక్ష పార్టీల నేతలు సమావేశమై స్మార్ట్ మీటర్ల బిగింపును వ్యతిరేకిస్తూ ముద్రించిన కరపత్రాలు ఆవిష్కరించారు. అనంతరం సీపీఎం పట్టణ కార్యదర్శి పీ.పెంచలయ్య, సీపీఐ కార్యదర్శి నాగరాజు, సీపీఐఎంఎల్ నేత లక్ష్మారెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా విద్యుత్ చార్జీలు పెంచమని చెప్పి రూ.15,485 కోట్లు సర్దుబాటు చార్జీల పేరుతో ప్రజల వద్ద వసూలు చేశారని ఆరోపించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ అడుగుజాడల్లో రాష్ట్రప్రభుత్వం నడుస్తు ప్రజావ్యతిరేక విధానాలతో ప్రజలను దోచుకుంటున్నారన్నారు. ప్రజలు మేల్కొని అడ్డుకోకపోతే భవిష్యత్‌లో తగిన మూల్యం చెల్లించుకోకతప్పదని హెచ్చరించారు. వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగా స్మార్ట్ మీటర్ల వల్ల జరిగే అనర్థాలు, నష్టాలను వివరించి ప్రజలను చైతన్యవంతం చేస్తామన్నారు.

సీపీఐ నియోజకవర్గ కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవం

కందుకూరు, జూలై 26(ఆంధ్రజ్యోతి): కందుకూరు నియోజకవర్గ సీపీఐ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నియోజకవర్గ మహాసభల ముగింపు సందర్భంగా కార్యదర్శిగా బీ.సురేష్‌బాబు, సహాయ కార్యదర్శిగా పీ.బాలకోటయ్య, కార్యవర్గసభ్యులుగా కే.మురళీకృష్ణ, వై.ఆనంద్‌మోహన్, ఎస్.రామారావు, సీహెచ్ దుర్గాప్రసాద్, ఎం.నరసయ్య, ఓలేటి కల్పన, డీ.ఆదినారాయణ, ఆహ్వానితులుగా మెండా శైలజలను ఎన్నుకున్నట్లు నాయకులు తెలిపారు.

పేదల వైద్యానికి ఆసరా సీఎంఆర్‌ఎఫ్

● ఎమ్మెల్యే వెంకటకృష్ణారెడ్డి ● 96 మందికి రూ.71.66 లక్షల చెక్కుల పంపిణీ


చెక్కులు అందచేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారెడ్డి, తదితరులు

కావలి, జూలై 26(ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ వైద్యసేవ వర్తించక సొంత నిధులు వెచ్చించి వైద్య చికిత్సలు చేయించుకున్న పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఆసరాగా నిలుస్తోందని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. పట్టణంలోని సెల్ఫీ పాయింట్ వద్ద 100 అడుగుల జాతీయజెండా కింద శనివారం సాయంత్రం 96 మంది లబ్ధిదారులకు రూ.71,66,072 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యం బారినపడి పలు కార్పొరేట్ ఆసుపత్రులలో చికిత్స పొందిన అర్హులైన పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థికసహాయం అందించటంతో వారి జీవన ప్రమాణాలు మెరుగు పడతాయన్నారు. రాష్ట్రంలో రికార్డు స్థాయిలో అత్యధికంగా కావలి నియోజకవర్గానికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఇప్పటి వరకు 534 మంది లబ్ధిదారులకు రూ.5,11,84,072ల ఆర్థికసహాయం అందించామన్నారు. రాష్ట్రప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాత్రింబవళ్లు కష్టపడి పనిచేస్తున్నారన్నారు. ప్రజల సంక్షేమం కోసం, పేదప్రజల ఆరోగ్య సంరక్షణకు కృషి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడు ప్రజల గుండెల్లో నిలిచి ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు గుత్తికొండ కిషోర్‌బాబు, జ్యోతి బాబూరావు, మలిశెట్టి వెంకటేశ్వర్లు, పోతుగంటి అలేఖ్య, బీద గిరిధర్, ఆవుల రామకృష్ణ, కండ్లగుంట మధుబాబు నాయుడు, మాలేపాటి నాగేశ్వరరావు, బండి శ్రీనివాసులు రెడ్డి, అల్లం హనుమంతరావు, కొండూరు పాలిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధి నియంత్రణే లక్ష్యం

● అదనపు డీఎంహెచ్‌వో డాక్టర్ ఖాదర్‌వలి ● వైద్య సిబ్బందికి అవగాహన


బిట్రగుంట : మాట్లాడుతున్న డాక్టర్ ఖాదర్‌వలి

కావలి(టౌన్)/బిట్రగుంట, జూలై 26(ఆంధ్రజ్యోతి): క్షయ వ్యాధి నియంత్రణే లక్ష్యంగా అనుమానితులకు తప్పనిసరిగా కపం పరీక్షలు చేయించాలని అదనపు డీఎంహెచ్‌వో డాక్టర్ ఖాదర్‌వలి ఆదేశించారు. శనివారం స్థానిక ఏరియా వైద్యశాల సమావేశ మందిరంలో టీబీ ముక్తభారత్ అభియాన్ ఇంటెన్సిఫైడ్ టీబీ క్యాంపెయిన్ కార్యక్రమంలో భాగంగా డిప్యూటీ డీఎంహెచ్‌వో బ్రిజిత ఆధ్వర్యంలో వైద్యులు, సిబ్బందికి అవగాహన కల్పించారు. వెంగళరావునగర్, రాజీవ్‌నగర్, వైకుంఠపురం అర్బన్ హెల్త్ సెంటర్‌లను సందర్శించి సిబ్బందితో సమీక్షించి తగు సూచనలు ఇచ్చారు. అలాగే బోగోలు మండలం కోవూరుపల్లి పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ల్యాబ్, రికార్డులు పరిశీలించారు. ఇంటింటి సర్వే, గర్భిణులు, కాన్పులు, మాతాశిశుసంరక్షణపై వైద్యులు జీ.హారిక, నిత్యప్రశాంతిలను అడిగి తెలుసుకున్నారు. విశ్వనాథరావుపేట-1లో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని కోవూరుపల్లి వైద్యుడు రామకృష్ణతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు టీబీ రహిత సమాజ స్థాపనకు కృషి చేస్తున్నాయని, ఎవరికైనా క్షయ లక్షణాలు ఉన్నట్లు అనుమానాలు ఉంటే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యపరీక్షలు చేయించాలన్నారు. క్షయ నిర్ధారణ అయితే ప్రభుత్వం అందించే ఉచిత మందులు వైద్యసేవలు అందించాలన్నారు. సంబంధిత నివేదికలు ప్రతి రోజు జిల్లా కేంద్రానికి పంపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

తలసేమియా బాధితులకు రెడ్‌క్రాస్ అండ

● ఏరియా వైద్యశాలలో సదస్సు

కావలి, జూలై 26(ఆంధ్రజ్యోతి): తలసేమియా పీడిత బాధితులకు రెడ్‌క్రాస్ అండగా ఉంటుందని రెడ్‌క్రాస్ తలసేమియా డేకేర్ సెంటర్ వైద్యాధికారి పాములూరు శ్రీధర్ తెలిపారు. కావలి ఏరియా వైద్యశాలలో శనివారం పట్టణంలోని అర్బన్‌హెల్త్‌సెంటర్, సూపర్ వైజర్లు, సిబ్బంది, ఏఎన్‌ఎంలు, సామాజిక ఆరోగ్య కార్యకర్తలకు తలసేమియా వ్యాధిని గుర్తించడంపై అవగాహన కల్పించారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ పీ.బ్రిజిత, అర్బన్ హెల్త్‌సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మేఘనాథ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ తలసేమియా పుట్టుకతో వచ్చే జన్యుపరమైన వ్యాధి అన్నారు. ఈ వ్యాధి ఉన్న పిల్లలకు బోన్మారో నుంచి రక్తం ఉత్పత్తికాదని, వారి ప్రాణాలు కాపాడాలంటే తరచూ రక్తం ఎక్కించాలన్నారు. సామాజిక, ఆరోగ్య అధికారులు, కార్యకర్తలు తమ పరిధిలో రక్తహీనత కలిగిన పిల్లలను గుర్తించి రెడ్‌క్రాస్‌కు సమాచారం ఇస్తే తాము వారికి వ్యాధి నిర్ధారక పరీక్షలు చేస్తామన్నారు. వ్యాధులు ఉన్న వారిని గుర్తించి ప్రతినెలా ఉచితంగా రక్తం ఎక్కించటంతో పాటు మందులు, పౌష్టికాహారం ఉచితంగా అందిస్తామన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి తలసేమియా చిన్నారులను ఆదుకునేందు విశేష కృషి చేస్తున్నారన్నారు. ఆమె స్ఫూర్తితో సామాజిక, ఆరోగ్య కార్యకర్తలు తమకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమం లో రెడ్‌క్రాస్ రక్తకేంద్రం కన్వీనర్ డాక్టర్ టీ.రమ్య, రెడ్‌క్రాస్ వైస్‌చైర్మన్ కే.హరి నారపరెడ్డి, రోటరీక్లబ్ అధ్యక్షుడు రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

పాత కక్షల నేపథ్యంలో ఘర్షణ : ఇరువురిపై కేసు నమోదు

గుడ్లూరు, జూలై 26(ఆంధ్రజ్యోతి): పాతకక్షల నేపథ్యంలో ఘర్షణ పడి ఒకరిపై ఒకరు దాడి చేసుకున్న ఘటనలో ఇరువురిపై కేసులు నమోదయ్యాయి. పోలీసుల కథనం మేరకు.. కావలిలో నివాసం ఉండే కూతల జీవన్‌కుమార్ ఉలవపాడు మండలం రామాయపట్నం జడ్పీ హైస్కూల్‌లో పీడీగా పనిచేస్తున్నారు. శుక్రవారం విధులకు హాజరైన ఆయన సాయంత్రం విధులు ముగించుకుని తన కారులో కావలికి బయలుదేరారు. గుడ్లూరు మండలం తెట్టు కుమ్మరపాలెం వద్దకు రాగానే తెట్టు నుంచి రామాయపట్నంకు బైక్‌పై వెళుతున్న మండలంలోని కర్లపాలెంకు చెందిన చాపల సాయిచంద్ కారుకు అడ్డంగా బైకును నిలిపి జీవన్‌కుమార్‌ను అడ్డగించి దుర్భాషలాడాడు. గతంలో కావలిలో వీరిద్దరి మధ్య జరిగిన వివాదం నేపథ్యంలో అనూహ్యంగా చోటు చేసుకున్న ఈ ఘటనలో ఇరువురు ఘర్షణ పడి ఒకరిపై ఒకరు రాళ్లు, కత్తితో దాడి చేసుకున్నారు. గమనించిన స్థానికులు ఇరువురికి నచ్చచెప్పి అడ్డుతీసి పంపించారు. ఈ దాడిలో గాయపడిన సాయిచంద్ కావలి ఏరియా వైద్యశాలలో, జీవన్‌కుమార్ ఉలవపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందారు. శనివారం పోలీసులకు పరస్పరం ఫిర్యాదు చేసుకోవడంతో కేసులు నమోదు చేసినట్లు ఎస్‌ఐ వెంకట్రావు తెలిపారు.

ఆర్టీసీ స్థలాల ప్రైవేటీకరణపై ఆందోళన


ఆందోళన చేస్తున్న ఎన్‌ఎంయూ కార్మికులు

కావలి(టౌన్), జూలై 26(ఆంధ్రజ్యోతి) : రాష్ట్రవ్యాప్తంగా కోట్ల రూపాయలు విలువ చేసే ఆర్టీసీ స్థలాలు ప్రైవేటీకరణకు పూనుకోవడం దుర్మార్గమని ఆర్టీసీ ఎన్‌ఎంయూ నేతలు మండిపడ్డారు. ఈ మేరకు శనివారం డిపో వద్ద ఆందోళన చేశారు. విజయవాడ గవర్నర్‌పేటలోని ఆర్టీసీ డిపో-2కు సంబంధించిన విలువైన భూములు లూలూ మాల్ నిర్మాణానికి ధారాదత్తం చేయాలనుకోవడం సమంజసం కాదని, ఆర్టీసీ ప్రయోజనాలు, ప్రజా ప్రయోజనాలకే వినియోగించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ స్థలాలు కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేసుకుంటూ పోతే చివరకు ఆర్టీసీని కూడా ప్రైవేట్‌పరం చేస్తారేమోనన్న అనుమానాలు వ్యక్తం కలుగుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎంయూ అధ్యక్షుడు పీవీ రావు, గ్యారేజ్ కార్యదర్శి ఎస్‌కె కలాం, నేతలు ఎం రవికుమార్, రీజినల్ ప్రచార కార్యదర్శి ఎస్‌కే మీరామొహిద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు

కలిగిరి, జూలై 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని పెదకొండూరులో నూతనంగా నిర్మించిన కోదండరామస్వామి ఆలయంలో శనివారం విగ్రహప్రతిష్ఠ మహోత్సవం వైభంవగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయంలో జరిగిన అభిషేకాలు, గ్రామోత్సవంలో పాల్గొన్నారు. భక్తులతో కలసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బిజ్జం కృష్ణారెడ్డి, బీవీ రామారావు, సర్పంచు మొక్కా సుజాత, ఉప సర్పంచు తోట మాల్యాద్రిరెడ్డి, మాజీ సర్పంచు మొక్కా హజరత్తరావు, తదితరులు పాల్గొన్నారు.

టీఆర్‌ఆర్‌లో మడ అడవుల సంరక్షణ దినోత్సవం


గాజు గ్లాసుల్లో పెంచిన వృక్ష రకాలను పరిశీలిస్తున్న ప్రిన్సిపాల్, ఆర్డీవో, ఎంవీఐ, అధ్యాపకులు

కందుకూరు, జూలై 26 (ఆంధ్రజ్యోతి): స్థానిక టీఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వృక్ష శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మడ అడవుల సంరక్షణ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టరు ఎం.రవికుమార్ మాట్లాడుతూ మడ అడవుల సంరక్షణపై యునెస్కో చొరవతో ప్రపంచదేశాలు అనేక సంరక్షణ కార్యక్రమాలు చేపడుతున్నాయని, పౌరులుగా ఈ కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టరు ఎస్.తిరుపతిస్వామి మాట్లాడుతూ ప్రకృతి విపత్తులైన సునామీ, తుఫాన్‌లు, వేగమైన గాలుల తీవ్రతను అడ్డుకోవటంలో మడ అడవులు కీలకపాత్ర పోషిస్తాయని, సుస్థిరాభివృద్ధిలో మడ అడవుల పాత్ర కీలకం కనుక ఈ అడవుల సంరక్షణకు కృషిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో నాగలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థినీ విద్యార్థులు గాజుగ్లాసులలో సంరక్షించిన మడ అడవుల వృక్ష రకాలను పరిశీలించి విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ పీ. రాజగోపాల్‌బాబు, కోటపాటి నరేష్ రాజా, గడ్డం బ్రహ్మయ్య, ఇట్టా అనూష, బాలునాయక్ పాల్గొన్నారు.

విద్యార్థులకు యోగాపై శిక్షణ


విద్యార్థులకు యోగా శిక్షణ ఇస్తున్న శిక్షకుడు

జలదంకి, జూలై 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బ్రాహ్మణక్రాకలో శ్రీవిద్యానికేతన్ పాఠశాలలో శని వారం సాయం త్రం విద్యార్థు లకు యోగాపై శిక్షణ ఇచ్చి అవగాహన క ల్పించారు. యోగా వల్ల మానవ జీవితంలో కలిగే లాభా లను వివరించారు. రోజువారీ కార్యక్రమాలలో యోగాను ఒక అంశంగా ఇప్పటి నుంచే చేర్చుకుని ఆరోగ్యాన్ని, మానసిక ఉల్లాసాన్ని పెంపొందించుకుని విద్యలో ఉన్నత శిఖరాలు అందిపుచ్చుకోవాలని పాఠశాల కరస్పాండెంట్ మారెళ్ల బ్రహ్మరెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

కందుకూరులో 'కార్గిల్ విజయ్ దివస్'

కందుకూరు, జూలై 26(ఆంధ్రజ్యోతి): మేరా యువభారత్, శ్రీరామసాయిబాబా వెల్ఫేర్ సొసైటీల సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక వివేకా జూనియర్ కాలేజీలో శనివారం కార్గిల్ విజయ్ దివస్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా యువజన అధికారి ఏ.మహేంద్రరెడ్డి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ దేశభక్తిని కలిగి ఉండాలని, భారతదేశ సంస్కృతి సంప్రదాయాల గురించి అవగాహనతో దేశంకోసం ప్రతిపౌరుడు ఓ సైనికుడిలా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. 1999లో పాకిస్తాన్‌తో జరిగిన కార్గిల్ యుద్ధం విజయం ద్వారా దేశప్రతిష్ఠ ప్రపంచవ్యాప్తంగా పెరిగిన వైనాన్ని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో శ్రీవివేకా కళాశాల డైరెక్టర్లు జీ.బాలభాస్కరరావు, బీ.నరేంద్రబాబు, ఐఐటీ క్యాంపస్ ఇంచార్జి షాహుల్ హమీద్, శ్రీరామసాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు రవ్వా శ్రీనివాసులు, సీహెచ్ వెంకటనాగసాయి, పూర్ణతేజ తదితరులు పాల్గొన్నారు.

చెవిలో పూలతో కార్మికుల నిరసన

ప్రభుత్వ చర్యలకు నిరసనగా పారిశుధ్య కార్మికులు చెవిలో పువ్వులు పెట్టుకుని నిరసన తెలిపారు. శనివారం నగరంలోని బొల్లినేని సెంటర్ నుంచి కొండాయపాళెం గేటు వరకు వారు ఈ నిరసన ప్రదర్శన చేశారు. సీఐటీయూ నగర ఉపాధ్యక్షుడు



సూర్యనారాయణ, రూరల్ నాయకులు శివాజీ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు 12 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం నుంచి స్పందన లేదన్నారు. ప్రస్తుతం ఉన్న పద్ధతి ద్వారానే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించి టెండర్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి పెంచలనర్సయ్య, సీపీఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, సీఐటీయూ నేతలు కొండాప్రసాద్, సుధాకర్, మాలకొండయ్య, కోటేశ్వరరావు, భాగ్యమ్మ, కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

- నెల్లూరు (వైద్యం,ఆంధ్రజ్యోతి)



శ్రీవారికి బ్యాటరీ వాహనాల విరాళం

రాపూరు, జూలై 26 (ఆంధ్రజ్యోతి): పెంచలకోన దేవస్థానానికి తిరుపతికి చెందిన టీటీడీ విశ్రాంత ఉద్యోగి ఎం సుబ్రహ్మణ్యం, ఎం సుశీల దంపతులు సుమారు రూ.12లక్షల విలువ గల 2 బ్యాటరీ వాహనాలను శనివారం విరాళంగా అందజేశారు. ప్రత్యేక పూజలు జరిపి ఆలయ సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉపకమిషనర్ పీ శ్రీనివాసులురెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

● నిత్యాన్నదానానికి రూ. 2లక్షల విరాళం

పెంచలకోనలోని శాశ్వత నిత్యాన్నదాన పథకానికి శనివారం తిరుపతి విజయపురి కాలనీకి చెందిన జొన్న వెంకయ్య, వెంకటసుబ్బమ్మల జ్ఞాపకార్థం వారి కుమారుడు శ్రీకాంత్ దంపతులు రూ.2లక్షల నగదు ఆలయ ఈవో పోరెడ్డి శ్రీనివాసులురెడ్డికి అందజేశారు.

దేవుడికి ఎన్ని నగలున్నాయ్!

కావలిలోని మూడు ఆలయాల్లో ఆభరణాల లెక్కింపు

కావలి, జూలై 26(ఆంధ్రజ్యోతి): ఇటీవల దేవదాయశాఖలో కలిసిన కావలి గ్రామదేవత కలుగోళ్ల శాంభవి, పాతూరు శివాలయం, విష్ణాలయాలకు సంబంధించిన ఆభరణాలను శనివారం దేవదాయశాఖ గుంటూరు రేంజ్ జ్యువలరీ వెరిఫికేషన్ అధికారిణి (జేవీవో) సైదమ్మబాయి ఆధ్వర్యంలో లెక్కింపు చేపట్టారు. ఆమెతో పాటు ఆలయ ధర్మకర్త కృష్ణమోహన్, ఈవో రాధాకృష్ణ, కోవూరు గ్రూప్ ఆలయాల ఈవో కృష్ణప్రసాద్‌లు ఈ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. తొలుత కలుగోళ్ల శాంభవి ఆలయంలోని అమ్మవారి ఆభరణాలను తనిఖీ చేసి వాటిని లెక్కించి, తూకం వేసి అక్కడే ఉన్న లాకర్‌లో భద్రపరిచారు. అనంతం శివాలయం, విష్ణాలయంలో కూడా తనిఖీలు చేసి ఉన్న ఆభరణాలను లెక్కించి తూకం వేసి ఎన్ని అభరణాలు ఉన్నాయో నిర్ధారించారు. అయితే ప్రస్తుతం కలుగోళ్ల శాంభవి ఆలయంలో ఆభరణాలు భద్రపరచేందుకు పటిష్టమైన ఏర్పాట్లతో లాకర్ ఉండటంతో మూడు ఆలయాల ఆభరణాలు అక్కడకు చేర్చి భద్రపరిచారు. త్వరలో ఆయా ఆలయాలకు సంబంధించి మూడు బాక్స్‌లు తయారు చేసి ఆభరణాలు ఆ బాక్స్‌ల్లో వేర్వేరుగా పెట్టి తాళాలు వేయనున్నారు. ఆభరణాలు భద్రపరిచిన లాకర్ తాళాలను ఈవోకు ఒకటి, ఆలయ ధర్మకర్తకు ఒకటి అందజేశారు. ఆయా ఆలయాల్లో ఉత్సవాలు జరిగే సమయంలో వాటిని తీసుకుని ఉత్సవాల అనంతరం తిరిగి వారి సమక్షంలోనే భద్రపరచే విధంగా నిర్ణయించారు.



గ్రామాల రూపురేఖలు మార్చండి

● జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ

నెల్లూరు (జడ్పీ), జూలై 26 (ఆంధ్రజ్యోతి) : మహిళా జడ్పీటీసీలు, ఎంపీటీసీలు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతాల్లోని గ్రామాల రూపురేఖలు మార్చాలని జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ పిలుపునిచ్చారు. నెల్లూరులోని జడ్పీ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం మహిళా జడ్పీటీసీలు, ఎంపీటీసీల శిక్షణ ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మహిళా ప్రతినిధులు ఈ శిక్షణ వేదికను చక్కగా వినియోగించుకున్నారని పేర్కొన్నారు. శిక్షణ సమయంలో నేర్చుకున్న ప్రతి అంశాన్ని గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించాలని కోరారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల మహిళలు ఆర్థికాభివృద్ధికి తమవంతు సహాయసహకారాలు అందించాలన్నారు. కార్యక్రమంలో స్టేట్ అబ్జర్వర్ ప్రసాద్, జడ్పీ కార్యాలయ సిబ్బంది, శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ అరుణమ్మ

అంగన్‌వాడీలకు జీతాలు పెంచాలి

● సంఘం రాష్ట్ర కార్యదర్శి సుబ్బరావమ్మ

నెల్లూరు (హరనాథపురం), జూలై 26 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలని అంగన్‌వాడీల సంఘం రాష్ట్ర కార్యదర్శి సుబ్బరావమ్మ కోరారు. శనివారం నగరంలోని జెట్టి శేషారెడ్డి సమావేశ మందిరంలో అంగన్‌వాడీల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫేస్ యాప్‌ను రద్దు చేయాలని కోరారు. పాత ఫోన్లు తీసుకుని కొత్త ట్యాబ్‌లు ఇవ్వాలని, లేనిపక్షంలో మరో పోరాటానికి సిద్ధమని తెలిపారు. ఇచ్చిన ఫోన్లు సక్రమంగా పనిచేయకపోవడంతో పూర్తి సమయం ఈ యాప్‌ల నిర్వహణకు సరిపోతుందని చెప్పారు. అన్నీ సరుకులు సకాలంలో సెంటర్‌కు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీఐటీయూ నాయకుడు టీవీ ప్రసాద్, అంగన్‌వాడీల సంఘం జిల్లా అధ్యక్షురాలు సుజాత, జిల్లా కార్యదర్శి రెహనాబేగం, నాయకులు శేషమ్మ, రాధ, నాగభూషణమ్మ, కామాక్షమ్మ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సుబ్బరావమ్మ

● అంగన్‌వాడీ కేంద్రాల్లో ఈసీఈసీ డే

జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో బాల్యారంభ పూర్వ ప్రాథమిక విద్యాదినోత్సవం (ఈసీఈసీడే) కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. నగరంలోని వెంగళరావునగర్ సెక్టార్‌లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన ఈసీఈసీ డే కార్యక్రమంలో అర్బన్ సీడీపీవో అరుణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి నాలుగో శనివారం ఈసీఈసీడేని జరపాలన్నారు. ఆరోజున పిల్లలు నేర్చుకున్న అంశాలను తల్లిదండ్రుల ముందు ప్రదర్శించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఏ.రాజేశ్వరి, కార్యకర్త నజీమా, హెల్పర్ నాగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీలో అభద్రత

జిల్లాలోని ఆర్టీసీ బస్టాండ్లలో ప్రయాణికుల భద్రత గాలిలో దీపంలా మారింది. కొంతకాలంగా బస్టాండ్లలో తరచూ చోరీలు జరుగుతున్నాయి. ఆర్టీసీ విజిలెన్స్ సిబ్బంది కొరత ఉండటం, ఉన్నవారేమో వచ్చామా... వెళ్లామా! అన్నట్లు విధులు నిర్వహిస్తుండటంతో దొంగలు బస్టాండ్లలో చేతివాటం చూపుతున్నారు. ప్రయాణికుల భద్రత పక్కన పెడితే ఆర్టీసీ బస్సులకే భద్రత లేదని ఇటీవల నెల్లూరులోని ఆత్మకూరు బస్టాండులో జరిగిన బస్సు దొంగతనంతో స్పష్టమైంది.

- బస్టాండ్లలో పెరుగుతున్న చోరీలు
- బస్సులకే భద్రత కరువు
- రాత్రయితే మందుబాబుల సంచారం
- ఆకతాయిల బెడద
- విజిలెన్స్‌లో సిబ్బంది కొరత
- రక్షణ చర్యలు అంతంతమాత్రం
- బిక్కుబిక్కుమంటున్న ప్రయాణికులు



నెల్లూరులోని ఆత్మకూరు బస్టాండులో నిలిపి ఉన్న బస్సుల ఏరియల్ వ్యూ

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), జూలై 26 (ఆంధ్రజ్యోతి): కొద్ది రోజుల క్రితం నెల్లూరులోని ఆత్మకూరు బస్టాండులో నిలిపి ఉన్న ఓ బస్సును ఆర్టీసీకి సంబంధం లేని ఓ వ్యక్తి దర్జాగా నడుపు కుంటూ తీసుకెళ్లిపోయాడు. ఆ బస్సును నడిపే డ్రైవర్ వచ్చి చూసుకునే వరకు ఎవరో అనామకుడు బస్సును తీసుకెళుతున్న విషయాన్ని ఎవరూ గుర్తించలేదు. బస్టాండులో ఉన్న బస్సునే ఆర్టీసీ అధికారులు కాపాడుకోలేకపోతే ఇక ప్రయాణికుల భద్రతపై ఏమి దృష్టిసారిస్తారని ప్రజలు పెదవి విరుస్తున్నారు. ఇదిలా ఉండగా ఇటీవల నెల్లూరులోని ప్రధాన బస్టాండులో ఉన్న ఓ బస్సులో బ్యాగు చోరీ జరిగింది. అందులో లక్షల విలువ చేసే బంగారు నగలు ఉన్నాయి. దీంతో బాధితులు లబోదిబోమన్నారు.

రాత్రి పూట బిక్కు బిక్కు...

కొన్ని ప్రాంతాల్లో చీకటి పడితే ఆర్టీసీ బస్టాండ్లలో ప్రయాణికులు బిక్కుబిక్కుమంటూ బస్సుల కోసం ఎదురు చూడాల్సి వస్తోంది. మందుబాబులు పూటుగా మద్యం సేవించి వచ్చి బస్టాండ్లలోని బెంచీలు, కుర్చీలపై నిద్రిస్తున్నారు, ఆ మత్తులో రచ్చ చేస్తున్నారు. బస్టాండ్లలోని స్టాల్స్‌లో అర్ధరాత్రి వేళ కూడా సిగిరెట్లు, వాటర్ ప్యాకెట్లు, టచ్చింగ్ వంటివి దొరుకుతుండటంతో మందుబాబులు అక్కడి వస్తున్నారు. ఈ క్రమంలో బస్సుల కోసం ఎదురు చూస్తున్న వారితో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారు.

సీసీ కెమెరాలు అంతంత మాత్రమే

జిల్లాలో ఏడు ఆర్టీసీ డిపోలు ఉండగా వాటిలో నామమాత్రంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. నిత్యం వేలాది మంది ప్రయాణాలు సాగించే నెల్లూరు ప్రధాన బస్టాండులో ఏడు కెమెరాలు, నగరంలోని ఆత్మకూరు బస్టాండులో 14, కావలి బస్టాండులో 16, రాపూరు బస్టాండులో 6, ఆత్మకూరు మున్సిపల్ బస్టాండులో 3, కందుకూరు బస్టాండులో 3 కెమెరాలు ఏర్పాటు చేశారు. ఆత్మకూరులోని ఆర్టీసీ బస్టాండులో, ఉదయగిరి బస్టాండులో అసలు సీసీ కెమెరాలే లేకపోవడం గమనార్హం.

విజిలెన్స్‌లో సిబ్బంది కొరత

ఆర్టీసీ విజిలెన్స్ విభాగాన్ని సిబ్బంది కొరత వేధిస్తోంది. ఉన్నవారేమో బస్టాండ్లలోని స్టాల్స్‌లో అప్పుడప్పుడు నిషేధిత వస్తువులు పట్టుకోవడం, ఆర్టీసీ డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేయడం, కార్గోలో తనిఖీలు చేయడానికి పరిమితం అవుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఆర్టీసీ విజిలెన్స్ అధికారులు, సిబ్బంది వైఫల్యం వల్లే వరుస దొంగతనాలు జరుగుతున్నట్లు విమర్శలున్నాయి. దీనిపై అధికారులను ప్రశ్నిస్తే... విజిలెన్స్‌లో సిబ్బంది కొరత ఉందని, ఉన్నవారితో భద్రత ఏర్పాటు చేస్తున్నామని చెబుతున్నారు.

చట్టాలపైన అవగాహన అవసరం

న్యాయసేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి వాణి

వెంకటాచలం, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : చట్టాలపైన ప్రతీ ఖైదీకి అవగాహన ఎంతో అవసరమని న్యాయసేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే వాణి సూచించారు. చెముదుగుంట సమీపంలోని జిల్లా కేంద్ర కారాగారంలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె ఖైదీల యోగా క్షేమాలు, కేసుల వివరాలు, భోజన వసతి, వైద్య సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఉచిత న్యాయసేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లాయర్లు లేనివారికి తామే ఏర్పాటు చేస్తామని, తద్వారా పేదలు న్యాయ సేవలు, సలహాలను ఉచితంగా పొందవచ్చన్నారు. జైలు నుంచి విడుదలై బయటకు వెళ్లిన తర్వాత మంచిగా, కుటుంబ సభ్యులతో సంతోషంగా జీవించాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ సీహెచ్ బాలమహేష్, డిఫెన్స్ కౌన్సిల్ టీ గోపాల్‌రెడ్డి, డిప్యూటీ చీఫ్ హర్ష, జైలర్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న న్యాయసేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి వాణి

నేత్రపర్వంగా ఊంజల్ సేవ

రాపూరు, (ఆంధ్రజ్యోతి) : పెంచలకోనలో పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి, ఆదిలక్ష్మీదేవి, చెంచులక్ష్మీ దేవికి శనివారం ఊంజల్‌సేవ నిర్వహించారు. ఉత్సవమూర్తులను అలంకార మండపానికి తీసుకొచ్చి అక్కడ తిరుచ్చిపై కొలువుదీర్చారు. ఆభరణాలు, పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. అనంతరం ఊంజల్‌సేవ నిర్వహించారు. జరిగింది.

పొజిషన్ సర్టిఫికెట్లు అందజేస్తాం!

(5వ పేజీ తరువాయి)

పోరాటం ఎప్పటికీ మరిచిపోలేని ఘటన అని, దేశ సైనికుల పోరాట పటిమను యావత్ భారతదేశం ఒకే మాట ఒకేబాటగా గుర్తించిన సమయమని అన్నారు. తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశాన్ని కాపాడిన సైనికుల త్యాగం చిరస్మరణీయమంటూ కొనియాడారు. వారి త్యాగనిరతిని భర్తీ చేయడం అసాధ్యమైనప్పటికీ వారి కుటుంబాలకు జిల్లా యంత్రాంగం ఎప్పుడూ అండగా ఉంటుందని చెప్పారు. కార్గిల్ పోరాటం జరిగినప్పుడు తాను ఎనిమిదేళ్ల వయసులో ఉన్నానని, ప్రతిరోజు యుద్ధ వార్తల గురించి ఆసక్తిగా పత్రికలు చూసేవాడినని కలెక్టర్ గుర్తు చేసుకున్నారు. భారతదేశ సైనికుల పోరాటపటిమను నేటితరానికి కూడా తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకుగాను పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన తరగతులు నిర్వహించి వారిలో స్ఫూర్తిని రగిలించాలని అధికారులను ఆదేశించారు. మాజీ సైనికుల కోరిక మేరకు నెల్లూరులో అమరవీరుల స్తూపం నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాకు చెందిన 20 మంది కార్గిల్ పోరాట వీరులను కలెక్టర్, జాయింట్ కలెక్టర్ కార్తీక్‌లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి హరికృష్ణ, మాజీ సైనికులు శ్యాంప్రసాద్, కృష్ణారెడ్డి, తదితరులతోపాటు వివిధ పాఠశాలల ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు.

మైనింగ్ అనుమతులు రద్దు చేయాలి

● సీపీఎం, ఎమ్మార్పీఎస్ ఆందోళన

వరికుంటపాడు(ఉదయగిరి రూరల్), జూలై 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వరికుంటపాడు, భాస్కరాపురం రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్లు 233, 1లోని లీజుదారులకు మంజూరు చేసిన మైనింగ్ అనుమతులను వెంటనే రద్దుచేయాలని సీపీఎం, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శనివారం వేర్వేరుగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ ఆధ్వర్యంలో నాయకులు, ప్రజలు కొండ ప్రాంతానికి చేరుకొని పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించి స్థానికులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండ ప్రాంతానికి అతి సమీపంలో జంగంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎస్సీలు నివాసం ఉంటున్నారన్నారు. వారికి ఆప్రాంతంలోని కొండ పోరంబోకు భూములే జీవనాధారంగా మారాయన్నారు. గత ప్రభుత్వం 2023 లో ఆప్రాంతంలోని 43 ఎకరాల్లో మైనింగ్ తవ్వకాలకు అనుమ తులిస్తూ జీవో విడుదల చేసిందన్నారు. దీంతో ఇటీవల వ్యాపారు లు బోరు పాయింట్లు వేసి పనులు చేపట్టేందుకు పూనుకోవడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. కలెక్టరును సైతం కలిసి సమగ్రంగా నివేదికలు అందజేసి న్యాయ పోరాటం సాగిస్తామన్నారు. అలాగే ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు పందిటి అంబేడ్కర్ మాదిగ కొండ ప్రాంతాన్ని పరిశీలించడంతో పాటు తహసీల్దారు కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టి ఆర్‌ఐ హర్షద్ అమహ్మద్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచు దిలీప్‌కుమార్, వైస్ ఎంపీపీ చంచల మధు, రైతు సంఘం జిల్లా కార్యదర్శులు కాకు వెంకటయ్య, మాలె వెంగయ్య, రాష్ట్ర కమిటీ కౌలురైతు సంఘం సభ్యుడు గంటా లక్ష్మీపతి, ఉద యగిరి, దుత్తలూరు ఏరియా కార్యదర్శులు కోడె రమణయ్య, మల్లికార్జున, ఎమ్మార్పీఎస్ నాయకులు గోచిపాతల వెంకటేశ్వర్లు, బెజవాడ బాలగురవయ్య తదితరులు పాల్గొన్నారు.

న్యాయం చేయాలంటూ ఆనంకు వినతి

కొండ ప్రాంతంలో చేపట్టనున్న మైనింగ్ తవ్వకాల అనుమతులు రద్దు చేసి న్యాయం చేయాలని శనివారం రాత్రి గ్రామస్థులు రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఎదుట వాపోయారు. వరికుంటపాడు మీదుగా ప్రయాణిస్తున్న మంత్రి వాహనాన్ని ఆపి తమ గోడు వినిపించారు. మైనింగ్ జరిపితే తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని చెప్పారు. మైనింగ్ వద్దు- కొండే ముద్దు అంటూ కొందరు నినాదాలు చేయడంతో కొంతమేర అసహనానికి గురైన ఆనం... నా ముందు ఆరిస్తే ఏం వస్తుంది, మీ ఎమ్మెల్యే ముందు మాట్లాడాలి కదా అన్నారు. అనంతరం గ్రామస్థుల నుంచి మంత్రి వినతిపత్రాలు స్వీకరించారు. ఈ విషయమై సబ్ కలెక్టర్‌తో మాట్లాడతానని చెప్పి వెళ్లిపోయారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ ఆండ్రా నాగిరెడ్డి, సర్పంచు దిలీప్‌కుమార్, ఆండ్రా శివరామిరెడ్డి పాల్గొన్నారు.

'ఉపాధి'కి తూట్లు పొడుస్తున్న కేంద్రం

నెల్లూరు (వైద్యం) జూలై 26 (ఆంధ్రజ్యోతి) : ఉపాధిహామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం తూట్లు పొడుస్తున్నదని, ఈ వైఖరి మారాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ అన్నారు. శనివారం సీపీఐ జిల్లా కార్యాలయంలో సంఘం సమావేశం జరిగింది. సంఘం జిల్లా అధ్యక్షుడు దర్గాబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడిగా లీలామోహన్, డిప్యూటీ ప్రధాన కార్యదర్శిగా దర్గాబాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఆవుల శేఖర్ ఎన్నికయ్యారు.



ఏఐ గ్రాడ్యుయేషన్ పట్టా పొందుతున్న సుధా చంద్రమౌళి

140 మందికి ఏఐ గ్రాడ్యుయేషన్‌లో పట్టాలు

● టాపర్‌గా నెల్లూరు యువకుడు చంద్రమౌళి

హైదరాబాద్, జూలై 26(ఆంధ్రజ్యోతి): కృత్రిమ మేధ (ఏఐ)పై గత 60రోజులుగా నిర్వహించిన ఏఐ గ్రాడ్యుయేషన్ ప్రోగ్రాం ముగిసింది. రాష్ట్రవ్యాప్తంగా 600 మంది ఇందులో పాల్గొన్నారు. పట్టాల ప్రధానోత్సవం శనివారం టి-హబ్‌లో జరిగింది. మొత్తం 140 మందికి ఏఐ గ్రాడ్యుయేషన్ పట్టాలు పొందారు. వీరిలో నెల్లూరు జిల్లాకు చెందిన సుధా చంద్రమౌళి టాపర్‌గా నిలిచారు. తెలుగు రాష్ట్రాల్లోని ప్రతీ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రాథమిక స్థాయి నుంచే ఏఐ గురించి అవగాహన కల్పించడం తన లక్ష్యమని ఈ సందర్భంగా సుధా చంద్రమౌళి తెలిపారు.

నెల్లూరులో లక్కీ షాపింగ్‌మాల్ ప్రారంభం

నెల్లూరు (హరనాధపురం) జూలై 26 (ఆంధ్రజ్యోతి) : ప్రముఖ వస్త్రాల నిలయం లక్కీ షాపింగ్ మాల్ 13వ బ్రాంచ్ నెల్లూరులో శనివారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ప్రముఖ నటి అనసూయ భరద్వాజ్, బాల నటుడు రేవంత్ (బుల్లిరాజు) ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వీరిని చూసేందుకు అభిమానులు షాపింగ్‌మాల్ వద్దకు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా అనసూయ మాట్లాడుతూ నెల్లూరుకు మొట్ట మొదటి సారిగా వచ్చానని, తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. లక్కీ షాపింగ్ మాల్‌లో ప్రజలు కోరుకునే అనేక రకాల వస్త్రాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. షాపింగ్ మాల్ ఓపెనింగ్ ఆఫర్‌తోపాటు పండుగల ఆఫర్లు కూడా ఎన్నో ఉన్నాయని చెప్పారు. ఇటీవల విడుదలైన హరిహర వీరమల్లు సినిమాను చూడాలని అభిమానులకు పిలుపునిచ్చారు. పవన్‌కల్యాణ్ సినిమాల్లోకి యాక్సిడెంటల్‌గా వచ్చానని చెబుతుంటారని, ప్రజలకు సేవ చేయాలనే తపనతో ఆయన పని చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా నెల్లూరులో హరిహర వీరమల్లు టికెట్ ధర అడిగి తెలుసుకున్నారు. లక్కీ షాపింగ్‌మాల్ అధినేతలు శ్రీనివాసులు, స్వామి, రత్నయ్య, తదితరులు మాట్లాడుతూ నెల్లూరులో ఏర్పాటు చేసిన లక్కీ షాపింగ్‌మాల్‌ను ప్రజలు ఆదరించాలని కోరారు. ప్రజలు కోరుకున్న అన్నీ రకాల వస్త్రాలను అందుబాటులో ఉంచామని చెప్పారు.



లక్కీ షాపింగ్‌మాల్‌లో జ్యోతిప్రజ్వలన చేస్తున్న నటి అనసూయ భరద్వాజ్, పక్కన బాల నటుడు రేవంత్



స్టెప్పులేసి ఫ్యాన్స్‌ను ఉత్సాహ పరుస్తూ..

అసలేం జరిగింది..?

- రుణాల స్కామ్‌లో యాక్సిక్ బ్యాంకు అధికారుల పాత్ర?
- వారిని కాపాడేందుకే కాలయాపన!!
- సమాచారం ఇచ్చేందుకు ఏడు నెలలా?

ముత్తుకూరు, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : కార్మికులను సాఫ్ట్‌వేర్ ఉద్యోగులుగా చూపించి రూ.కోట్లు రుణాలు స్వాహా చేసిన కేసులో యాక్సిస్ బ్యాంక్ అధికారుల పాత్రపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సాధారణ ప్రజలకు రుణం ఇవ్వాలంటే ఎన్నో ఆంక్షలు విధించే బ్యాంక్ అధికారులు ఎలాంటి క్షేత్రస్థాయి తనిఖీలు లేకుండా రూ.కోట్ల రుణాలు మంజూరు చేయడంపైన సందేహాలు తలెత్తుతున్నాయి. డిజిటల్ బ్యాంకింగ్‌లో ఉన్న లోపాలను అనుకూలంగా మార్చుకుని ఈ స్కామ్‌కి పాల్పడ్డారు. ప్రధానంగా యాక్సిస్ బ్యాంక్ ముత్తుకూరు శాఖలో నాలుగు బోగస్ కంపెనీల ఖాతాలను ఎలాంటి పరిశీలన లేకుండా ప్రారంభించడంలో నిందితులు నలుగురితోపాటు బ్యాంకు అధికారుల ప్రమేయం ఉంటుందని భావిస్తున్నారు. పోలీసుల ప్రాథమిక విచారణలోనూ ఈ వాస్తవాలు వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. రుణాల స్కాంపై గత ఏడాది డిసెంబరు 23వ తేదీ 179/2024గా కేసు నమోదు చేశారు. అప్పుడే సీఐ, ఎస్‌ఐలు విచారణలో భాగంగా 56 మంది ఖాతాదారుల వివరాలు, వారు సమర్పించిన ధ్రువపత్రాలు, ప్రధాన నిందితులు వాసుదేవ నాయుడు, అల్లాబక్షు, శివ, వెంకట్ ఇచ్చిన అన్నీ ఆధార పత్రాలతో సంపూర్ణ నివేదిక ఇవ్వాలని బ్యాంక్ అధికారులను రాతపూర్వకంగా కోరారు. అంతర్గతంగా తమ బ్యాంకులో విచారణ ఉంటుందని పూర్తయ్యాక ఇస్తామని ఇతరత్రా కారణాలు చెబుతూ, బ్యాంక్ అధికారులు కాలం వెళ్లబుచ్చారు. సుదీర్ఘంగా కాలయాపన చేయడం వెనుక తమ అధికారులను కాపాడుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల రుణాలు కట్టాలంటూ యాక్సిస్ బ్యాంక్ నుంచి ఖాతాదారులకు నోటీసులు రావడంతో వారు బహిరంగ నిరసన వ్యక్తం చేస్తూ, ఆందోళనకు దిగారు. దీంతో ఈ అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. నెల్లూరు రూరల్ డీఎస్పీ కార్యాలయానికి బ్యాంక్ అధికారులను పిలిపించి వెంటనే నివేదిక ఇవ్వాలని కోరినా స్పందన లేకపోవడంతో గురువారం పోలీసులు చట్టపరంగా బ్యాంక్ అధికారులకు నోటీసులు జారీ చేశారు. అసలు నిందితులు వాసుదేవనాయుడు, అల్లాబక్షు, శివ, వెంకట్‌లతోపాటు ఖాతాలు తెరిచిన 56 మంది ఖాతాదారులకు, లోన్లు ఇచ్చిన నెల్లూరు పరిసర ప్రాంతాల యాక్సిస్ బ్యాంకుల అధికారులకు రుణాల స్కామ్‌లో ప్రమేయం ఉందని విశ్వసనీయ సమాచారం. పోలీసులు లోతుగా విచారిస్తే ఈ కుంభకోణంలో వాస్తవాలు వెల్లడయ్యే అవకాశాలున్నాయి.



బోగస్ కంపెనీ ఖాతాలున్న ముత్తుకూరు యాక్సిస్ బ్యాంక్ బ్రాంచ్